ninadamnews.com
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, ఆగస్టు 11, 2026 | సంపుటి - 22 | సంచిక 314 | వెల - 7 | పేజీలు - 12 - 8
Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## మన కీర్తిపతాకను రెపరెపలాడించారు
### కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీగెలుపు...మీకే కాదు..దేశానికి గర్వ కారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు.

2 6 వివరాలు

## హర్‌ఘర్ తిరంగాలో
### ఉత్సాహంగా పాల్గొనాలి
### ప్రజలకు ప్రధాని పిలుపు






## పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేం

- రాజ్యసభలో రేణుకాచౌదరి ప్రశ్నకు కేంద్రం సమాధానం
- కేంద్రం మరోమారు తెలంగాణకు మొండిచేయి

▸▸వివరాలు 2లో..

## రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు

- 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలగించినట్లు సమాచారం
- తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ




తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ..సర్ పక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధి కారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగిం చినట్లు సమాచారం.

▸▸తరువాయి 2లో..

## సీఎం సోదరులకు ఒక్క అంగుళం భూమీ ఇవ్వలేదు!



▸▸వివరాలు 2లో..

- టీఎస్ఐఐసీ ద్వారా పరిశ్రమల కోసం ఎలాంటి కేటాయింపులూ జరగలేదు
- ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు
- కాళేశ్వరంపై ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకే ముందుకు
- మంత్రి శ్రీధర్‌బాబు



## చీపుర్లతో కొట్టి.. బూట్లతో తన్ని..

2

- దమ్మాయిగూడ శ్రీ చైతన్య స్కూల్లో దారుణం
- ఆదివారం అర్ధరాత్రి తోటి విద్యార్థిని చితకబాదిన 9 మంది స్టూడెంట్స్
- స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమంటున్న తల్లిదండ్రులు

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



- మంచి వర్షాలు కురవాలి : ముఖ్యమంత్రి
- సాగర్‌లో ముగిసిన వరుణయాగం
- పూర్ణాహుతిలో పాల్గొన్న రేవంత్ రెడ్డి దంపతులు
- వేకువజామునే క్రతువు ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ దంపతులు

▸▸వివరాలు 2లో..

## అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే


- అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన తప్పదు
- హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ,ఆగస్టు10(నినాదం):** పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు.

▸▸తరువాయి 2లో..






# రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు

**హైదరాబాద్,ఆగస్టు10(నినాదం):**

తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ..సర్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్`మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్త య్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు. కాగా, తెలంగాణలో సర్ ప్రక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమా చారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

# పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేం

**న్యూఢిల్లీ,ఆగస్టు10(నినాదం):**

కేంద్రంలోని మోడీ సర్కార్ తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపింది. తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు`రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పింది. ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చే ప్రతిపాదన ప్రస్తుతం తమ పరిశీలనలో లేదని తేల్చిచెప్పింది. ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ అప్రైజల్‌ను ప్రస్తుతం చేపట్టలేమని.. కృష్ణా జలాల వినియోగం, అంతర్రాష్ట్ర అంశాలు ట్రిబ్యునల్ పరిధిలో ఉందని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో రావాలంటూ పాలమూరు`రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ డీపీఆర్‌ను కేంద్రం తిరిగిన వెనక్కి పంపింది. ప్రాజెక్టుకు కేంద్ర సాయం విషయంలోనూ తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. ప్రస్తుతం జరుగుతోన్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి రాజ్యసభలో పాలమూరు`రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ జాతీయ హోదా గురించి ప్రశ్నించారు. ఈ క్రమంలో ఎంపీ రేణుకా చౌదరి ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పాలమూరు`రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చే ప్రతిపాదన ప్రస్తుతం కేంద్రం పరిశీలనలో లేదని స్పష్టం చేశారు. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ 2 పరిధిలో అంతర్రాష్ట్ర అంశాలు ఉండటంతో టెక్నో`ఎకనామిక్ అప్రైజల్ సాధ్యం కాదని, సమగ్ర ప్రణాళికతో డీపీఆర్‌ను మళ్లీ సమర్పించాలని సూచించారు. ప్రాజెక్టుకు సాయం విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. అంతేకాకుండా, ప్రాజెక్టుకు కేంద్ర నిధుల సాయం అందించే విషయంలోనూ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. జాతీయ ప్రాజెక్టు హోదా అనేది ప్రధానంగా జాతీయ ప్రాధాన్యం, అంతర్రాష్ట్ర లేదా అంతర్జాతీయ జల వివాదాలు లేకపోవడం, గణనీయమైన సాగునీటి సామర్థ్యం ఆధారంగా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారమే ఇస్తామని కేంద్రం పునరుద్ఘాటించింది. కృష్ణా జలాలపై క్లియరెన్సులు, ట్రిబ్యునల్ పరిధిలోని అంశాలు తేలితే తప్ప ఈ ప్రాజెక్టు హోదాపై తదుపరి నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రం తేల్చిచెప్పింది.



## మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

**న్యూఢిల్లీ,ఆగస్టు10(నినాదం):**

దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీగెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారితో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా.. గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టరెంట్‌లో ఏం జరిగిందని మో ప్రశ్నించగా... అదేమీ చిన్న విషయం కాదని.. దేశమంతా సుదీర్ఘకాలం గుర్తు పెట్టుకుంటుందని ల్వ్లీనా తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్‌లో మంచి ప్రదర్శన చేశాం. అది చివరి రోజు. చాలా సంతోషంగా గడపాల్సిన సందర్భం. అందుకోసం ఓ రెస్టరంట్‌కు వెళ్లాం. అయితే, మన మ్యాప్ సరిగా లేదని అనిపించింది. ఇదే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లా. మార్పులు చేస్తామని చెప్పారు. సంబరాలు చేసుకుంటున్న సమయంలో మీరు మ్యాప్ ప్రాముఖ్యతను గుర్తించడం నిజంగా అభినందనీయం అని మోడీ అన్నారు.. ఆ వీడియో సాధారణమైంది కాదు. దేశ ప్రజలు సుదీర్ఘకాలం గుర్తుంచుకుంటారన్నారు. అసలేం జరిగిందంటే...గ్లాస్గోలోని ఓ రెస్టరెంట్‌కు లవ్లీనా తోపాటు కొందరు భారత అథ్లెట్లు డిన్నర్‌కు వెళ్లారు. అక్కడ ఉన్న హ్యాండ్ టవల్స్ పై భారత్ మ్యాప్ అసంపూర్తిగా ఉండటం లవ్లీనా గమనించింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కశ్మీర్ పూర్తి భూభాగాలను ఆ చిత్రపటంలో చూపించకపోవడంతో సోషల్ మీడియా వేదికగా లవ్లీనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెస్టరంట్ క్షమాపణలు చెబుతూ ఓ ప్రకటనను జారీ చేసింది. అయితే, ఇది కావాలనే చేసిందని.. పొరపాటు కాదని అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరో బాక్సర్ నరేంద్ర బేర్వాల్ గతంలో తనకు పాక్ బాక్సర్‌తో ఎదురైన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. ‘పాకిస్థాన్ గురించి ఏ మాట్లాడినా నాకొక స్టోరీ గుర్తుకొస్తుంది సర్. అది 2015 మిలిటరీ గేమ్స్. నా ఫస్ట్ ఫైట్ పాకిస్థాన్ బాక్సర్‌తోనే. అప్పుడు ఉన్నతాధికారులు, సహచరులు ఒకటే చెప్పేవారు. పాక్ బాక్సర్ చేతిలో మాత్రం ఓడిపోవద్దని అనేవారు. ఆ మ్యాచ్‌లో వరుసగా రెండు రౌండ్లలో నేనే గెలిచా. మీరు 2014లో ప్రధానిగా వచ్చారు. మా ఆర్మీ కోచ్ పేరు కూడా నరేందర్ రాణా. దానిని ఉద్దేశిస్తూ సదరు పాక్ బాక్సర్ ’బ్రదర్ నీతో ఓ విషయం చెప్పాలను కుంటున్నా’ అని అన్నాడు. సరే చెప్పు అని బదులిచ్చా. ’నీ పేరు నరేందర్. మీ కోచ్ పేరు నరేందర్.మీ ప్రధాని నరేంద్ర. నాకు ఇప్పట్నుంచి ఈ పేరు అంటేనే ఇష్టం ఉండదు ఇక’ అని అన్నాడు‘ అని బాక్సర్ చెప్పాడు. ఆ మాటలకు ప్రధాని మోదీ గట్టిగా నవ్వేశారు.

## గ్లోబల్ హబ్‌గా తెలంగాణను ఇంధన రంగం అభివృద్ధి

**2030 నాటికి 500 గిగావాట్ల నాన్`ఫాసిల్ సామర్థ్యం లక్ష్యం**

**అమెరికా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి**

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రసిద్ధ యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్కిలీలోని గోల్డ్‌మన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ పరిధిలోని ’ఇండియా ఎనర్జీ , క్లైమేట్ సెంటర’ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనతో పాటు తెలంగాణను స్వచ్ఛ ఇంధన రంగాన గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన భవిష్యత్ ప్రణాళికలపై లోతుగా చర్చించారు. భారతదేశం నిర్దేశించుకున్న 2030 నాటికి 500 గిగావాట్ల నాన్`ఫాసిల్ సామర్థ్యాన్ని అందుకునేందుకు అవసరమైన వ్యూహాలు, తగ్గుతున్న శుద్ధ సాంకేతికత ఖర్చులు తెచ్చిపెడుతున్న నూతన అవకాశాలను ఈ సమావేశంలో పరిశీలించారు. గ్రిడ్ ఆధునీకరణ, పారిశ్రామిక డీకార్బనైజేషన్, ఆధునిక బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థల సమన్వయం , సమాన అవకాశాలతో కూడిన శక్తి పరివర్తన మార్గాలపై పరిశోధకులు, అధికారులతో డిప్యూటీ సీఎం విస్తృతంగా ఆలోచనలు పంచుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన వినూత్న పునరుత్పాదక ఇంధన మోడల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పారదర్శకమైన హరిత విధానం ద్వారా గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రంలో సౌరశక్తి సహా ఇతర పునరుత్పాదక సామర్థ్యాన్ని వేగవంతంగా విస్తరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం వివరించారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు క్లీన్`టెక్ పరికరాల తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్న తీరును ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు.సిలికాన్ వ్యాలీ ఆవిష్కరణలు, కాలిఫోర్నియా రాష్ట్ర ఇంధన రంగానుభవాలను ఉపయోగించుకుని తెలంగాణలో సరికొత్త ఇంధన విప్లవానికి శ్రీకారం చుట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు.

## ప్రియాంక హంతకులను కఠినంగా శిక్షించాలి

**మంత్రి వాకిటి శ్రీహరి**

హైదరాబాద్ : వైద్య విద్యార్థిని ప్రియాంక మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గాంధీ ఆస్పత్రిలోని మార్చురీలో ప్రియాంక భౌతికకాయానికి మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రియాంక ఘటన అత్యంత దురదృష్టకరమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి తమకు, అధికారులకు ప్రియాంక కుటుంబాన్ని పరామర్శించాలని ఆదేశాలు ఇచ్చారని మంత్రి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమని చెప్పుకొచ్చారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు10(నినాదం):**

దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ వద్ద కృష్ణా నది ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన 108 మంది రుత్వికులు, అర్చకుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4 గంటల 5 నిమిషాలకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వరుణ యాగం ప్రారంభమైంది.ఈ వరుణయోగం సోమవారం సాయంత్రం 3 గంటల 24 నిమిషాలకు పూర్ణాహుతితో ముగిసింది. ఋత్వికులు, అర్చకులు గోపూజతో యాగాన్ని ప్రారంభించి, యాగ ప్రదక్షిణము, పుణ్యా వచనం, అంకురార్పణం,ఋష్య శృంగ పూజ, తదితర పూజలతో వేదమంత్రాల మధ్య సాగిన వరుణయాగం వర్షాలు సమృద్ధిగా కురవాలని నిర్వహించడం జరిగింది. కృష్ణానది ఒడ్డున చతుర్విధ పారాయణం తో నిర్వహించిన ఈ యాగం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దంపతులు పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు పూర్ణకుంభంతో, యాగశాల వద్దకు మేళా తాళాల తో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి దంపతులు వరుణ యాగం లో పాల్గొని పూర్ణాహుతి గావించి యాగాన్ని ముగించారు. అంతకుముందు సాగర్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి బి సి సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, పలువురు. ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ వరుణ యాగంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,మరో విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు శంకర్ నాయక్,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి



,ప్రభుత్వ సలహాదారు లు కే కేశవ రావు ,సుదర్శన్ రెడ్డి ,మాజీ మంత్రి జనా రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్రెడ్డి,ఆలేరు,భువనగిరి,తుంగతుర్తి,మిర్యాలగూడ,దేవరకొండ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి , బాలునాయక్,కార్పొరేషన్ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణా రెడ్డి,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. ’కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్‌లో ప్రతిష్టంభన కొనసాగుతుంది’ అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ ’నేరం’పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన ’ఛాత్రోంకీ గూంజ’ కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్‌కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు.

## ట్రైనీ ఐపిఎస్ కేసును సిబిసిఐడికి బదిలీ చేయాలి

**సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావు సూచన**

హైదరాబాద్ : ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసును సీబీసీఐడీకి బదిలీ చేయాలని సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావు సూచించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌కు ఈ`మెయిల్ పంపారు.. ఈ కేసును సీబీసీఐడీ లేదా మరో స్వతంత్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి అరెస్టుపై పలు ప్రశ్నలను నాగేశ్వరరావు లేవనెత్తారు. పోష్ చట్టం కింద అంతర్గత విచారణ పూర్తికాకముందే ఉదయ్ కృష్ణారెడ్డిని ఎందుకు అరెస్టు చేశారని నాగేశ్వరరావు ప్రశ్నించారు. అతడిని అరెస్టు చేసే సమయంలో దర్యాప్తునకు సహకరించాడా?, సాక్షులను ప్రభావితం చేస్తాడా?, పరారయ్యే అవకాశముందా? వంటి అంశాలను పరిశీలించారా? అని నిలదీశారు.

# సీఎం సోదరులకు అంగుళం భూమీ ఇవ్వలేదు

**టీఎస్ఐఐసీ ద్వారా పరిశ్రమల కోసం ఎలాంటి కేటాయింపులు జరగలేదు**

**ప్రభుత్వంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు**

**కాళేశ్వరంపై ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకే ముందుకు**

**మంత్రి శ్రీధర్‌బాబు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

ముఖ్యమంత్రి సోదరుల పేరుతో పరిశ్రమలకు సంబంధించి తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసీ) ద్వారా ఒక్క అంగుళం భూమి కూడా కేటాయించ లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సోదరులకు పరిశ్రమల కోసం భూములు కేటాయించారంటూ కొన్ని ఛానళ్లలో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. వాస్తవాలను పక్కనపెట్టి కొందరు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం, కాటారం మండలాల్లో సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. వివిధ సంక్షేమ పథకాల కింద మంజూరైన కళ్యాణలక్ష్మి , షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పలు అంశాలపై మాట్లాడారు.

**ఒక్క అంగుళం కూడా కేటాయించ లేదు**

ముఖ్యమంత్రి సోదరుల పేరుతో పరిశ్రమలకు భూములు కేటాయించారంటూ వచ్చిన ఆరోపణలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. టీఎస్ఐఐసీ పరిధిలో ముఖ్యమంత్రి సోదరుల పేరుతో ఎలాంటి భూకేటాయింపు జరగలేదని స్పష్టం చేశారు. సంస్థకు సంబంధించిన బోర్డు సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల విషయంలో టీఎస్ఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ సైతం ఈ విషయాన్ని స్పష్టంగా వెల్లడించారని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని మంత్రి అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేయడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

**కాళేశ్వరంపై ఎన్‌డీఎస్ఏ సూచనలే కీలకం**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలోనూ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సూచనలు, సిఫారసుల మేరకే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. బ్యారేజీల భద్రత, భవిష్యత్ వినియోగం తదితర అంశాల్లో నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటున్నామని తెలిపారు. సాంకేతిక అంశాలను పరిశీలించిన అనంతరం ఎన్‌డీఎస్ఏ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం**

మంథని నియోజకవర్గం లోని అన్ని మండలాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని శ్రీధర్‌బాబు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారులు, విద్య, సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు.పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించడంతో పాటు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# చీపుర్లతో కొట్టి.. బూట్లతో తన్ని..

**దమ్మాయిగూడ శ్రీ చైతన్య స్కూల్లో దారుణం**

**ఆదివారం అర్ధరాత్రి తోటి విద్యార్థిని చితకబాదిన 9 మంది**

**జవహర్‌నగర్ ఆగస్టు10(నినాదం):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ దమ్మాయిగూడ శ్రీ చైతన్య లో దారుణం చోటుచేసుకుంది... 9 మంది విద్యార్థులు రౌడీల్ల మరో విద్యార్థి పై ప్లేట్లు గ్లాసులు చీపురులతో కొట్టి బూట్లతో తన్నడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులకు నాణ్యమైన చదవులు అందించాలని కార్పొరేట్ పాఠశాలలో వేస్తే యాజమాన్యాల పట్టింపు లేకపోవడంతో విద్యార్థుల ఆగడాలు శృతి మించుతున్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన క్రమశిక్షణ నేర్పక పోవడంతోనే విద్యార్థులు చిన్న విషయాలకే దాడుల వరకు దారితీస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. ఇలాంటి ఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు చలనం కలుగుతుంది.

**అర్ధరాత్రి 9 మంది విద్యార్థులు మరో విద్యార్థి పై దాడి:**

అర్ధరాత్రి 9 మంది విద్యార్థులు గ్రూపుగా ఏర్పడి




మరో విద్యార్థి పై కర్రలు చీపుర్లు గ్లాసులు బూట్లు అన్ని దారుణంగా దాడి చేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విద్యార్థుల మధ్య ఏర్పడిన ఘర్షణ తల్లిదండ్రుల వద్దకు చేరింది. ఇది కాస్త పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుకు దారితీసింది. దాడిలో విద్యార్థి వీపు ముఖం పూర్తిగా దెబ్బతిని నడవలేని స్థితిలో ఉన్నాడు. విద్యార్థులకు సర్ది చెప్పాల్సిన ఉపాధ్యాయులు యాజమాన్యం ఏం చేస్తుందంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**మా కుమారుడిని చంపాలనుకున్నారు:**

**అభిషేక్ తల్లి శోభ**

మాది కామారెడ్డి జిల్లా ప్రాంతంలో ఏరోళ్ల గ్రామం. కిరణ్ కుమార్ భార్య శోభ కుమారుడు కుమార్తెతో కలిసి నివసిస్తున్నారు. కుమారుడు అభిషేక్ దమ్మాయిగూడ లోని శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. మా కుమారుడు కార్పొరేట్ స్థాయిలో చదివి ప్రయోజకుడు అవుతాడు అనుకుంటే యాజమాన్య నిర్లక్ష్యంతో తోటి విద్యార్థులు రౌడీలలా దాడి చేసి మా కొడుకును చంపాలనుకున్నారని అభిషేక్ తల్లిదండ్రులు బోరున విలపించారు. ఈనెల 7న శుక్రవారం అర్ధరాత్రి విగ్నేష్ 9 మందితో గ్యాంగ్ గా ఏర్పడి అభిషేకపై విచక్షణారహితంగా కొట్టడంతో వీపు మొఖం భాగంలో తీవ్రంగా గాయపడ్డాడు. మీ కొడుకు మెట్లపై నుండి పడ్డాడంటూ యాజమాన్యం తప్పుడు సమాచారం అందించారు. వెంటనే పాఠశాలకు వద్దకు వచ్చి చూడగా నడవలేని స్థితిలో అభిషేక్ ఉన్నాడు. ఏమైంది బిడ్డ అంటూ ప్రశ్నించిన చెప్పలేదు. ఇంటికి తీసుకెళ్లి అడగ్గా నాపై 9 మంది గ్యాంగుగా ఏర్పడి కర్రలతో కొట్టి బూట్లతో తన్ని దాడి చేశారని తెలిపారు. డాక్టర్ కు చూపించినా కొట్టిన దెబ్బలేనని చెప్పాడు. సీసీ కెమెరాలు తీయండి జరిగిన దాడి విషయం చూస్తామంటే గత మూడు నెలల నుండి కెమెరాలు పనిచేయడం లేదని చెప్పడం యాజమాన్య నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తుంది.



**జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు:**

మా కుమారుడిని అకారంగా చీపుర్లు కర్రలు ప్లేట్లు కాలి బూట్లతో తనడంతో వీపు భాగం ముఖం పూర్తిగా దెబ్బతిని అచేతన స్థితిలో ఉన్నాడని అభిషేక్ తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అభిషేకుని దారుణంగా కొట్టిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. తోటి విద్యార్థుల మధ్య పాత కక్షరతోనే వేరే రూమ్ లోకి అభిషేక్ ను తీసుకెళ్లి చేతులు కర్రలతో కొట్టారు. బెడ్ భోజనం ముందు జరిగిన విషయాలే గొడవకు దారితీసి ఉండొచ్చునని జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి ఎస్హెచ్ఓ సైదులు తెలిపారు. కేసు నమోదు చేశామని విచారణ జరిపి పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

# రైతును రాజును చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రైతుల కోసం నెలకు సగటున రూ.5,250 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- రైతు మేళాలో నేర్చుకున్న కొత్త సాగు పద్ధతులను తోటి రైతులతో పంచుకోవాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హనుమకొండ, ఆగస్టు 10, (నినాదం ):** రైతును రాజుగ చూడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోయినా రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన జిల్లాస్థాయి రైతు మేళాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లుగా అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతుల కోసం నెలకు సగటున రూ. 2,500 కోట్లు ఖర్చు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం రైతుల కోసం నెలకు సగటున రూ. 5,250 కోట్లు వివిధ రూపాల్లో ఖర్చు చేస్తోందని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. యాసంగి సీజన్‌లో రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి ప్రభుత్వం పూర్తి మద్దతు అందించిందని, ధాన్యం కొనుగోలు సమయంలో కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురైన విషయం వాస్తవమేనని మంత్రి పేర్కొన్నారు. గతంలో తగిన గోదాముల నిర్మాణం, ధాన్యం నిల్వకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోదాముల సామర్థ్యాన్ని దాదాపు రెట్టింపు చేసిందని చెప్పారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చిందని, రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వం ఇదేనని మంత్రి స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. భూ రికార్డులను ప్రక్షాళన చేసి రైతులు, భూ యజమానులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. భూభారతి విధానం ద్వారా భూములకు స్పష్టమైన హక్కులు, టైటిల్, భూ రికార్డులు, మ్యాప్ తదితర వివరాలను అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులు, భూ యజమానులు తమ భూములకు సంబంధించిన వివరాలను అందించి సమగ్ర భూ సర్వేకు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో భూ రికార్డులను క్రమబద్ధీకరించి భవిష్యత్తులో భూ వివాదాలు, ఆక్రమణలు, హక్కుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. రాష్ట్రంలోని భూముల యజమానులు సంతృప్తిగా ఉండటమే ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వానికి నిజమైన ఆనందమని మంత్రి పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో అధిక ప్రయోజనం పొందే పంటలను ఎంచుకోవాలని, నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణపరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల సూచనలను రైతుల అనుభవంతో సమన్వయం చేసుకుని ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. రైతు మేళాల్లో శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, ప్రగతిశీల రైతులు అందించే సూచనలు, నూతన సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సానుకూల దృక్పథంతో స్వీకరించి, ఆ జ్ఞానాన్ని తోటి రైతులతో పంచుకోవాలని అన్నారు. శాస్త్రవేత్తలకంటే రైతులే గొప్ప శాస్త్రవేత్తలు. ఎన్నో ఏళ్లుగా నేలను, నీటిని, పంటలను, ప్రకృతిని పరిశీలించిన అనుభవం రైతులకు ఉంది. ఆ అనుభవానికి శాస్త్రీయ పరిజ్ఞానం తోడైతే వ్యవసాయంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ జిల్లా స్థాయి రైతు మేళా ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతికతలు, శాస్త్రీయ విధానాలపై అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. శాస్త్రవేత్తలు, ప్రగతిశీల రైతుల సూచనలు, అనుభవాలను రైతులు సద్వినియోగం చేసుకుని, వ్యవసాయంలో కొత్త విధానాలను అనుసరించి ఉత్పాదకత, ఆదాయాన్ని పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.రైతు మేళాలో వ్యవసాయ, ఉద్యానవన, ఇతర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తుల స్టాళ్లను మంత్రి, ప్రజాప్రతినిధులు, రైతులు సందర్శించారు. నూతన సాగు పద్ధతులు, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, విత్తనాలు, పంటల సాగు విధానాలు, వివిధ ఉత్పత్తుల గురించి రైతులు నిపుణులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, ఏడీఏ ఆదిరెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, జిల్లా హార్టికల్చర్ అధికారి కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**MEERPET**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **12.11.2026** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, H.No.2-61,
Erramatiguda, Jillelguda,
Meerpet, Rangareddy District,
Telangana State, Pin - 500097.
Phone No : 09188902866, 07994513543.
Email id : mgmee5051@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

**NCC బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్**
(CIN: L05005TG1992PLC014678)
రిజిస్టర్డ్ ఆఫీస్ : NCC హౌస్, మాదాపూర్, హైదరాబాద్-500081, ఫోన్ నెం. 040-2326 8888, ఫ్యాక్స్ నెం. 040-23125555, E-mail: investors@nccbpl.com / www.nccbpl.com

**30 జూన్, 2026 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల నమూనా**
(రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసిక ముగింపు 31.03.2026 (ఆడిట్ అయినది) | త్రైమాసిక ముగింపు 30.06.2025 (ఆడిట్ కానిది) | సంవత్సరపు ముగింపు 31.03.2026 (ఆడిట్ అయినది) |
|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 17.00 | 14.88 | 66.19 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు పూర్వము, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్) | 11.29 | 8.19 | 38.45 |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు పూర్వము, (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 11.29 | 8.19 | 338.12 |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు తర్వాత, (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 8.45 | 6.13 | 285.20 |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయము | 8.45 | 6.13 | 285.20 |
| 6 | ఈక్విటి షేర్ క్యాపిటల్ | 775.00 | 775.00 | 775.00 |
| 7 | రీవాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి రిజర్వు | | | 685.64 |
| 8 | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (రూ.10/- చొప్పున) బేసిక్ & డైల్యూటెడ్ | 0.11 | 0.08 | 3.68 |

**గమనికలు :**
1) పైన తెలిపిన ఫలితాలు **తేది: 10 ఆగస్టు, 2026**న జరిగిన కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి మరియు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి.
2) SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద అవసరమైనట్టుగా స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం పైన తెలుపబడినది. ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా BSE వెబ్ సైట్స్ (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.nccbpl.com) వద్ద లభిస్తాయి.

బోర్డు వారి ఆదేశానుసారం
ఎన్‌సిసి బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తరపున

ప్రదేశము: హైదరాబాద్
తేది: 10.08.2026

యు. జయచంద్ర
డైరెక్టర్ & C.E.O
DIN.02428646
మీటింగ్ యొక్క ఛైర్మన్

**శేషాద్రి ఇండస్ట్రీస్ లిమిటెడ్** CIN: L17291TG2009PLC064849
నమోదిత కార్యాలయం: 6వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003
ఫోన్: 91-40-27843333 వెబ్‌సైట్: www.sheshadri.in, Email: info@sheshadri.in
(రూ. లక్షలలో)

**30.06.2026తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు**

| వివరములు | త్రైమాసికపు ముగింపు 30-06-2026 ఆడిట్‌కానివి | త్రైమాసికపు ముగింపు 31-03-2026 ఆడిట్‌అయినవి | త్రైమాసికపు ముగింపు 30-06-2025 ఆడిట్‌కానివి | సం॥ ముగింపు 31-03-2026 ఆడిట్‌అయినవి |
|---|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 701.51 | 902.13 | 785.94 | 3,405.41 |
| ప్రస్తుతకాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయించి మరియు /లేదా అసాధారణ ఐటంలకు ముందు.) | 38.09 | 96.80 | 97.80 | 443.44 |
| పన్ను కు ముందు ప్రస్తుతకాలానికి నికర లాభం/ (నష్టం) (మినహాయించి మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత) | 72.73 | 96.80 | (127.21) | 218.43 |
| పన్ను కు తరువాత ప్రస్తుతకాలానికి నికర లాభం/ (నష్టం) (మినహాయించి మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత) | 72.73 | 96.79 | (127.21) | 218.42 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/(నష్టము) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తరువాత కలిగి ఉన్నది) | 72.73 | 93.98 | (127.21) | 215.61 |
| ఈక్విటీ వాటా మూలధనం | 495.96 | 495.96 | 495.96 | 495.96 |
| రిజర్వులు (గత సంవత్సరం బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) | | | | |
| ఆదాయాలు ప్రతి వాటాకు (వార్షికం కానిది) | | | | |
| బేసిక్ (రూ.) | 1.47 | 1.89 | (2.56) | 4.35 |
| డైల్యూటెడ్ (రూ.) | 1.47 | 1.89 | (2.56) | 4.35 |

గమనికలు: త్రైమాసిక ముగింపు ఆర్థిక ఫలితాల సవివరమైన నమూనాయొక్క పైన తెలిపిన సారాంశంని SEBI (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ లో దాఖలు చేయబడినది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాస్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com and www.sheshadri.in లలో అందుబాటులో ఉన్నాయి.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తరపున మరియు కొరకు
శేషాద్రి ఇండస్ట్రీస్ లిమిటెడ్
జితేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(డిఐఎన్: 00041946)

ప్రదేశం హైదరాబాద్, తేది 10.08.2026

# కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

- సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి
- నిత్యావసర ధరలు తగ్గించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి
- కార్మిక, దళిత, ఆదివాసీ హక్కులను కేంద్రం కాపాడాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని






**కోదాడ,ఆగస్టు 10(నినాదం):** కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఆగస్టు 6 నుంచి 14 వరకు చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా అనంతగిరి మండలం శాంతినగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 1న చేపట్టనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, కార్మికులు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయకుండా మరింత పటిష్టంగా అమలు చేయాలని, గ్రామీణ కూలీలకు తగినన్ని పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను, కార్మిక చట్టాలను కాపాడాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే విధానాలను విరమించుకోవాలని కోరారు. దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న అక్రమ దాడులను అరికట్టి వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాజ్యాంగ హక్కులు, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంచేందుకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా ఎన్నికలను బ్యాలెట్ పేపర్ పద్ధతిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సెప్టెంబర్ 1న ఢిల్లీలో చేపట్టే పోరాటానికి తెలంగాణ నుంచి భారీగా తరలివెళ్లాలని కూనంనేని సాంబశివరావు కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, మేకల శ్రీను తంబాల శ్రీను, , గుండు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సైదులు, మండల కార్యదర్శి యరసాని రవికుమార్, జిల్లా యూత్ కార్యదర్శి డేగ వీరన్న, సర్పంచ్ వాడకొప్పుల ఉమా, ఉప సర్పంచ్ స్వాతి, మండల సహాయ కార్యదర్శి లాలు, మండల కౌన్సిల్ సభ్యులు, గ్రామ శాఖ సభ్యులు, సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన శశిధర్ రెడ్డి దంపతులు



**అమీన్ పూర్,ఆగస్ట్ 10 (నినాదం):** ఎస్ఎల్ఎన్ హోమ్స్‌లో నిర్వహించిన బోనాల వేడుకల్లో అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, ఆయన సతీమణి, మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. కాలనీవాసులతో కలిసి అమ్మ వారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఇన్వెంట్ అసెట్స్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్**
invent
రిజిస్టర్డ్ ఆఫీస్: బఖ్తావర్, సూట్ 'బి', గ్రౌండ్ ఫ్లోర్, బ్యాక్‌బే రిక్లమేషన్ స్కీమ్ బ్లాక్ III, 229, నారిమన్ పాయింట్, ముంబై - 400021.

**స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, ఇన్వెంట్ అసెట్స్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై "ఇన్వెంట్"గా పిలవబడును) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు ఆల్టమ్ ద్వారా 29.12.2025 తేదీన నమోదైన అసైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, క్రింద పట్టికలో పేర్కొన్న రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)కు నిర్దేశిత కాలంలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించమని కోరడమైనది.
రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) నిర్దేశిత గడువులోగా బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సదరు రూల్స్‌లోని రూల్ 8 ప్రకారం, దిగువ పట్టికలో పేర్కొన్న తేదీన తాకట్టు ఆస్తి(లు)ను 'లాంఛనప్రాయంగా స్వాధీనం' చేసుకున్నారని రుణగ్రహీత(లకు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
రుణగ్రహీత(లు)/సెక్యూర్డ్ డెబిటార్(లు) మరియు సాధారణ ప్రజలు సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరించబడుతున్నారు, మరియు ఆస్తితో చేసే ఏవైనా లావాదేవీలు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తానికి "ఇన్వెంట్" యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.
సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విమోచించుకోవడానికి గల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

| క్ర. సం | రుణగ్రహీత వివరాలు | ఎన్‌పిఎ తేదీ & బకాయి మొత్తం | 13(2) తేదీ & స్వాధీనతా తేదీ |
|---|---|---|---|
| 1 | పొదిల మహాలక్ష్మి (రుణగ్రహీత) వెంకటేష్ పొదిల (సహ-దరఖాస్తుదారు) ఖాతా నెం. S158208000030 | 1/05/2026 రూ.969807/- | 8/05/2026 05/08/2026 |

**ఆస్తి వివరాలు:-** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, పోచారం గ్రామం పోచారం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామకంఠంలో ఉన్న, 51 చదరపు గజాల విస్తీర్ణం మరియు 462 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన, ఆర్‌సిసి పైకప్పుతో కూడిన పాక్షికంగా నిర్మించబడిన ఇంటి నం. 1-119/ఏ (విఎల్‌టిఎన్/అసెస్‌మెంట్ నం. 321009700698 ప్రకారం మ్యుటేషన్ చేయబడినది) రంగా రెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం రెవెన్యూ మండలం, పోచారం గ్రామంలో ఉన్న ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: పి. నాగేశ్ ఇల్లు; పడమర: పి. మహేందర్ ఇల్లు; దక్షిణం: రోడ్డు; ఉత్తరం: పి. ఫకీరా ఇల్లు.

రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు
రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది మరియు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తిని ఇకపై ఎప్పుడైనా బహిరంగ వేలం లేదా టెండర్ల ద్వారా విక్రయించవచ్చు; కావున, దీనిని 'సెక్యూరిటీ (ఇంట్రెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002'లోని రూల్ 6, 8 మరియు 9 ప్రకారం జారీ చేసిన నోటీసుగా కూడా పరిగణించవలెను.

తేదీ: 11.08.2026
స్థలం: తెలంగాణ

సం/- అధీకృత అధికారి
ఇన్వెంట్ అసెట్స్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

# బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఆగష్టు 10 (నినాదం):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నేరేడ్ మెట్ రేణుక నగర్ లోని బంగారు మైసమ్మ దేవాలయం లో శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య ఆధ్వర్యంలో 50 కిలోల పులిహోర ప్రసాదంను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని భక్తులకు ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదం పంపిణీ ని ప్రారంభించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం కి వచ్చిన ఎంతో మంది భక్తులకు పులిహోర ప్రసాదమును ఏర్పాటు చేయించి, భక్తులకు పంచిన బాలమల్లయ్యను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి, బాల మల్లయ్యకు ఇంకా, మరిన్ని సామజిక సేవా కార్యక్రమాలను, ఎంతోమందికి సేవలు అందించే శక్తిని అమ్మవారు కటాక్షించాలన్నారు. తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ ప్రజల ప్రజలందరికీ బోనాల పండుగ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలు

- అమెరికా అధ్యక్షుడు ట్రంఫ్ ముందు మొకరిల్లుతున్న మోడీ
- నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి
- కనీసవేతనం రూ. 42వేలు అమలు చేయాలి
- విద్యుత్ చట్టం, వీబీజీరాంజీ చట్టాలు రద్దు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు
- సంగారెడ్డి కొత్త బస్టాండు ముందు రాస్తారోకో
- నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలింపు




**సంగారెడ్డి బ్యూరో, ఆగష్టు 10 (నినాదం):** దేశం కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభించడంతో పాటు దేశాన్ని అమెరికా అధ్యక్షుడి ముందు మన ప్రధానమంత్రి నరేంద్రమోడి మొకరిల్లుతున్నాడని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు ఆరోపించారు. సోమవారం సంగారెడ్డిలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీజేపీ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా జైల్భరో కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతు సంఘాలు సంయుక్త కిషాన్మోర్చా డిల్లీలో రైతులకు వ్యతిరేకంగా మూడు చట్టాలు తీసుకువస్తే కరోనా కాలంలో సంవత్సరం పాటు డిల్లీ నగరాన్ని దిగ్బంధనం చేసి ప్రధాని నరేంద్రమోడితో క్షమాపణ చెప్పించుకుని మూడు చట్టాలను వెనక్కితీసుకునేలా చేశారన్నారు. శ్రామికులు, శ్రమ చేసేవారు, అటు పొలాలలో గానీ, ఫ్యాక్టరీలలో గానీ, అటు అడ్డాల మీద గాని, కంపెనీలు, ఆఫీసులలో మానసిక శ్రమ చేసే ఉద్యోగులు, కార్మికులు ఎవరైనా సరే వీళ్లంరూ దేశ అభివృద్ధిలో భాగంగా పనిచేస్తున్నారన్నారు. శ్రమ చేసేవాళ్లే సంపద సృష్టిస్తున్నారన్నారు. ఈ వాళ మన దేశం అభివృద్ధి చెందుతుంది మూడో స్థాయిలో, నాలుగో స్థానం అని మన పాలకులు చెబుతున్నారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే దానంతట అదే అభివృద్ధి చెందదని, వ్యవసాయరంగం ప్రధాన వనరు అన్నారు. ఇవాళ వ్యవసాయరంగం కుదించుకు పోతుందని, స్వేచ్ఛా వాణిజ్యాల ఒప్పందాల పేరుమీద విదేశాలతో మన భారత ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటుందన్నారు. మన దగ్గర ముడి చమురు దొరకదు. అమెరికా వాడు తక్కువ ధరకు ఇచ్చే రష్యా వద్ద డీజిల్, పెట్రోల్ కొనవద్దని ఆంక్షలు పెడుతున్నాడన్నారు. ముడి చమురు కొనవద్దంటున్నాడు. ముడి చమురు కొంటే 50శాతం సుంకాలు వేస్తామని చెబుతున్నాడన్నారు. ఇప్పుడు 100శాతం సుంకాలు విధిస్తామని చెబుతున్నాని ఆరోపించారు.

**కార్పొరేట్ ప్రయోజనాలే ప్రధానికి ముఖ్యం..**

ఈ దేశానికి ఇవాళ కార్పొరేట్ ప్రయోజనాలే ముఖ్యమని చుక్క రాములు ఆరోపించారు. ఆనాడు ఈస్ట్ ఇండియా కంపెనీ అన్నాం..భారతదేశాన్ని ఇప్పుడు ఎవరు శాసిస్తున్నారంటే వెస్ట్ ఇండియా కంపెనీలు అని చెబుతున్నారన్నారు. వెస్ట్ అంటే గుజరాత్కు చెందిన ఆదానీ, అంబానీ లు ఈ దేశాన్ని ఏలుతున్నారని ఆరోపించారు. వీళ్లకు ఏది కావాలంటే అది మోడీ చేసి పెడుతున్నాడని, మన గనులు, మన బొగ్గు దోచిపెట్టడంతో పాటు బ్యాంకుల నుంచి కావలసిన రుణాలు అందిస్తున్నాడని ఆరోపించారు. విద్యుత్ సవరణ బిల్లు తెచ్చి కరెంట్ వాడకానికి స్మార్ట్ మీటర్లు పెడుతున్నారన్నారు. విద్యా, వైద్యం ప్రైవేట్ వాళ్ల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. కనీసవేతనం రూ. 42వేల వేతనం ఉంటేనే సరిపోతుందన్నారు. కానీ ఈ వాళ్ళ రూ. 26వేలు కనీసవేతనం ఇవ్వాలని అడుగుతున్న దాని గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. దీనికి తోడు లేబర్ కోడ్లు తీసుకొచ్చారని, 8 గంటల పని చట్టబద్ధమైన పని కానీ లేబర్ కోడ్ 10 గంటల పని చేయించుకోవచ్చు. 12 గంటల పని విధానం ఉంటుదని చెబుతున్నారన్నారు. ఫిక్స్ టర్మ్.. సంవత్సరం, రెండు సంవత్సరాల పని అని ముందే చెబుతారని, కార్మికులు కట్టు బానిసలుగా మార్చుతున్నారని విమర్శించారు. అదే విధంగా మహాత్మాగాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామి పథకాన్ని మార్చి వీబీజీరాంజీ పేరుతో తీసుకువచ్చారని ఆరోపించారు. కార్మికులు, రైతులు, కూలీలు, ప్రజలు కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.జయరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం. ఉపాధ్యక్షుడు బాగారెడ్డి, సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, వ్యకాస నాయకుడు అశోక్, వివిధ కంపెనీల యూనియన్ల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి తిరంగ్ సమావేశం

సమావేశంలో పాల్గొన్న గిరి వర్ధన్ రెడ్డి, రావుల శేషగిరి, జెకె శేఖర్ యాదవ్





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (నినాదం):** మల్కాజ్గిరి లో బీజేపీ తిరంగా సమావేశం స్థానిక పార్టీ ముఖ్య నేతల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు జెకె శేఖర్ యాదవ్ హాజరై తిరంగు సమావేశ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రచ్చ చక్రధర్, ప్రసాద్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## లోకకల్యాణం.. రైతు సంక్షేమం కోసం వరుణ మహాయాగం

అనంతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి



**కోదాడ,ఆగస్టు 10(నినాదం):** తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు నిండి, పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి దంపతులు నిర్వహిస్తున్న వరుణ మహాయాగం శుభప్రదమైన కార్యక్రమమని అనంతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వరుణ దేవుని కృపతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా, రైతు సంక్షేమం కోసం యాగం నిర్వహిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే దంపతులకు అనంతగిరి మండల కాంగ్రెస్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

### త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**కోడేరు ఆగస్టు 10(నినాదం):** పెంట్లవెల్లి మండల పరిధిలోని జట్ పోలు గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణం పనులను రాష్ట్ర సాంస్కృతిక ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం నాడు పరిశీలించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల పిల్లలకు సమానంగా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు నిర్మాణం పనులు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్మాణం పనులు చేపట్టాలన్నారు విద్యతో పాటు విద్యార్థులకు సమగ్ర అభివృద్ధికి ఆధునిక వసతులైన ప్రయోగశాలలు క్రీడా సదుపాయాలతో నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు ప్రతి నియోజకవర్గంలో బాలురు బాలికలకు ప్రత్యేకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వాలు లక్ష్యమన్నారు నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేసేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు జెడ్పోలులో నిర్మిస్తున్న పాఠశాలను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా తయారు చేయాలని ఆయన అన్నారు.

## పేదల గొంతుకగా అన్నాభావు సాటే

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 10 (నినాదం):** పేదల గొంతుకగా అన్న బాబు సాటే నిలిచారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు. నగరంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీ చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాతంగ్ సమాజంలో పుట్టిన అన్నాభావు చిన్నప్పటి నుంచి కుల వివక్షను ఎదుర్కొన్నారన్నారు. మిల్లులో పనిచేస్తూ వీధి దీపాల కింద కూర్చొని చదివి గొప్ప రచయిత కవిగా ఎదిగారని గుర్తు చేశారు సుమారు 35 పుస్తకాలను రాసి ఆదర్శంగా నిలిచారన్నారు. కేవలం రచనలు చేయడమే కాకుండా మహారాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు జై భీమ్ జై భారత్ అనే నినాదంతో అంబేద్కర్ ఆలోచనల ను ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు. ప్రధానంగా చదువు ఒక్కటే ఆయుధమని కులం పేరుతో ఎవరిని చిన్నచూపు చూడొద్దు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని సందేశాన్ని ఇచ్చార న్నారు. నిజామాబాద్ అర్బన్ లో ఉన్న అన్నా భావు సాట సమాజానికి తన వంతు సహకా రం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, బంటు ప్రీతి ప్రవీణ్, అన్నాభావు సాథే సమాజ్ కమిటీ అధ్యక్షుడు గంగాధర్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ తీరు మారకుంటే పతనమే

### కార్పొరేట్, సంపన్నుల సేవలో కేంద్ర సర్కార్

### అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు

### ఖమ్మంలో విజయవంతమైన జైల్ భరో





**ఖమ్మం, ఆగస్టు 10(నినాదం):** మోడీ తీరు మారకుంటే పతనం తప్పదని అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. కార్మిక హక్కులను హరించి వేస్తూ లేబర్ కోడ్లను అమల్లోకి తీసుకు వచ్చారని వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టి రైతును భూమి నుంచి తరిమేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఇందుకు ప్రతిఫలం అనుభ వించక తప్పదని నేతలు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు ఖమ్మంలో సోమవారం జైల్భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. వంద లాది మంది రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభు త్వ విధానాలను నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు అఖిలపక్ష నేతలను -అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వందల సంఖ్యలో ఆందోళనకారులు తమను కూడా అరెస్టు చేయాలంటూ పోలీస్ స్టేషన్లో చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ఆందోళనకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య, బానోత్ చంద్రావతి, సివై పుల్లయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, వి. కోటేశ్వరరావు, -వై. ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, కార్మిక సంఘాల నాయకులు శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, జి. రామయ్య, యర్రా శ్రీనివాస్, మెరుగు -సత్యనారాయణ, అశోక్, నరాల నరేష్ నాయుడు, ఎండివై పాషా తదితరులు నేతృత్వం వహించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ మోడీ సర్కార్ సంపన్నుల సేవలోనే ఉందని రైతులు, కార్మికుల పట్ల కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. దేశ సంపదను అంబానీ, -అదానీలతో పాటు కార్పొరేట్లకు కట్టబెడుతూ వ్యవసాయ రంగాన్ని కూడా వారి పరం చేసేందుకే నూతన సాగు చట్టాలను తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు. చారిత్రిక పోరాట నేపథ్యంలో సాగు చట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన దొడ్డి దారిని వాటిని అమలు చేస్తుందని ఆయన ఆరోపించారు. పంటకు మద్దతు ధరను ప్రకటించడంతో పాటు వాటి అమలుకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకు రావాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకు వచ్చేంత -వరకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనను నిర్వహించి ఈ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామన్నారు.

12 ఏళ్లకాలంలో మోడీ ఏ ప్రజాఅనుకూల నిర్ణయాన్ని చేయలేదని ప్రజ లను వంచించే ప్రయత్నంలోనే దశాబ్ద కాలం గడిపారని హేమంతరావు తెలిపారు. ధరల పెరుగుదలను నియంత్రించడంలో సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆయన తెలిపారు. సంఘటిత పోరాటాలే మోడీ ప్రభుత్వాన్ని నిలువరిస్తా యన్నారు. రాముడి పేరుతో ఎంతో కాలం ప్రజలను వంచించలేరని హేమంతరావు తెలి పారు. కార్యక్రమంలో మిడికంటి వెంకట రెడ్డి, శంకరయ్య, సాంబశివరెడ్డి, వరదా నర్సింహారావు, బండి పద్మ, వై. విక్రం, నవీన్రెడ్డి, శోభ, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపటానికి డోకూరి ప్రభాకర్‌రెడ్డి నివాళులు



**కల్వకుర్తి, ఆగస్టు10 (నినాదం):** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బండల సుధాకర్ రెడ్డి మాతృ మూర్తి మరణించడం జరిగింది. ప్రైవేట్ పశీక్షన్ హాల్లో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్ర మంలో, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పులా మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి కసిరెడ్డి విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, కాకి కృష్ణ, ఆల్వాల్ రెడ్డి, శంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ఉద్యమం

### 50 గంటల పాటు ఆట.. పాట.. మాటల ప్రస్థానం

### సెప్టెంబర్ 26న ఉదయం పది గంటల నుంచి ప్రజా కళా జాతర ప్రారంభం

### విలేకరుల సమావేశంలో విమలక్క



**ఖమ్మం ప్రతినిధి,ఆగస్టు 10:(నినాదం):** అరుణోదయ విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 26న ఉదయం పదిగంటల నుంచి సెప్టెంబర్ 28 మధ్యాహ్నం 12: గంటల వరకు ఏకధాటిగా 50గంటల పాటు ఆట.. పాట.. మాటలతో ప్రజా కళా జాతర కార్యక్రమం హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విప్లవోద్యమాల నుండే విప్లవకారులు పుడతారు. ప్రజా ఉద్యమాల నుండి ప్రజా కళాకారులు ఉద్భవిస్తారు.

తన జీవిత కాలం విప్లవ ప్రజా సంస్కృతిక ఉద్యమాలలో 50 ఏళ్ల మైలురాయిని అధిగమించిన తన ప్రస్థానంలో 50 గంటల పాటు ఏకధాటిగా ఆట,పాట, మాటలతో ప్రజాకళ జాతరను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. బహుళ ప్రజా కళలు, జానపద కళారూపాలు , ప్రజా కళా జాతర, మనువాదంగా సంస్కృతి మూడ త్వమై, సామ్రాజ్యవాద సంస్కృతి సాగుతున్న దాడికి ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి నిర్మాణంలో భాగమై సంస్థలను, శక్తులను, వ్యక్తులందరినీ సాదరంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. విమలక్క ఒక వ్యక్తి కాదు అని, సామూహిక శక్తి అని 1974 ఆగస్టులో అరుణోదయ సంస్కృతిక సమైక్య ఉస్మానియా లో పురుడు పోసుకునేటప్పటికీ బాల గాయనిగా వెలుగులోకి వచ్చిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. అనేక కష్ట నష్టాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని అనుభవించి ప్రజా ఉద్యమాలే ఆయుధంగా ఎంచుకొని అరుణోదయ సంస్కృతిక విప్లవంలో పాటల ప్రస్థానం ఒక మరుపురాని ఘట్టం అన్నారు. తన జీవితం ప్రజలకు అంకితంగా భావిస్తూ తన స్వభావం కలిగిన కార్యకర్తలను కళాకా రులను ప్రేమ పూర్వకంగా 50 గంటల పాటు సాగే ప్రజా కల జాతర నిర్వహణలో స్వచ్ఛం దంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విమలక్క పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్, ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, వర్గ సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, టిపి జెఎసి జిల్లా కన్వీనర్ విజయ్, అరుణోదయ సంస్కృతిక సమైక్య సహకార దర్శి రాకేష్, ఉపాధ్యక్షులు అనిత తదితరులు పాల్గొన్నారు.

### పెట్టుబడిదారుల విధానాలకు వ్యతిరేకంగా

## తిరుగుబాటు పోరాటాలు చేద్దాం

### కార్మిక, రైతు సంఘాలు





**గద్వాల ప్రతినిధి ఆగస్టు 10 (నినాదం):** కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు పోరాటాల ద్వారా పెట్టుబడిదారుల మెడలు వంచాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమంలో భాగంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు దాసోహం చేసే విధంగా కార్మిక చట్టాలను బలహీనపరుస్తున్నారని విమర్శించారు. కొత్త కార్మిక చట్టాల అమలుతో ఆకలి, పేదరికం, నిరుద్యోగం మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం ఆపాలని డిమాండ్ చేశారు. బడా కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు రైతుల రుణ విమోచనకు చట్టం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంలో కేంద్రం తన వాటాను తగ్గించి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతోందని ఆరోపించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జైల్ భరో కార్యక్రమానికి బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కుర్వ పల్లయ్య మద్దతు తెలిపారు. అనంతరం నాయకులు, కార్మికులు, రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. గోపాల్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వీవీ నరసింహ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రియాంక హత్యకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలి

### ఎక్లాస్‌పురంలో విషాదఛాయలు.. అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా నిందితులకు త్వరితగతిన శిక్ష విధించాలని డిమాండ్





**గద్వాల ప్రతినిధి ఆగస్టు 10 (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మెడికో విద్యార్థి డాక్టర్ ప్రియాంక దారుణ హత్య ఘటనతో ఆమె సొంతూరు ఎక్లాస్‌పురం గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడిన ప్రియాంక చివరకు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తమ గ్రామానికి చెందిన యువతి దారుణ హత్యకు గురికావడంతో ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు. ప్రియాంక మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రియాంక కుటుంబానికి న్యాయం చేయాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతిమ యాత్రలో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రియాంకకు ఘన నివాళులు అర్పించారు. ప్రియాంక కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్థులను కలచివేశాయి. తమ కుమార్తెను కోల్పోయిన తల్లిదండ్రుల ఆవేదన అందరినీ కంటతడి పెట్టించింది. కన్నకూతురిని చివరిసారిగా చూసుకున్న తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సొంతూరులోనే తల్లిదండ్రులు ప్రియాంకను సమాధి చేశారు. ప్రియాంకకు జరిగిన అన్యాయంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు ఎలాంటి రాజకీయ, ఇతర ఒత్తిళ్లకు తావులేకుండా చట్ట ప్రకారం కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి, విచారణను వేగవంతం చేసి దోషులకు త్వరితగతిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలకు పూర్తి భద్రత కల్పించడంలో ప్రభుత్వం మరింత కఠినమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మహిళల రక్షణకు ప్రత్యేక వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రియాంక కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని అఖిలపక్ష నాయకులు ప్రకటించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కురుమూర్తి





**కల్వకుర్తి ఆగస్టు 10 (నినాదం):** కల్వకుర్తి మండలం లోని గుండూరు గ్రామం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తు న్నారన్న సమాచారంతో ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు అదు పులోకి తీసుకుని పరిశీలించారు. ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వాహనాన్ని స్టేషన్‌కు తరలించారు. సంబంధిత నిబంధనల ప్రకారం ట్రాక్టర్ యజమాని/ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్ ఐ కురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ,ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కురుమూర్తి హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

## 12వ వేతన కమిటీ ఏర్పాటుకై సింగరేణి జేఏసీ సమరం

### కొత్తగూడెం జి.ఎం. ఆఫీస్ ఎదుట కార్మికుల భారీ ధర్నా:

### కేంద్ర వైఖరిపై ఎండగట్టిన జాతీయ సంఘాల నాయకులు..జిఎంకు వినతిపత్రం అందజేత





**కొత్తగూడెం, ఆగస్టు10(నినాదం):** సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు బొగ్గు కార్మికులకు 12వ వేతన కమిటీని (జేబీసీసీఐ) తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట సింగరేణి జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు, నాయకులు భారీ ఎత్తున నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ చేపట్టిన ఈ ఆందోళనతో జి.ఎం. ఆఫీస్ ప్రాంగణం వేడెక్కింది.

**గనుల నుండి డిపార్ట్‌మెంట్ల వరకు కదిలొచ్చిన కార్మికలోకం**

ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం. డి. రజాక్, సీఐటీయూ నాయకులు మంద నరసింహారావు ప్రాతినిధ్యం వహించగా, ఐఎన్టీయూసీ నాయకులు, డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. కొత్తగూడెం ఏరియాలోని పివికె 5 ఇంక్లైన్, వికె కోల్ మైన్స్‌తో పాటు ఆర్.సి. హెచ్.పి, ఏరియా వర్క్‌షాప్, ఎస్.ఎన్.పి.సి, ఏరియా స్టోర్స్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, జీవీటీసీ, సివిల్ డిపార్ట్‌మెంట్, డిస్పెన్సరీల నుండి డి.ఎల్.ఆర్ కార్మికులు, మహిళా నాయకులు విధి నిర్వహణ పక్కనబెట్టి ధర్నాలో పాలుపంచుకున్నారు.

**లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి .. - సింగరేణిని కాపాడుకోవాలి**

ఈ సందర్భంగా జాతీయ సంఘాల నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వేలం పాటలతో పనిలేకుండా పాత పద్ధతిలోనే సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించాలని, ముఖ్యంగా సత్తుపల్లి-3, కోయగూడెం ఓసి-3 బ్లాక్‌లను పూర్తిస్థాయిలో సింగరేణి వశం చేయాలని స్పష్టం చేశారు. వేజ్ బోర్డును నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, జెండా ఏదైనా కార్మిక సంక్షేమమే ఎజెండాగా ఐక్యపోరాటాల ద్వారానే 12వ వేతన బోర్డును సాధించుకోగలమని పిలుపునిచ్చారు.

**జి.ఎం.కు వినతిపత్రం సమర్పణ**

ధర్నా అనంతరం జేఏసీ నాయకులు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్. వెంకటరమణను కలిసి తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన నాయకులు బుటిక రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, ఎం. కొమరయ్య, పోశం శ్రీనివాస్, భీముడు, విప్లవ కుమార్, జీడుల రాజేశ్వరరావు, గోపు కుమార్ స్వామి, మహిళా నాయకులు వెంకట దుర్గా, అశ్విని, వాసంతిక, అనుష, ఉమా స్పందన, రమణలతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొని ధర్నాను దిగ్విజయం చేశారు. కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, బుటిక రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య ఎం కొమరయ్య, పోశం శ్రీనివాస్, భీముడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు , ఉద్యోగులు, డి.ఎల్.ఆర్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ప్రజా వ్యతిరేక విధానాలకు

## నిరసనగా భారీ ర్యాలీ



**కల్వకుర్తి ఆగస్టు 10 (నినాదం)** ఆగస్టు 10న జైలు భరో కార్యక్రమం సందర్భంగా సి ఐ టి యూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కల్వకుర్తి మండల కేంద్రంలో శివాజీ చౌక్ నుంచి మహబూబ్ నగర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. మోడీ ప్రజావ్యతిరేక విధానాలకు నినాదాలు భారీ ఎత్తున చేయడం జరిగింది. అనంతరం మహబూబ్ నగర్ చౌరస్తాలో భారీ ఎత్తున రాస్తారోక చేయడం జరిగింది. అరగంటపాటు ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికుల హక్కులని కలరాయడానికి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి అలాగే విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతంగా అమలు చేయాలి. నూతన విద్యుత్ సవరణ బిల్లును ఉపహరించుకోవాలి. రైతులకు నష్టం కలిగించే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి స్వామినాథన్ సిఫార్సును అమలు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సి ఐ టి యూ జిల్లా నాయకులు శివరాం, బాలయ్య భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింత ఆంజనేయులు, ఉపాధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి జిల్లా నాయకులు మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి బాలస్వామి, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు శోభావతి, మహేష్, రాజు, స్వప్న, అలివేలు, తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ ఏపీ మల్లయ్య , బ్రహ్మం , ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా

### పాల్గొన్న చుంచుపల్లి సీపీఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి



**కొత్తగూడెం, ఆగస్టు 10(నినాదం)** కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చుంచుపల్లి సీపీఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట జైల్‌భరో నిరసన, ధర్నా నిర్వహించారు. కొత్త కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక హక్కులను కాపాడాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, నిత్యావసర ధరలను నియంత్రించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని వ్యతి రేకించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూక్య జనార్ధన్, బాబు, వేణు, సత్తు రామకృష్ణ, సీపీఐ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

### త్రివర్ణ పతాకాల పంపిణీ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 10 (నినాదం) :** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వ ర్యంలో సోమవారం నగరంలోని బస్టాండ్ వద్ద త్రివర్ణ పతకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తితో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి సంవత్స రం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. కేవలం స్వాతంత్ర దినోత్సవం ఒక్కరోజు జెండా ఎగురవేయడమే కాకుండా ఇంటిపై నిత్యం రెపరెపలాడాల న్నారు. అలాగే ఈ నెల 14న జరిగే తిరంగా ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, పోతన్ కర్ లక్ష్మీ నారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# రాహుల్ సభను సక్సెస్ చేసినందుకే నాపై
# పీడీ యాక్టు పెట్టాలని హరీష్ రావు రాజకీయ కుట్ర

**2017 సంగారెడ్డిలో రాహుల్ గాంధీ సభ సక్సెస్.. పొలిటికల్ టార్గెట్ జగ్గారెడ్డి " అనే కోణంలో పోలీసులతో నాపై, నా బంధువులపై విచారణ**

**పీడీ యాక్ట్ తో నన్ను ఏడాది పాటు జైలుకు పంపాలని ప్లాన్ చేశారు.. రివెంజ్ పాలిటిక్స్ కు నేను దూరంగా ఉంటాను.. రియల్ పాలిటిక్స్ చేస్తా: జగ్గారెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 10 (నినాదం):-** 2017 లో సంగారెడ్డి లో రాహుల్ గాంధీ సభ విజయవంతం కావడంతో రాజకీయంగా తనను దెబ్బతీసేందుకు హరీష్ రావు కుట్రలు చేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ బీఎల్ఏల సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలు పంపించారని జగ్గారెడ్డి తెలిపారు. అనంతరం ఆ కాలేజీని అప్పటి మంత్రి హరీష్‌రావు సిద్దిపేటకు తరలించారని ఆరోపించారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ కోసం తాను మూడేళ్లపాటు పోరాటం చేశానని, ఆ ఉద్యమాన్ని అడ్డుకునేందుకు తనపై పోలీసులతో కేసులు పెట్టించే ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. 2017లో సంగారెడ్డిలో రాహుల్‌గాంధీ సభ నిర్వహించాలని అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమారరెడ్డి తనను కోరారని తెలిపారు. కాంగ్రెస్ నుంచి వలసలను అడ్డుకునేందుకు భారీ సభ నిర్వహించాలని నిర్ణయించి, సుమారు మూడు లక్షల మందితో సభను నిర్వహించామని చెప్పారు. ఇందుకోసం రూ.6.5 కోట్ల అప్పు తీసుకున్నామని, సభ విజయవంతం కావడంతో తనపై రాజకీయ కక్ష మొదలైందని జగ్గారెడ్డి ఆరోపించారు. తనపై అక్రమాస్తులు, భూ వ్యవహారాలకు సంబంధించిన ఆరోపణలపై అప్పటి సిటీ పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి తో పాటు విజిలెన్స్ విభాగానికి చెందిన ఒక ఐపీఎస్, నలుగురు డీఎస్పీ లు విచారణ జరిపారని, అయితే తన వద్ద అక్రమ ఆస్తులు లేవని విచారణలో తేలిందని చెప్పారు. పటాన్‌చెరులో భూ వ్యవహారాలపై కూడా విచారణ జరిపించారని, ఆ ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయని పేర్కొన్నారు. తనపై 40 పిటిషన్లు వేయించి పీడీ యాక్ట్ కింద జైలుకు పంపాలని ప్రయత్నాలు జరిగాయని జగ్గారెడ్డి ఆరోపించారు. తనకు అప్పులు ఇచ్చిన వారితో ఫిర్యాదులు చేయించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని చెప్పారు. అయితే వారు ఫిర్యాదు చేసేందుకు నిరాకరించడం తో ఆ ప్రయత్నం విఫలమైందన్నారు. తనపై ఎలాగైనా పీడీ యాక్ట్ పెట్టాలని అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ వద్ద సమావేశం నిర్వహించారని, పోలీసులు కూడా తనపై కేసులు పెట్టడం సాధ్యం కాదని చెప్పడంతో చివరకు పాస్‌పోర్ట్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని పేర్కొన్నారు.



"నేను ఎన్ని కష్టాలు పడ్డానో నాకు మాత్రమే తెలుసు. రివెంజ్ పాలిటిక్స్ నేను చేయను. ఇప్పటికీ హరీష్‌రావును నేను నిందించడం లేదు. ఆయన తన వ్యూహంలో భాగంగా పని చేశారు" అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. తనపై జరిగిన పరిణామాల గురించి రాహుల్‌గాంధీ కి పూర్తిగా తెలియకపోవచ్చని, అయితే సంగారెడ్డి ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలను చెబుతున్నానని జగ్గారెడ్డి అన్నారు.



# రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలి

**రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతోనే వరుణ యాగం:**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 10 (నినాదం):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన వరుణ యాగంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. సోమవారం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు, హోమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి పాల్గొని రాష్ట్రంపై వరుణదేవుని అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రైతాంగం సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, ప్రతి ఎకరానికి సాగునీరు అందాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంట దిగుబడులు పెరగాలని, రైతుల ముఖాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు .



# భద్రకాళి ఆలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి

**హనుమకొండ, ఆగస్టు 10, (నినాదం):** వరంగల్ మహానగరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానమును సోమవారం సాయంత్రం తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి వెంట వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎం.ఎల్.సి బస్వరాజు సారయ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా. సత్యశారదా దేవి, చాహత్ బాజ్పాయ్ తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ ఈ.ఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు ఘనస్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్‌లో రక్తమోడిన రాత్రి!

**విద్యార్థుల మధ్య వివాదం.. ఇరువర్గాల దాడులు**

**ప్రగతి స్టేడియంలో రణరంగం... 'ఆపరేషన్ చబుత్రా' ఎక్కడ?**

**మంచిర్యాల, ఆగస్టు 10 (నినాదం):** శ్రీరాంపూర్‌లో సోమవారం రాత్రి చోటుచేసుకున్న ఘర్షణ ఒక్కసారిగా ఆ ప్రాంతాన్ని ఉలిక్కిపడేలా చేసింది. సాధారణంగా క్రీడాకారులు, యువతతో సందడిగా కనిపించే ప్రగతి స్టేడియం.. రాత్రి వేళ ఒక్కసారిగా ఘర్షణకు వేదికగా మారింది. ఇరువర్గాల మధ్య తలెత్తిన వివాదం తీవ్ర రూపం దాల్చడంతో కర్రలు, రాళ్లు చేతబట్టి ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా.. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు.



**ఏం జరిగింది?...**

సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో ప్రగతి స్టేడియం పరిసరాల్లో ఇరువర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. మాటామాటా పెరగడంతో పరిస్థితి అదుపుతప్పి ఘర్షణకు దారితీసింది. ఇద్దరూ వ్యక్తులపై దాడి జరిగింది.

ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో వ్యక్తులు దాడికి దిగడంతో అక్కడున్న వారు భయాందోళనకు గురైనట్లు తెలుస్తోంది. ఏమి జరుగుతుందో అర్థం కాక పలువురు అక్కడి నుంచి పరుగులు తీశారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించడంతో ఘటన తీవ్రత వెలుగులోకి వచ్చింది.

**ఒక్క ఘటన.. ఎన్నో ప్రశ్నలు.**

ఈ ఘటన కేవలం రెండు వర్గాల మధ్య జరిగిన గొడవగా మాత్రమే చూడాలా? లేక యువతలో పెరుగుతున్న దూకుడు, గుంపులుగా ఏర్పడి దాడులకు పాల్పడే సంస్కృతికి ఇది సంకేతమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో యువత గుంపులుగా చేరడం, చిన్నచిన్న వివాదాలు పెద్ద ఘర్షణలకు దారితీయడం, చివరకు ప్రాణాపాయ స్థాయికి చేరడం స్థానికుల్లో భయాన్ని కలిగిస్తోంది.

**ఆపరేషన్ చబుత్రా' ఎక్కడ?...**

యువతను రాత్రి వేళల్లో నియంత్రించడం, అనవసరంగా గుంపులుగా తిరుగుతూ వివాదాలకు కారణమయ్యే వారిపై నిఘా పెట్టడం వంటి చర్యల కోసం గతంలో పోలీసుల ఆధ్వర్యంలో 'ఆపరేషన్ చబుత్రా' వంటి కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే శ్రీరాంపూర్‌లో జరిగిన ఈ ఘటన నేపథ్యంలో అలాంటి నిఘా చర్యలు ఎంతవరకు అమలవుతున్నాయి? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. స్టేడియం వంటి బహిరంగ ప్రదేశాల్లో రాత్రి వేళల్లో పెద్ద సంఖ్యలో యువకులు గుమిగూడుతున్నా.. ముందస్తుగా సమాచారం పోలీసులకు అందడం లేదా? అందితే ఎందుకు అడ్డుకోలేకపోయారు? ఘర్షణ ప్రారంభమైన వెంటనే పోలీసులు స్పందించారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**తల్లిదండ్రుల గుండెల్లో భయం**

ఘటన జరిగిన ప్రాంతంలోని తల్లిదండ్రుల్లోనూ ఆందోళన నెలకొంది. పిల్లలు, యువకులు బయటకు వెళ్లిన తర్వాత క్షేమంగా ఇంటికి చేరుతారా లేదా అన్న భయం ఇటువంటి ఘటనలతో మరింత పెరుగుతోంది. చిన్న వయసులోనే గొడవలు, గుంపు సంస్కృతి, కర్రల దాడులకు దిగే పరిస్థితులు ఏర్పడితే భవిష్యత్తులో పరిణామాలు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**భయానికి ముగింపు ఎప్పుడు?...**

శ్రీరాంపూర్‌లో ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే కేవలం ఘటన జరిగిన తర్వాత కేసులు నమోదు చేయడం కాకుండా.. ఘటనలకు ముందే నిఘా, గస్తీ, యువత కదలికలపై పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రగతి స్టేడియం క్రీడలకు, ఆరోగ్యకరమైన వాతావరణానికి వేదిక కావాలి తప్ప.. ఘర్షణలకు, భయాందోళనలకు కేంద్రంగా మారకూడదని స్థానికులు కోరుతున్నారు.

ఒక వ్యక్తి ఆసుపత్రి పాలయ్యేంతగా జరిగిన ఈ ఘటన.. కేవలం ఒక రాత్రి గొడవగా ముగిసిపోకుండా శ్రీరాంపూర్‌లో శాంతిభద్రతలు, యువత కదలికలు, రాత్రివేళ పోలీసుల నిఘాపై సమగ్ర సమీక్షకు కారణం కావాల్సిన అవసరం ఉంది. దీనిపై శ్రీరాంపూర్ సిఐ అశోక్ ను వివరణ అడగగా... నస్పూర్ లోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థులు అయిన దినేష్, గుర్రం చెర్రీ ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మూడు రోజుల క్రితం నస్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. మళ్లీ సోమవారం సాయంత్రం ప్రతి స్టేడియం దగ్గర దినేష్, చెర్రీ ఇద్దరు కలుసుకున్నారు. చెర్రీ రాజేష్ , రాకేష్ ఇద్దరినీ పిలువగా, దినేష్ తండ్రి అయిన భరత్ పిలవగా అక్కడికి వచ్చారు. ఇద్దరి మధ్య గొడవ జరగగా భరత్ రాజేష్ , రాకేష్ లపై దాడి చేశారు. దీంతో ఇరువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొత్తం ఆరుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని లూటి చేస్తున్న
# కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై పోరాటాలు పెంచుదాం

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కుర్రపాటి రమేష్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (నినాదం)** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని లూటీ చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వంపై పోరాటాలు పెంచుదామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కుర్రపాటి రమేష్ తెలిపారు. సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ మార్కెట్ నుండి సాగర్ హోటల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కుర్రపాటి రమేష్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ అశోక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ లు మాట్లాడుతు కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో పోరాట యోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పోరాడాలి. క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.




కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు, కార్పొరేట్ అనుకూల విధానాలకు పాల్పడుతున్నారు. బిజెపి ప్రభుత్వం నయా ఉదార వాద సంస్కరణలను దుందుడుకుగా అమలు చేస్తున్నది. అందులో భాగంగానే లేబర్ కోడ్ల అమలుకు ఫైనల్ రూల్స్ నోటిఫై చేసింది. విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. సులభతర వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసింది. రోజువారి పని దినాన్ని 8 గంటల నుండి 12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. సమ్మె హక్కును కాలరాస్తూ ఆంక్షలు విధించారు. కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ను కష్టతరం చేశారు. ఉద్యోగ భద్రతను పాతర వేశారు. 300 మంది లోపు పనిచేసే కంపెనీలో కార్మికులను ఎప్పుడైనా నోటీసు లేకుండా తొలగించేందుకు "హైర్, అండ్ ఫైర్" విధానాన్ని తెచ్చారు. వేతనాల కోడ్లో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడారు. సామాజిక భద్రతా కోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యం-పని పరిస్థితుల కోడ్లతో భవన నిర్మాణం, హమాలీలు, ట్రాన్స్పోర్ట్, బీడీ తదితర అసంఘటితరంగ కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేశారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, ఐకెపి విఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఆరోగ్య శాఖలలో వివిధ స్కీంలో కోటిమంది వర్కర్లు పనిచేస్తున్నారు. వీరు ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే స్థితి లేదు. లేబర్ కోడ్స్ అమలైతే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు, కార్మికవర్గం కోల్పోతాము. 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకునే వరకు పోరాడుదామన్నారు. అమెరికా, బ్రిటన్, న్యూజిల్యాండ్లతో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నది. భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహించారు. జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాళా తీస్తున్నారు. గత డిసెంబర్లో పత్తిపై ఉన్న 11 శాతం సుంకం తగ్గించి 40 లక్షల బేళ్ల పత్తిని అదనంగా దిగుమతి చేసుకోవడంతో దేశంలో పత్తి ధరలు పడిపోయాయి. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూరాయి. భారతదేశంలో ఏటా 18 లక్షల కోట్ల వ్యవసాయోత్పత్తులు మార్కెట్కు వస్తుండగా, కనీస మద్దతు ధరలు అమలు జరగకపోవడం వల్ల రైతులు ఏటా రూ.4 లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాఠి ప్రకటించారు. వ్యవసాయోత్పత్తుల వ్యయంపై 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఉత్పత్తి ధరను తగ్గించి నిర్ణయించడం వల్ల గిట్టుబాటు ధర రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధరలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కీలుకాని లక్ష్మణ్, బి.ఎన్ సుదర్శన్, జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, జిల్లా కార్యదర్శి బి లింగస్వామి, ఎం శంకర్, రాథోడ్, సంతోష్, ఏ విజయ, దేవదానం, అంజయ్య, శ్రీనివాస్, చైతన్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీ ఫేస్-I లో ఘనంగా బోనాల సంబరాలు

**డప్పు సప్పులు పోతరాజుల విన్యాసాలు**

**జవహర్ నగర్, ఆగస్టు 10 ( నినాదం)** జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ డివిజన్-2 పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీ ఫేస్-1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆషాఢ మాస బోనాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కాలనీవాసులు అందరూ ఉత్సాహంగా పాలుపంచుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.ఈ వేడుకల్లో భాగంగా కాలనీ మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో, తలపై బోనాలతో డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.<ఈ వేడుకల్లో కాలనీ వ్యవస్థాపకుడు మంద లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు బుడిద వెంకటేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి





ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆషాఢ మాస బోనాలు మన తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే అత్యంత పవిత్రమైన పండుగని, ఇలాంటి వేడుకలు కాలనీవాసులందరిలో ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు: ఎం. లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ కుమ్మరి కృష్ణ, కోశాధికారి కత్తర్ల కిరణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్స్: మూకర రవి, రంగుల హరికృష్ణ,ఉపాధ్యక్షులు: రంగుల శంకర్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు: కోటగిరి.సంతోష్ కుమార్ కార్యదర్శులు: గరడ్ మహిపత్రావు దత్త, చిక్క రఘు, కెమ్మసరం నగేష్,సహాయ కార్యదర్శులు:కెమ్మసరం సుజాత, టి. సుజాత, సుమతి,గౌరవ సలహాదారులు: సిల్వేరి శ్రీకాంత్, కెమ్మసరం చంద్రయ్య, పండుగ సతీష్ యాదవ్,కార్యవర్గ సభ్యులు సి.హెచ్. బస్వరాజు, ఎం. వంశీ, వై. మహేందర్, చట్టు చిరంజీవి, తన్నీరు నాగరాజు, కుంచాల నవీన్ కుమార్, మిత్రా గౌతమ్, ఏ. నాగచారి, ఆర్. చిత్తారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన
# పూజిత ఎన్‌క్లేవ్ నూతన కార్యవర్గం





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (నినాదం)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ బండారి లేఔట్ డివిజన్‌లో ఉన్న పూజిత ఎన్క్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి, శాలువాతో సన్మానించారు. పూజిత ఎన్క్లేవ్ కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తరపున తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు విద్యాసాగర్‌తో పాటు కార్యవర్గ సభ్యులందరికీ శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేసి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పూజిత ఎన్క్లేవ్ మాజీ అధ్యక్షుడు శరత్, అమర్, బెనర్జీ, రాజు, నరేంద్ర, వెంకట్ రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్, శివారెడ్డి, శ్రీనివాసులు, రణధీర్, అరవింద్, యాదగిరి, ఏ.కె. రావు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ

**వేములపల్లి, ఆగస్టు 10 (నినాదం)** మండలంలోని సల్కునూరు గ్రామంలో మృతి చెందిన అంకెపాక తిరుపతయ్య కుటుంబసభ్యులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో సర్పంచ్ నారబోయిన సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు రేగట్టె రవీందర్ రెడ్డి, నాయకులు రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, జాన్ రెడ్డి, కోటేష్, బాబు, కిరణ్, వెంకన్న, సైదులు తదితరులు ఉన్నారు.

# కృష్ణా–గోదావరి జలయుద్ధం



## నీటి హక్కుల పోరాటమా? రాజకీయ సమరమా?

సంపాదకీయం

నీరు... ఒక చుక్క కాదు, ఒక రాష్ట్ర భవిష్యత్తు. నదులు కేవలం ప్రవహించే జలధారలు కావు... అవి కోట్లాది ప్రజల జీవనాధారాలు. కృష్ణా, గోదావరి నదులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రకృతి ప్రసాదించిన వరాలు. కానీ ఈ జలాల వినియోగం, పంపకం, ప్రాజెక్టుల నిర్మాణం అంశాలు తరచూ రాజకీయ వేడిని రాజేస్తున్నాయి.

రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటినా కృష్ణా–గోదావరి జలాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం రెండు తెలుగు రాష్ట్రాల రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. నీటి సమస్య కేవలం రాజకీయ అంశం కాదు... ఇది వ్యవసాయం, తాగునీరు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో ముడిపడిన జీవన సమస్య.

జలాలపై మళ్లీ మొదలైన రాజకీయ రగడ

తెలంగాణలో కృష్ణా, గోదావరి జలాల అంశం మరోసారి రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ జల ప్రయోజనాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ గురువు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. అయితే ఇవి రాజకీయ ఆరోపణలేనని, తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

అసలు సమస్య ఎక్కడ ఉంది?

కృష్ణా, గోదావరి జలాల పంపకం అనేది కొత్త సమస్య కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి కొనసాగుతున్న అంశం. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, ప్రాజెక్టుల నిర్వహణ, కొత్త ప్రాజెక్టుల అనుమతులు వంటి అంశాలపై విభేదాలు కొనసాగుతున్నాయి.

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు, జల వివాద పరిష్కార ప్రక్రియలు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

రాజకీయాలకు అతీతంగా రైతుల ప్రయోజనం ముఖ్యం

నీటి విషయంలో ప్రభుత్వాలను ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో సహజం. ప్రతిపక్షాల విమర్శలు ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తాయి. అదే సమయంలో ప్రభుత్వం కూడా ప్రజలకు వాస్తవ పరిస్థితులను పారదర్శకంగా వివరించాల్సిన బాధ్యత ఉంది.

ఎవరి రాజకీయ విజయాల కోసం కాదు... రైతు పొలాల్లో పచ్చదనం కోసం నీరు కావాలి. ఒక ప్రాజెక్టు ద్వారా వచ్చే నీరు వేలాది కుటుంబాలకు జీవనాధారం అవుతుంది. సాగునీరు అందితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.

చర్చలే శాశ్వత పరిష్కారం

కృష్ణా, గోదావరి నదులు రాజకీయ సరిహద్దులను గుర్తించవు. అవి ప్రకృతి ప్రసాదించిన జీవనధారలు. జల హక్కుల పరిరక్షణ ప్రతి రాష్ట్ర బాధ్యతే అయినా, వివాదాలను రాజకీయ ఆయుధాలుగా మార్చడం వల్ల చివరకు నష్టపోయేది ప్రజలే.

రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర ఆరోపణలకే పరిమితం కాకుండా, నిపుణులతో చర్చలు జరిపి, చట్టబద్ధమైన పరిష్కారాల దిశగా ముందుకు సాగాలి.

నీటి విషయంలో అప్రమత్తత అవసరం... కానీ ఆవేశం కాదు. హక్కుల కోసం పోరాటం అవసరం... కానీ భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలి.

కృష్ణా, గోదావరి జలాలు రాజకీయ విజయాలకు కాదు...

కోట్లాది ప్రజల జీవనాధారా విజయాలకు మార్గం కావాలి.

**శ్రీశైలం దూడం, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9133947176**

## జార్ఖండ్ ఆందోళనపై దృష్టి సారించాలి !

పరీక్ష ఏదైనా లీకులు సర్వ సాధారణం అవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఏడాదంతా కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటోంది. కొందరు దగుల్బాజీలు కాసులకు కక్కుర్తి పడడంతో ఉజ్వల జీవితాన్ని విద్యార్థులు కోల్పోతున్నారు. మొన్నటి వరకు నీట్ గొడవ ముగిసిం దనుకుంటే.. ఇప్పుడు జార్ఖండ గొడవ మొద లయ్యింది. ఇక్కడ ఉన్నది ఇండియా కూటమి ప్రభుత్వమే. సిఎం హేమంత్ సోరేన్ ప్రభుత్వం కూడా ఇందుకు బాధ్యత వహించాలి. అలాగే రాహుల్ కూడా దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని అంటున్న రాహుల్ ముందు జార్ఖం డ్ వెళ్లి అక్కడి విద్యార్థులకు సమాధానం చెబితే బాగుండేది. పరీక్షలు ఏవైనా, ఎక్కడ లీకైనా పాలకులు బాధ్యత వహించాల్సిందే. కేంద్రంలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనీమా చేసిన తరవాత, పరీక్షల సంస్కరణలకు ఎన్‌డిఎ సర్కార్ నడుం బిగించింది. నందన్ నీలేకన్ నేతృత్వంలా నిపుణుల కమిటీని వేసింది. లీకేజ్ వీరులపై చర్యలు తీసుకునేలా చట్టం తెచ్చింది. పదికోట్ల వరకు జరిమానా, పదేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నారు. ఇప్పుడు దీనిని ఉపయోగించి జార్ఖండ్ దోషులపై తొలి చర్యకు ఉపక్రమించాలి. ఇందుకోసం రాహుల్ కూడా పట్టుబట్టాలి. కేవలం అమిత్ షా రాజీనామా చేయాలన్న రాజకీయ డిమాండ్‌తో పార్లమెంట్‌ను అడ్డుకుంటూ విలువైన ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. పార్లమెంట్ నడవకుండా చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రం చర్యలు తీసుకున్నందున, ఇక జార్ఖండ్‌పై రాహుల్ దృష్టిసారిస్తే మంచిది.మరోవైపు జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర సిఐడి నమోదు చేసిన కేసు ఆధారంగా గత వారం ఇది ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, హేమంత్ సోరెన్ నేతృత్వంలోని జార్ఖండ్ ప్రభుత్వం నియామకాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిఐడి, ఇడి దర్యాప్తులకు అంగీకరించింది. విద్యార్థులతో జరిగిన సమావేశం అనంతరం మంత్రి సుదివ్య కుమార్ సోను మాట్లాడుతూ.. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో దాదాపు 98 శాతం అంశాలను ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 2023, 2025 సంవత్సరాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ నియామక పరీక్షలతో పాటు 14వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. అయితే సర్వీస్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షను రద్దు చేయడం, అలాగే నియామక పరీక్షల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించలేదు. మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రకారం.. సిజిఎల్ పరీక్షను రద్దు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏకపక్షంగా అంగీకరించలేదని తెలిపారు. ఈ పరీక్ష హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిలో నిర్వహించబడినందున, ప్రభుత్వం స్వయంగా దానిని రద్దు చేయలేదని వివరించారు. అయితే ప్రభుత్వం తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించిందన్న వాదనను నిరసన చేస్తున్న విద్యార్థులు తిరస్కరించారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రతిపాదనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోమవారం 'విధానసభ ఘెరావ' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ ప్రధాన డిమాండ్ అయిన సిబిఐ దర్యాప్తును ప్రభుత్వం అంగీకరించలేదని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. తమ డిమాండ్ల లో 98 శాతం నెరవేర్చామని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని వారు ఆరోపించారు. 13 పరీక్షలను రద్దు చేయాలని తాము డిమాండ్ చేయగా, ప్రభుత్వం కేవలం మడు పరీక్షలను మాత్రమే రద్దు చేసిందని ఓ విద్యార్థి నాయకుడు పేర్కొన్నారు. అవకతవకలపై కేవలం సిఐడి దర్యాప్తుపైనే ఆధారపడటాన్ని కూడా విద్యార్థి నాయకులు విమర్శించారు. గతంలో సిఐడిపై పలు విషయాల్లో 'కప్పిపుచ్చే ప్రయత్నాలు' చేసిందనే ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. నియామక పరీక్షల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై నిజాలను వెలుగులోకి తీసుకురావడానికి, బాధ్యులను గుర్తించడానికి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ అవసరమని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి తమ డిమాండ్లను శాంతియుతంగా వివరించాలని విద్యార్థి నాయకులు సూచించారు.సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకల ఆరోపణలపై ఇడి రంగంలోకి దిగడంతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రభుత్వం ఇడి, సిఐడి దర్యాప్తులకు అంగీకరించగా, మరోవైపు విద్యార్థులు మాత్రం సిబిఐ వంటి స్వతంత్ర దర్యాప్తు కోరుతూ తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవకతవకు కారకులైన వారిని ఊచలు లెక్కబెట్టేలా చేయాలి. అప్పుడే వారికి న్యాయం జరుగతుంది. అలాగే ఇతరులకు తగిన గుణపాఠం కలిగేలా కొత్త చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలి.

## హర్‌ఘర్ తిరంగాలో ఉత్సాహంగా పాల్గొనాలి

### ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

న్యూఢిల్లీ: మన జాతీయ పతాకం దేశానికి గర్వకారణమని, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని అన్నారు. త్రివర్ణ పతాకం మనకు నిరంతర ప్రేరణ శక్తి అని పేర్కొన్నారు. ఏటా స్వాతంత్య దినోత్సవం నాడు కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని 2022 నుంచి ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈసారీ జాతీయ జెండాను ఎగురవేసి.. వికసిత భారత్‌కు మన ఉమ్మడి కట్టుబాటును చాటుదామని మోదీ కోరారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నవారు కనబరిచిన ధైర్యసాహసాలు భారతీయుల్లో ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ గుర్తుండిపోతాయని మోదీ కొనియాడారు. 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీ నేతృత్వంలో మొదలైన ఉద్యమం మన దేశ స్వాతంత్య పోరాటానికి నిర్ణయాత్మక ప్రేరణను ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇదిలావుంటే తమ రాష్ట్రంలో వందేమాతర గీతాన్ని పూర్తిగా పాడబోమని కేరళ ఆరోగ్యశాఖ మంత్రి కె.మురళీధరన్, కాంగ్రెస్ ఎంపీ రాజ్‌మోహన్ ఉన్నిథాన్ స్పష్టం చేశారు. గతంలో మాదిరిగానే గీతంలోని మొదటి రెండు చరణాలనే పాడతామని తెలిపారు.

## 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'

### ఇంటిపై జాతాయ జెండాను ఆవిష్కరించిన రామచంద్రారవు

హైదరాబాద్:

'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. సోమవారం తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం విడియాతో మాట్లాడుతూ..14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'ను నిర్వహిస్తున్నామని.. పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. రాబోయే ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్య సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాంచందర్ రావు అన్నారు. అందులో భాగంగానే ఈరోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొని యువతతో కలిసి తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని కోరారు. లాగే ఆగస్టు 14న హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర చాలా పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వెల్లడించారు. ఈ యాత్ర ఏ ఒక్క పార్టీకో, రాజకీయాలకో సంబంధించింది కాదని... భారతదేశ ఐక్యతను, శక్తిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, 'వికసిత భారత' సంకల్పంతో చేపడుతున్న యాత్ర అని చెప్పారు. హైదరాబాద్ ప్రజలందరూ కుల, మత, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, దేశం కోసం ఈ తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

## ఇక చలామణిలోకి రానున్న ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు



**భారత రిజర్వ్ బ్యాంక్ 2027-28 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. క్షేత్రస్థాయి పరీక్షలలో మొదటగా రు.10 మరియు రు.20 నోట్లను పరీక్షిస్తారు. వాటి మన్నిక మరియు వాతావరణ అనుకూలతను తనిఖీ చేయడానికి, ప్రతి డినామినేషన్‌కు చెందిన సుమారు ఒక బిలియన్ నోట్లను జారీ చేస్తారు. ప్రస్తుతం ఉన్న కాగితపు నోట్లకు అదనంగా పాలిమర్ నోట్లు కూడా చెలామణిలో ఉంటాయి. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ధృవీకరించినట్లుగా, 2028 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వీటిని ప్రవేశపెట్టనున్నారు. అధిక చలామణి మరియు తక్కువ కాలపరిమితి కారణంగా మొదట్లో క్షేత్రస్థాయి పరీక్ష కోసం ప్రతి డినామినేషన్‌లో ఒక బిలియన్ (100 కోట్లు) పది మరియు ఇరవై రూపాయల నోట్లు ప్రవేశపెట్టనున్నారు. అయితే, ప్రస్తుత కాగితపు నోట్లను మార్చడానికి లేదా ఉపసంహరించుకోవడానికి ఆర్‌బిఐ వద్ద ప్రస్తుతం ఎలాంటి ప్రణాళికలు లేవు. పాలిమర్ నోట్లు సాంప్రదాయ కాటన్ ఆధారిత కాగితపు నోట్ల కంటే గణనీయంగా ఎక్కువ కాలం మన్నుతాయి. అంతేకాదు, ఇవి మురికి, తేమ మరియు చిరిగిపోవడాన్ని చాలా సమర్థవంతంగా నిరోధిస్తాయి. పారదర్శక భద్రతాపరమైన చిహ్నాలు మరియు సంక్లిష్ట హోలోగ్రామ్‌ల వంటి నకలు చేయడానికి వీలు లేని కష్టమైన ప్రమాణాలతో వీటిని రూపొందిస్తారు.**

**ప్లాస్టిక్ కరెన్సీ చలామణిలో ఉన్న దేశాలు:**

ప్రపంచవ్యాప్తంగా సుమారు 60 దేశాలు ప్లాస్టిక్ (పాలీమర్) కరెన్సీ నోట్లను పూర్తిగా లేదా పాక్షికంగా ఉపయోగిస్తున్నాయి. వీటిలో ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), న్యూజిలాండ్, సింగపూర్, మలేషియా, వియత్నాం, రొమేనియా వంటి ప్రముఖ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల్లో ప్లాస్టిక్ నోట్లను విజయవంతంగా చలామణి చేస్తున్నాయి. వీటిలో కొన్ని దేశాలు ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకుని నిర్దిష్ట విలువ గల స్మారక కరెన్సీ నోట్లను జారీ చేశాయి. అయితే, ప్రపంచంలోనే మొట్టమొదటిసారి సాధారణ చలామణి కోసం, ఆస్ట్రేలియా పాలిమర్ కరెన్సీ నోట్లను జారీ చేసింది. దేశ ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఒక స్మారక ప్లాస్టిక్ 10 డాలర్ల నోటును జనవరి 27, 1988న విడుదల చేసింది. 1996 నాటికి ఆ దేశం పూర్తిగా ప్లాస్టిక్ నోట్లకు మారిపోయింది. కెనడా తన దేశంలోని అన్ని ప్రధాన కరెన్సీ నోట్లను పాలీమర్ పదార్థంతో ముద్రించి చలామణి చేస్తోంది. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పాత పేపర్ నోట్లను రద్దు చేసి వాటి స్థానంలో పౌండ్ నోట్లను పూర్తిగా ప్లాస్టిక్ రూపంలోకి మార్చివేసింది. న్యూజిలాండ్, సింగపూర్, మలేషియా, మెక్సికో, సౌదీ అరేబియా తదితర దేశాలు కూడా ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. 1999లో యూరప్‌లో మొదట ప్లాస్టిక్ నోటును జారీ చేసిన రొమేనియా, ఆ తరువాత 2003 నాటికి ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్‌ల తర్వాత పాలిమర్‌కు పూర్తిగా మారిన మూడవ దేశంగా అవతరించింది. బ్రూనై డాలర్ (2006), నైజీరియన్ నైరా (2007), పాపువా న్యూ గినియా కినా (2008), కెనడియన్ డాలర్ (2013), మాల్దీవియన్ రుఫియా (2017), మారిటానియన్ ఔగుయియా (2017), నికరాగ్వన్ కోర్డోబా (2017), వనాటు వటు (2017), ఈస్టర్న్ కరేబియన్ డాలర్ (2019), పౌండ్ స్టెర్లింగ్ (2021) మరియు బార్బేడియన్ డాలర్ (2022) పూర్తిగా పాలిమర్ నోట్లకు మారిన ఇతర కరెన్సీలలో ఉన్నాయి. నైజీరియా, కేప్ వెర్డే, చిలీ, గాంబియా, ట్రినిడాడ్ మరియు టొబాగో, వియత్నాం, మెక్సికో, తైవాన్, సింగపూర్, మలేషియా, బోట్స్వానా, సావో టోమే మరియు ప్రిన్సిపే, ఉత్తర మాసిడోనియా, రష్యా, సోలమన్ దీవులు, సమోవా, మొరాకో,



అల్బేనియా, శ్రీలంక, హాంగ్ కాంగ్, ఇజ్రాయెల్, చైనా, కువైట్, మొజాంబిక్, సౌదీ అరేబియా, ఐల్ ఆఫ్ మ్యాన్, గ్వాటెమాల, హైతీ, జమైకా, లిబియా, మారిషస్, కోస్టారికా, హోండురాస్, అంగోలా, నమీబియా, లెబనాన్, ఫిలిప్పీన్స్, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, థాయిలాండ్, తుర్క్‌మెనిస్తాన్, బెర్ముడా మరియు భూటాన్‌తో సహా అనేక దేశాలు మరియు ప్రాంతాలు పాలిమర్ కరెన్సీ నోట్లను స్మారక లేదా సాధారణ చలామణిలోకి ప్రవేశపెట్టాయి.

**పాలిమర్ నోట్లు, అనుకూలతలు మరియు ప్రతికూలతలు:**

పాలిమర్ నోట్లు బయాక్సియల్లీ ఓరియెంటెడ్ పాలీప్రొపైలిన్ (బిఒపిపి) వంటి కృత్రిమ పాలిమర్‌తో తయారు చేయబడిన కరెన్సీ నోట్లు. కాగితపు నోట్లలో లభించని అనేక భద్రతా అంశాలు (మెటామెరిక్ ఇంక్‌ల వినియోగంతో సహా) ఉండడం వీటి ప్రత్యేకత. కాగితపు నోట్ల కంటే పాలిమర్ నోట్లు చాలా ఎక్కువ కాలం మన్నుతాయి. కాగితపు నోట్లతో పోలిస్తే ఇవి పర్యావరణానుకూలమే కాకుండా, తయారీ మరియు నిర్వహణ ఖర్చులు కూడా తక్కువగా ఉంటాయి. పాలిమర్ కరెన్సీ నోట్లను సాంప్రదాయ కాటన్ పేపర్‌కు బదులుగా పలుచని, సులభంగా వంగే ప్లాస్టిక్ పదార్థంతో తయారు చేస్తారు. ఇవి అసాధారణమైన నీటి నిరోధకతను కలిగి ఉంటాయి. ఇవి కాగితపు నోట్ల కంటే రెండు నుండి నాలుగు రెట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. వీటిలో పారదర్శక భద్రతాపరమైన చిహ్నాలు మరియు సంక్లిష్ట హోలోగ్రామ్‌ల వంటి నకలు చేయడానికి వీలు లేని కష్టమైన ప్రమాణాలు పొందుపరచడానికి అవకాశం ఉంటుంది. అధిక కాలం పాటు మన్నిక గల ఈ నోట్లను ఎక్కువసార్లు పునఃముద్రించాల్సిన అవసరం లేకపోవడంతో ముద్రణా ఖర్చులే కాకుండా రవాణా మరియు చిరిగిన లేదా చలామణియోగ్యత కోల్పోయిన నోట్లను నాశనం చేసే ప్రక్రియ కోసం అయ్యే ఖర్చు ఆదా అవుతుంది. అయితే వీటిని మొదట్లో ముద్రించడానికి మాత్రం ఎక్కువ ఖర్చు అవుతుంది. నునుపైన, రంధ్రాలు లేని ఉపరితలాలు గల ఈ నోట్లపై తక్కువ బ్యాక్టీరియా చేరే అవకాశం ఉండడంతో అవి పరిశుభ్రంగా ఉంటాయి. అయితే, నాణేనికి ఒకవైపు బొమ్మ మరియు మరోవైపు బొరుసు ఉన్నట్లు పాలిమర్ నోట్ల వినియోగంలో అనుకూలతలు మరియు ప్రతికూలతలు ఉన్నాయి. ప్లాస్టిక్ నోట్ల తయారీకి ప్రామాణిక కాగితపు నోట్ల కంటే 30 నుండి 60 శాతం వరకు ఎక్కువ ఖర్చు అవుతుంది. బ్యాంకులు మరియు వ్యాపార సంస్థలు తమ ఎటిఎంలు, నగదు లెక్కింపు యంత్రాలు మరియు సార్టింగ్ వ్యవస్థలను పాలిమర్ నోట్లకు అనుగుణంగా సర్దుబాటు చేసుకోవాలి. సరికొత్త నోట్లు పొడిగా ఉన్నప్పుడు జారుడుగా లేదా తడిగా ఉన్నప్పుడు కొద్దిగా జిగురుగా అనిపించవచ్చు. అంతేకాదు, పాలిమర్ నోట్లను మడిస్తే, అవి శాశ్వతంగా ముడతలు పడవచ్చు. పాలిమర్ నోట్లు పెట్రోలియం ఆధారితమైనవి కావడంతో మొదట్లో ఇవి అధిక కార్బన్ ఉద్గారాలను విడుదల చేయడమే కాక వాటి జీవితకాలం ముగిసిన తర్వాత, పునర్వినియోగ (రీసైక్లింగ్) ప్రక్రియ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**1982 నుండి హైతీ, కోస్టా రికా మరియు ఐల్ ఆఫ్ మ్యాన్ దేశాలు ప్రయోగాత్మకంగా "డుపాంట్ టైవెక్" (DuPont Tyvek) పాలిమర్ నోట్లను జారీ చేశాయి. ఆధునిక పాలిమర్ నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఆస్ట్రేలియా, కామన్వెల్త్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (CSIRO) మరియు యూనివర్సిటీ ఆఫ్ మెల్బోర్న్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఇవి మొదట 1988లో ఆస్ట్రేలియాలో కరెన్సీగా జారీ చేయబడ్డాయి.**

**కాగితపు నోట్ల చరిత్ర:**

ప్రపంచంలో కాగితపు నగదు (పేపర్ కరెన్సీ) మొట్టమొదటగా 7వ శతాబ్దంలో చైనాలోని టాంగ్ రాజవంశం కాలంలో ప్రారంభమైంది. ఆ సమయంలో వ్యాపారులు వర్తకం కోసం బరువైన రాగి నాణేల దండలకు బదులుగా తేలికైన కాగితపు రసీదులను ఉపయోగించడం ప్రారంభించారు. ఆ తరువాత 11వ శతాబ్దంలో సాంగ్ రాజవంశం వాణిజ్య లావాదేవీలను సులభతరం చేయడానికి 'జియావోజీ' అనే పేరుతో ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా ప్రభుత్వం జారీ చేసిన కాగితపు నోట్లను ప్రవేశపెట్టింది. 13వ శతాబ్దం నాటికి మార్కో పోలో వంటి యాత్రికుల ద్వారా కాగితపు నగదు పద్ధతి ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, శతాబ్దాల తర్వాత ఐరోపా దేశాలు కాగితపు కరెన్సీని స్వీకరించడానికి ప్రేరణగా నిలిచింది.

1770లో బ్యాంక్ ఆఫ్ హిందూస్తాన్ మరియు జనరల్ బ్యాంక్ ఆఫ్ బెంగాల్ అండ్ బీహార్ వంటి యూరోపియన్లచే నిర్వహించబడే ప్రైవేట్ ఏజెన్సీ సంస్థలు, భారతదేశంలో మొట్టమొదటి సారి ప్రైవేట్ వచన-ఆధారిత (text based) కాగితపు డబ్బును జారీ చేశాయి. 18వ-19వ శతాబ్దం నాటికి బ్యాంక్ ఆఫ్ బెంగాల్ వంటి పాక్షిక-ప్రభుత్వ ప్రెసిడెన్సీ బ్యాంకులు తమ సొంత నోట్లను ముద్రించాయి. 1861లో బ్రిటిష్ పరిపాలనా సమయంలో అధికారిక పేపర్ కరెన్సీ చట్టాన్ని ఆమోదించింది. ఇది భారత ఉపఖండం అంతటా అధికారిక కాగితపు కరెన్సీని ముద్రించడానికి మరియు చలామణి చేయడానికి ప్రభుత్వానికి ఏకైక ఏకస్వామ్యాన్ని ఇచ్చింది. 1935లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఏర్పడిన తర్వాత భారతీయ బ్యాంక్ నోట్లను నియంత్రించడం మరియు జారీ చేయడంపై బ్రిటిష్ వలస ప్రభుత్వం పూర్తి నియంత్రణను చేపట్టింది.

డిజిటల్ లావాదేవీలు జోరందుకుంటున్న నేపథ్యంలో పాలిమర్ కరెన్సీ ప్రాముఖ్యత:

దేశవ్యాప్తంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యుపిఐ) వంటి డిజిటల్ చెల్లింపులు జోరుగా సాగుతున్నప్పటికీ, అసంఘటిత ఆర్థిక వ్యవస్థ మరియు గ్రామీణ వినియోగం కారణంగా భౌతిక నగదుకు డిమాండ్ అధికంగానే ఉంది. తక్కువ విలువ గల నోట్లు త్వరగా పాడైపోతాయి కాబట్టి పాలిమర్ కరెన్సీకి ప్రాముఖ్యత ఉంది. ప్లాస్టిక్ నోట్లు ఎక్కువ కాలం మన్నుతాయి, నష్టాన్ని తట్టుకుంటాయి మరియు సెంట్రల్ బ్యాంకులు దీర్ఘకాలిక భర్తీ ఖర్చులను తగ్గిస్తాయి, రిటైల్ చెల్లింపులలో డిజిటల్ లావాదేవీలు అధిక వాటాను కలిగి ఉన్నప్పటికీ, చలామణిలో ఉన్న మొత్తం నగదు పెరుగుతూనే ఉంది, దీనివల్ల రోజువారీ అవసరాలకు భౌతిక కరెన్సీ అత్యవసరంగా మారింది. పది మరియు ఇరవై లాంటి చిన్న నోట్లు తరచూ చేతులు మారడం వలన త్వరగా పాడైపోతాయి. కాగితపు నోట్ల స్థానంలో పాలిమర్ నోట్లు చెమట, నీరు మరియు మురికిని సమర్థవంతంగా తట్టుకుంటాయి. ప్లాస్టిక్ నోట్ల తయారీకి ప్రారంభంలో ఎక్కువ ఖర్చయినప్పటికీ, వాటి అధిక జీవిత కాలం, తరచుగా చేసే పునర్ముద్రణ మరియు నాశనం చేసే ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది.

**యేచన్ చంద్ర శేఖర్**
**మాజీ రాష్ట్ర కార్యదర్శి**
**ది భారత్ స్కౌట్స్ & గైడ్స్, తెలంగాణ**

## (సర్)ప్రజాస్వామ్యానికి బలమా...? లేక వివాదాలకు వేదికా?




ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరే మూలస్తంభం. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు. అలాంటి హక్కు సక్రమంగా వినియోగించాలంటే ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటరు జాబితా ఉండటం అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కనిపిస్తున్నప్పటికీ, కొన్ని చోట్ల వివాదాలకు కూడా దారితీస్తోంది.

ఓటరు జాబితాలో మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల నమోదైన ఓట్లు వంటి లోపాలను సరిదిద్దడం అవసరమే. ఇది ఎన్నికల పారదర్శకతను పెంచుతుంది. నకిలీ ఓట్లు తగ్గితే ప్రజల నిజమైన తీర్పుకు మరింత విలువ లభిస్తుంది. ఎన్నికల ఫలితాలపై విశ్వాసం కూడా బలపడుతుంది.

ఈ ప్రక్రియ అమలులో కొన్ని సందేహాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నిజమైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగిపోతాయేమోనన్న భయం కొందరిలో ఉంది. రాజకీయ పార్టీలు కూడా ఈ ప్రక్రియపై తమ తమ అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. అందుకే ఎన్నికల అధికారులు ప్రతి దశలో పారదర్శకత పాటించడంతో పాటు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రజలు కూడా తమ బాధ్యతను గుర్తించాలి. ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించడం, తప్పులు ఉంటే నిర్ణీత గడువులో సవరణలకు దరఖాస్తు చేయడం ప్రతి ఓటరి బాధ్యత. ఓటు హక్కు కేవలం ఎన్నికల రోజు ఓటు వేయడమే కాదు; ఓటరు జాబితాలో సరైన నమోదు కూడా అంతే ముఖ్యమైనది.

ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీలు, అధికారులు, ప్రజలు పరస్పర సహకారంతో ఈ ప్రక్రియను విజయవంతం చేస్తేనే ప్రజాస్వామ్యానికి నిజమైన బలం చేకూరుతుంది.

అనుమానాలు, ఆరోపణలు, రాజకీయ విమర్శలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం, అనర్హులను జాబితా నుంచి తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణమైన చర్య. అంతిమంగా చెప్పాలంటే, ఎస్ఐఆర్ ప్రక్రియ వివాదాలకు వేదిక కాకూడదు. ప్రజాస్వామ్య విశ్వసనీయతను మరింత బలోపేతం చేసే అవకాశంగా మారాలి. ప్రజల విశ్వాసమే ఎన్నికల వ్యవస్థకు అసలైన బలం. ఆ విశ్వాసాన్ని కాపాడటమే ఎన్నికల సంఘం, రాజకీయ పక్షాలు, పౌర సమాజం అందరి ఉమ్మడి బాధ్యత.

**ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9440287170**



# రైస్ బ్రాన్ ఆయిల్

## శిరోజాలకు ఎంతో మేలు

చర్మం, జుట్టు సంరక్షణ కోసం సహజ నూనెలను ఉపయోగించడం ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యం పొందింది. చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా, తేమగా ఉంచడంలో కొన్ని సహజ నూనెలు ఉపయోగపడతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వంటల్లో, సలాడ్ డ్రెస్సింగ్‌గా ఉపయోగించే రైస్ బ్రాన్ ఆయిల్ కూడా చర్మం, జుట్టు సంరక్షణలో ఉపయోగపడే నూనెల్లో ఒకటిగా పేర్కొంటున్నారు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. బియ్యం గింజపై ఉండే బయటి పొరను రైస్ బ్రాన్ అంటారు. ఈ పొర నుంచి తీసే నూనెనే రైస్ బ్రాన్ ఆయిల్‌గా పిలుస్తారు. ఇందులో పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు, ఫ్లేవనాయిడ్లు వంటి పదార్థాలు ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

**తలకు మృదువుగా మసాజ్ చేస్తే..**

రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉండటంతో జుట్టుకు పోషణ అందించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా చిట్లిపోయే లేదా గజిబిజిగా ఉండే జుట్టుకు ఈ నూనె ఉపయోగపడుతుంది. జుట్టు కడగడానికి ముందు రైస్ బ్రాన్ ఆయిల్‌తో తలకు మృదువుగా మసాజ్ చేయడం వల్ల హెయిర్ ఫోలికల్స్ ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి. ఎండలోని అల్ట్రావయొలెట్ కిరణాల వల్ల చర్మం దెబ్బతినే అవకాశం ఉంటుంది. రైస్ బ్రాన్ ఆయిల్‌ను చర్మంపై మృదువుగా మసాజ్ చేయడం వల్ల సూర్యకిరణాలు, కాలుష్యం వల్ల కలిగే ప్రభావాలను కొంతవరకు తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే దీన్ని సహజమైన సన్‌స్క్రీన్‌గా ఉపయోగించవచ్చు. సూర్యరశ్మి నుంచి రక్షణ కోసం ప్రత్యేక సన్‌స్క్రీన్‌కు ఇది ప్రత్యామ్నాయం అని మాత్రం భావించకూడదు.

**మేకప్‌ను తీసేందుకు..**

రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఉండే సహజ యాంటీ ఆక్సిడెంట్లు మేకప్‌ను తొలగించడంలో కూడా సహాయపడతాయి. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మంలోని పొరల్లోకి చొచ్చుకుపోయే లక్షణాన్ని కలిగి ఉండటంతో, మేకప్ తొలగించిన తర్వాత చర్మం మృదువుగా, తేమగా ఉండేందుకు ఉపయోగపడుతుంది. ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి పోషణను అందించడంతోపాటు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. అలాగే జుట్టు త్వరగా తెల్లబడే ప్రక్రియను ఆలస్యం చేయడంలోనూ రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగపడుతుంది. గోరువెచ్చని రైస్ బ్రాన్ ఆయిల్‌తో వారానికి రెండుసార్లు జుట్టుకు మసాజ్ చేయడం, షాంపూలో రెండు మూడు చుక్కల నూనె కలపడం వల్ల ప్రయోజనం పొందవచ్చు.

**కళ్ల సమస్యలకు..**

కళ్ల కింద నల్లని వలయాలు, ఉబ్బినట్లు కనిపించే కళ్ల సమస్యతో బాధపడేవారికి కూడా రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగపడుతుంది. కళ్ల చుట్టూ రక్త ప్రసరణను మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. నూనెలో అధికంగా ఉండే స్టెరాల్స్ కళ్ల కింద చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో, డార్క్ సర్కిల్స్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అయితే చర్మం లేదా జుట్టుపై ఏదైనా సహజ నూనెను ఉపయోగించే ముందు, ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు, చిన్న ప్రాంతంలో పరీక్షించి చూడటం మంచిది. ఏదైనా అలర్జీ లేదా చర్మ సమస్య కనిపిస్తే ఉపయోగించడం ఆపి నిపుణులను సంప్రదించడం అవసరం.

# ఘనంగా సబ్జిమండి వార్షిక బోనాల మహోత్సవం

**హైదరాబాద్ బ్యూరో, ఆగష్టు 10 (నినాదం) :** కార్వాన్ నియోజకవర్గంలోని 14 బస్తీల ప్రజలు ఏకమై నల్లపోచమ్మ, మాత మహంకాళి దేవి అమ్మవార్లకు సామూహికంగా బోనాలు సమర్పించారు. ఆషాఢ మాసం చివరి ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా సబ్జిమండిలోని నల్లపోచమ్మ మహంకాళి దేవి ఉమ్మడి ఆలయాల ఆధ్వర్యంలో 104వ వార్షిక బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఉత్సవ కమిటీ అధ్యక్షులు కట్ట లింగం ఆధ్వర్యంలో మహంకాళి ఆలయం నుంచి మహిళలు సామూహికంగా బోనాలతో బయలుదేరి నటరాజ్‌నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాన్ని ప్రత్యేకంగా అలంకరించి, జానపద కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుల మోతల నడుమ ఊరేగింపు





నిర్వహించారు. మహిళలు, చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పరిసర ప్రాంతం భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి, బండి సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కౌసర్ మొయినుద్దీన్ పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లె రాంకుమార్, కోశాధికారి చింత శ్రీకాంత్, సలహాదారులు కట్ట రాజయ్య, గూడబోయిన శివరత్నం, జలగరి వేణు, కట్ట శివరాజ్, బుర్ర వేణుకుమార్ తదితరులతో పాటు పూజ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 40 ఏండ్లకు పైబడిన వారికి

# ఈ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

**వయస్సు 40 ఏండ్లకు పైబడిన వారు తప్పనిసరిగా కొన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. నలభై ఏళ్ల తర్వాత శరీరంలో చాలా మార్పులు వస్తాయి. అందుకే ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. దీనివల్ల కొన్ని రకాల అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స పొందే అవకాశం ఉంటుంది. దాంతో ఆరోగ్యంగా జీవించగలుగుతాం. అయితే 40 ఏళ్ల తర్వాత తప్పనిసరిగా చేయించుకోవాల్సిన ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం..**



**బ్లడ్ షుగర్ టెస్ట్**

ఒకప్పుడు వయస్సు పైబడిన వారు మాత్రమే మధుమేహం బారినపడే వారు. ఇప్పటి ఆహారపు అలవాట్లు, ఉరుకులు పరుగుల జీవనశైలితో చిన్న వయస్సులోనే మధుమేహం బారిన పడుతున్నారు. అందుకే కనీసం 40 ఏళ్లు దాటిన తర్వాతనైనా ప్రతి ఒక్కరూ బ్లడ్ షుగర్ పరీక్షలు చేయించుకోవడం మంచిది.

**కొలెస్ట్రాల్ టెస్ట్**

ఒకప్పటితో పోల్చిచూస్తే ఇప్పటి ఆహారపు అలవాట్లలో చాలా తేడాలు వచ్చాయి. జనం ఇన్‌స్టంట్ ఫుడ్స్‌కు బాగా అలవాటుపడ్డారు. దాంతో చిన్న వయస్సులోనే ఊబకాయం వస్తున్నది. రక్తంలో కొవ్వు శాతం పెరుగుతోంది. ఇది గుండె జబ్బులకు దారితీస్తుంది. అందుకే 40 ఏండ్లు దాటిన వారు కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

**బీపీ టెస్ట్**

ప్రస్తుతం జీవనశైలి పూర్తిగా ఒత్తిళ్లతో కూడుకుని ఉన్నది. మనిషులు సంపాదన వేటలో పడి మానసిక ఒత్తిళ్లలో చిక్కుకుంటున్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి నిద్రించే వరకు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. సరైన విశ్రాంతి లేక బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులబారిన పడుతున్నారు. కొందరు ఆహారపు అలవాట్ల కారణంగా ఈ వ్యాధులు తెచ్చుకుంటున్నారు. కాబట్టి 40 ఏండ్ల తరచూ బీపీ పరీక్షలు చేయించుకోవడం మంచిది.

**థైరాయిడ్ టెస్ట్**

బీపీ, షుగర్ మాదిరిగానే థైరాయిడ్ కూడా జీవనశైలి వ్యాధి. ఈ థైరాయిడ్‌లో హైపర్ థైరాయిడిజం, హైపో థైరాయిడిజం అని రెండు రకాలు ఉంటాయి. థైరాయిడ్ కారణంగా అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అందుకే 40 ఏండ్లు దాటగానే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవడం అవసరం.

**విటమిన్ లెవెల్స్ టెస్ట్**

మనం ఆరోగ్యంగా జీవించాలంటే శరీరానికి విటమిన్‌లు, ఖనిజాలు చాలా అవసరం. అయితే ఈ విటమిన్‌లు, ఖనిజాలు ఏదీ ఎంత మోతాదులో ఉండాలో అంతే ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం. లేదంటే అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే విటమిన్‌లు, మినరల్స్ సమపాళ్లలో అందేలా మన ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. అందుకోసం 40 ఏండ్ల పైబడిన వాళ్లు తరచూ విటమిన్ మోతాదులకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలి.

**గుండె పరీక్షలు**

షుగర్, బీపీ, హైకొలెస్ట్రాల్ లాంటి జీవనశైలి వ్యాధులు క్రమంగా గుండె జబ్బులకు దారితీస్తాయి. కొవ్వు కారణంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నరాల్లో బ్లాక్స్ రావడం, అదేవిధంగా గుండె కండరాలు బలహీనపడం లాంటి సమస్యలు గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే 40 ఏండ్లు దాటిన వాళ్లు గుండె పరీక్షలు చేయించుకోవడం కూడా చాలా ముఖ్యం.

**జాగ్రత్తలు**

పరీక్షలు చేయించుకోవడంతో ఏవైనా వ్యాధులు బయటపడితే చికిత్స తీసుకోవాలి. లేదంటే ఆ వ్యాధి మరింత ముదిరిపోయే ప్రమాదం ఉంది. అదేవిధంగా జబ్బులేమీ బయటపడలేవు కదా అని నిర్లక్ష్యంగా ఉంటే భవిష్యత్తులో జబ్బులబారిన పడే ప్రమాదం ఉంది. కాబట్టి అలాంటి ప్రమాదం రావద్దంటే జీవనశైలిలో తగిన మార్పులు చేసుకోవాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. రోజూ వాకింగ్ లేదా తేలికపాటి వ్యాయామం చేయాలి. తగినంత నిద్ర పోవాలి.





## ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి వల్ల చమురు ధరలు పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. పీఎస్‌యూ, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసీజీ, ఫార్మా స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా.. రియాల్టీ, ఫైనాన్స్ సర్వీసెస్, ఐటీ స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో మార్కెట్ సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాడాయి. సెన్సెక్స్ ఉదయం 78,501.59 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,499.17) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా సూచీ లాభనష్టాల్లో కదలాడింది. ఇంట్రాడేలో ఓ దశలో 78,676.98 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 78,298.92 పాయింట్ల వద్ద కనిష్ఠానికి పడిపోయింది. చివరికి సెన్సెక్స్ 43.27 పాయింట్లు లాభపడి 78,542.44 వద్ద ముగిసింది. నిఫ్టీ 13.15 పాయింట్లు పెరిగి 24,583.80 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.31 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో టైటాన్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్, టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎస్‌బీఐ, ఎటర్నల్, ఎన్‌టీపీసీ, ఐటీసీ, టీసీఎస్, టెక్ మహీంద్రా షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 84.33 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఔన్స్ బంగారం ధర 4,340.09 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## మస్క్ సంపాదన రోజుకు రూ.8300 కోట్లు



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్2025 జులై నుంచి 2026 జులై మధ్య రోజుకు రూ.8300కోట్లు సంపాదించినట్లు బెస్ట్ బ్రోకర్స్ అధ్యయనం వెల్లడించింది. ఈ కాలంలో ఆయన సంపద 320 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30లక్షల కోట్లు) మేర పెరిగింది. 2026 జూన్ 12వ తేదీన స్పేస్‌ఎక్స్ స్టాక్‌మార్కెట్‌లోకి అడుగు పెట్టినప్పుడు ఆ కంపెనీ అధిపతి మస్క్ ప్రపంచానికి తొలి ట్రిలియనీర్ (లక్ష కోట్ల డాలర్లు/సుమారు రూ.95 లక్షల కోట్లకు పైగా సంపద కలిగిన వ్యక్తి)గా అవతరించారు. అయితే గత నెలలో ఆ సంస్థ షేర్లు కుప్పకూలడంతో ఆయన ట్రిలియనీర్ స్థానాన్ని కోల్పోయారు. అయినప్పటికీ ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. గత సంవత్సరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీలో వేగవంతమైన వృద్ధి కనిపించింది. దీంతో మస్క్ సహా మైఖేల్ డెల్, లారీ పేజ్, సెర్గీ బ్రిన్ గియాన్‌కార్లో వంటి టెక్ పారిశ్రామికవేత్తల సంపద భారీగా పెరిగింది. మస్క్ తర్వాత సంపద వేగంగా పెరిగిన పారిశ్రామిక వేత్తల్లో డెల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈఓ మైఖేల్ డెల్ ఉన్నారు. 2025 జులై నుంచి 2026 జులై మధ్య ఆయన సంపద 107.6 బిలియన్ డాలర్ల మేర పెరిగింది.

# ఆంక్షలు కొనసాగుతున్నా రికార్డు స్థాయిలో రష్యన్ చమురు దిగుమతి

**భారత్‌లోకి రష్యా చమురు వరద పారుతోంది. పశ్చిమ దేశాల ఆంక్షలు కొనసాగుతున్నా డిస్కౌంట్ ధరకే లభిస్తున్న రష్యన్ క్రూడ్ పెద్దఎత్తున దిగుమతి అవుతోంది. ఈ ఏడాది వరుసగా రెండో నెలా జులైలో రికార్డు స్థాయిలో రష్యన్ చమురు దిగుమతి అయ్యింది. ఈ మేరకు సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ సంబంధిత డేటాను విడుదల చేసింది.**





దీని ప్రకారం.. జులైలో 5.5 బిలియన్ యూరోల విలువైన రష్యా క్రూడ్‌ను భారత్ దిగుమతి చేసుకుంది. జూన్‌తో పోలిస్తే పరిమాణ పరంగా 2.1 శాతం అధికం.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి రష్యన్ క్రూడ్‌పై భారత్ ఆధారపడడం గణనీయంగా పెరిగింది. 2021లో రష్యా నుంచి భారత్‌లోకి దిగుమతయ్యే చమురు రోజుకు లక్ష బ్యారెళ్ల కంటే తక్కువే. అంటే భారత్‌లోకి దిగుమతయ్యే మొత్తం ముడి చమురులో దీని వాటా 2.5 శాతం కంటే తక్కువే అన్నమాట. అలాంటిది ఉక్రెయిన్‌తో వార్ అనంతరం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2022 నాటికి ఈ సంఖ్య రోజుకు 7.40 లక్షల బ్యారెళ్లకు, 2023 నాటికి సుమారు 18 లక్షల బ్యారెళ్ల మిలియన్ బ్యారెళ్లకు చేరుకుంది. దీంతో అప్పట్లో భారత్ దిగుమతుల్లో రష్యా వాటా 39 శాతానికి చేరింది.

**రోజుకు రూ.8300కోట్లు.. మస్క్ సంపద పెరిగిందిలా..!**


ఈ ఏడాది జులైలోనూ భారతీయ రిఫైనరీలు రికార్డు స్థాయిలో క్రూడ్‌ను దిగుమతి చేసుకున్నాయి. సగటున రోజుకు 28 లక్షల బ్యారెళ్ల రష్యన్ క్రూడ్ దిగుమతి అయ్యింది. భారత్ మొత్తం దిగుమతుల్లో రష్యా చమురు వాటా 55.5 శాతానికి చేరింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా క్రూడ్ ఎగుమతుల్లో చైనా తర్వాత భారత్ రెండో అతిపెద్ద కొనుగోలుదారుగా అవతరించింది. జులై నెలలో జామ్‌నగర్, పారాదీప్ వంటి పెద్ద టెర్మినల్స్ కాకుండా.. హెచ్ఎంఎల్ ముంద్రా, వాడినార్ ఎస్ఎంపీఎల్ టెర్మినల్, ముంబయి టెర్మినల్స్‌లో దిగుమతులు పెరిగాయి. రష్యన్ క్రూడ్‌ను శుద్ధి చేస్తున్న భారతీయ రిఫైనరీలు.. ఆంక్షలు విధించిన దేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. జులైలో ఈయూ, ఆస్ట్రేలియా, అమెరికా దేశాలకు చమురు ఉత్పత్తుల రవాణా కొనసాగిందని సీఆర్ఈఏ పేర్కొంది.

## ఏఐని నమ్మి పెట్టుబడి పెడితే...

# భారీ నష్టమే

**గత కొన్నేండ్లుగా ఆర్థిక మార్గదర్శకాల కోసం ఏఐని వాడుతున్నవారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. బ్రిటన్‌లో దాదాపు 2.8 కోట్ల మంది గత ఏడాది తమ వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాల్లో ఏఐ సాధనాలను సలహాలు అడిగారని లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ చెప్తుండటం గమనార్హం. దీంతో ఏఐ ద్వారా వచ్చిన సలహా అన్నివేళలా పాటించడానికి వీల్లేంది కాదని నిపుణులు సూచిస్తున్నారు.**

కృత్రిమ మేధస్సు (ఏఐ) సేవలు అందరికీ అందుబాటులోకి వచ్చిన తర్వాత వాటి వినియోగం విస్తృతమైపోయింది. సందేహాల నివృత్తికి, సమాచార శోధనకు.. ఇలా అన్నింటికీ ఇప్పుడు ఏఐనే ఆధారమంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ఈ క్రమంలోనే ఆర్థికపరమైన వ్యవహారాల్లో సలహాల కోసం కూడా ఏఐపై ఆధారపడుతున్నారు. మీరు కూడా అంతేనా? అయితే జాగ్రత్త. ఏఐని అడిగి పెట్టుబడులు పెడితే ముప్పేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు మరి. ఏఐ అనేది ఓ సాధనం మాత్రమేనని గుర్తుచేస్తున్నారు. గత కొన్నేండ్లుగా ఆర్థిక మార్గదర్శకాల కోసం ఏఐని వాడుతున్నవారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. బ్రిటన్‌లో దాదాపు 2.8 కోట్ల మంది గత ఏడాది తమ వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాల్లో ఏఐ సాధనాలను సలహాలు అడిగారని లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ చెప్తుండటం గమనార్హం. దీంతో ఏఐ ద్వారా వచ్చిన సలహా అన్నివేళలా పాటించడానికి వీల్లేంది కాదని నిపుణులు సూచిస్తున్నారు. ఉదాహరణకు పన్నుల భారాన్ని తగ్గించుకోవడానికి నేను ఏం చేయాలి? అని చాట్‌బోట్‌ను ఓ యూజర్ అడిగినప్పుడు.. అది మొనాకోకు వెళ్లాలని సమాధానం ఇచ్చినట్టు చార్టెడ్



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సనల్ అండ్ డెవలప్‌మెంట్‌కు ఏఐ సలహాదారుడిగా ఉన్న డానిలో మెక్‌గ్రెగ్రీ వివరించారు. దీన్నిబట్టి ఏఐ సమాధానాల్లో ఉన్న అనుసరణీయత ఎంత? అన్నది బయటపడుతున్నదని అంటున్నారంతా. నిజానికి సాంకేతికంగా ఈ సమాధానం సరైనదే (అక్కడ పన్నులు తక్కువ) అయినప్పటికీ.. వాస్తవ పరిస్థితులకు మాత్రం విరుద్ధమన్నది ఎక్స్‌పర్ట్స్ మాట. ఇక రిటైల్ మదుపర్లలో 18-34 ఏండ్ల మధ్య ఉన్నవారు (36 శాతం) ఏఐపై ఆధారపడి తమ పెట్టుబడులపై ఎక్కువగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఫిడెలిటి ఇంటర్నేషనల్ అధ్యయనంలో తేలింది. ఆ తర్వాత 35-54 ఏండ్లవారు (29 శాతం) ఉన్నారన్నది. 55 ఏండ్లకుపైబడినవారిలో 5 శాతం మందే ఏఐపై ఆధాపడుతున్నారు.

**వాడుకోవచ్చు కానీ..**

నిపుణుల సలహాలు సులభంగా దొరుకనివారికి ఏఐ ఇచ్చే ఆర్థికపరమైన సమాచారమే కీలకంగా మారుతున్నది. అయితే తొందరపాటు నిర్ణయాలకు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని నిపుణులు హితవు పలుకుతున్నారు. ఏఐ కేవలం ఓ సాధనమేనని, విచక్షణ కలిగిన అధికారి కాదని అంటున్నారు. కాబట్టి మితిమీరిన ఏఐ వినియోగం వల్ల నష్టాలేనని ఏఐ ఎథిక్స్‌లో పలువురు స్పెషలిస్టులు చెప్తున్నారు. మార్కెట్ పరిస్థితులు, సందర్భాలనుబట్టి సలహాలు ఇవ్వడం ఏఐ ద్వారా సాధ్యం కాదని స్పష్టం చేస్తున్నారు. సేవింగ్స్ ఖాతాలో నగదు పెట్టుబడులకున్న అవకాశాలు, ఏయే సాధనాల్లో పెట్టుబడులు లాభదాయకం వంటి ప్రశ్నలకు మీ ఆదాయం, పన్నుల స్థితిగతులు, అవసరాలు తెలియకుండా వచ్చే సమాధానాలు.. మీ ఆర్థిక లక్ష్యాల సాధనకు సరితూగవని వివరిస్తున్నారు.

ఆర్థికపరమైన అంశాలను అనేకం ప్రభావితం చేస్తాయి. కనుక ఎప్పటికప్పుడు మారే మార్కెట్ పరిస్థితులనుబట్టి సరైన సలహాలు ఇవ్వగలిగేది ఆర్థిక నిపుణులు మాత్రమే. విషయాలను లోతుగా పరిశీలించడానికి, వాటిపై ఓ అవగాహనను ఏర్పర్చుకోవడానికి ఏఐ సాయం తీసుకున్నా.. దానిపైనే ఆధారపడి మాత్రం అంతిమ నిర్ణయాలు తీసుకోకపోవడమే ఉత్తమం. ఏఐ సాధనాల్లోని సమాధానాలు.. ముందుగానే ఫిక్స్ చేసినవి. తమకున్న సమాచారాన్నిబట్టి ఆయా రంగాల ఎక్స్‌పర్ట్స్ ద్వారా సేకరించినవి. అయితే అందరి సమస్యలు, పరిస్థితులు, ఆదాయ వనరులు, అవసరాలు, లక్ష్యాలు ఒకేలా ఉండవు. మార్కెట్ ట్రెండ్ కూడా అనుక్షణం మారుతూ ఉంటుంది. కాబట్టి మీ పరిస్థితులకు తగ్గ నిర్ణయాలు తీసుకోవాలన్నా, తగిన ప్రతిఫలాలు పొందాలన్నా నిపుణులను సంప్రదించాలి.

**జర భద్రం**

ఏఐ చాట్‌బోట్లతో సున్నితమైన ఆర్థిక సమాచారం పంచుకునే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏఐ సాధనాల్లోకి వెళ్లిన సమాచారం.. అక్కడే నిక్షిప్తమయ్యే వీలున్నదని, సాంకేతికంగా సదరు సాధనాలను భవిష్యత్తులో మరింత మెరుగుపర్చడానికి దాన్ని వినియోగించుకోవచ్చని చెప్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

- 15న సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ
- సభాస్థలి, హెలిపాడ్‌ను పరిశీలించిన జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 10 ( నినాదం ):** ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి కి రానున్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి లో అధికారికంగా ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను, అంబేద్కర్ స్టేడియంలోని బహిరంగ సభ స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి పరిశీలించారు. అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అరకొరగా మాత్రమే రేషన్ కార్డులు అందాయని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి 5 లక్షల మందికి నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందించబోతున్నామని తెలిపారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కు కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంగారెడ్డి గడ్డపై ఘన స్వాగతం పలుకుతామని జగ్గారెడ్డి తెలిపారు. సుమారు 50 వేల మంది జనసమీకరణతో ఈ బహిరంగ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.


## ఇంటెలిజెంట్ ఐఓటీ నెట్ వర్క్ ఆప్టిమైజేషన్‌పై పరిశోధనకు పీహెచ్.డీ.



**పటాన్చెరు, ఆగస్టు 10(నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి యన్నం భరత్ భూషణ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఐఓటీ నెట్ వర్కులలో ఉమ్మడి వనరుల కేటాయింపు, రద్దీ-అవగాహన రౌటింగ్ కోసం హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ వ్యూహాలు: మెటాహ్యూరిస్టిక్, క్వాంటం-ఆధారిత ఫ్రేమ్ వర్కులపై ఒక సమగ్ర అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. అపర్ణ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, భారీ-స్థాయి ఐఓటీ వాతావరణాలలో శక్తి సామర్థ్యం, వనరుల కేటాయింపు, కంజెషన్-అవేర్ రౌటింగ్, నెట్ వర్కు పనితీరును మెరుగుపరచడానికి వినూత్న హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ నమూనాలను అందిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, స్కేలబిలిటీని మెరుగుపరచడానికి, కమ్యూనికేషన్ ఆలస్యాన్ని తగ్గించడానికి, వనరుల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి, అధునాతన జీవ-ప్రేరిత మెటాహ్యూరిస్టిక్ అల్గారిథమ్, క్రాస్-లేయర్ ఆప్టిమైజేషన్, ఇంటెలిజెంట్ ఎడ్జ్-ఫాగ్-క్లౌడ్ కంప్యూటింగ్ ఫ్రేమ్ వర్కులను ఏకీకృతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న ఐఓటీ ప్రోటోకాల్ లతో పోలిస్తే, శక్తి సామర్థ్యం, లేటెన్సీ, త్రూపుట్, రూటింగ్ స్థిరత్వం, నెట్ వర్కు జీవితకాలంలో గణనీయమైన మెరుగుదల ఉందని సిమ్యులేషన్ ఫలితాలు నిరూపించాయన్నారు. ఈ పరిశోధన ఫలితాలకు స్మార్ట్ సిటీలు, ఆరోగ్య సంరక్షణ, పారిశ్రామిక ఐఓటీ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పర్యావరణ పర్యవేక్షణ, ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టములలో విస్తృతమైన అనువర్తనాలు ఉన్నాయని తెలిపారు. ఇవి తదుపరి తరం ఐఓటీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తపరిచారు. డాక్టర్ భరత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


### అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, ఆగస్టు 10(నినాదం):** ఆషాఢ మాసం బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో గల అమ్మవారి దేవాలయాలు, గ్రామ దేవతల ఆలయాలను పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు ఆకాంక్షించారు. ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల నిర్వాహకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. పండుగ సందర్భంగా కాలనీల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

### హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**వికారాబాద్, ఆగస్టు 10 (నినాదం ):** భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు రాష్ట్ర పార్టీ సూచనలతో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయా పట్టణాలల్లో, గ్రామాల్లో సోమవారం జాతీయ జెండాను ఎగురవేశారు. భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీజేపీ మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి రాబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇంటి సభ్యులందరితో కలిసి జాతీయ జెండా స్ఫూర్తిని పంచుకోవాలని సూచించారు. భారతదేశం ఎన్నో సంవత్సరాల పాటు విదేశీ పాలనలో అనేక కష్టాలను ఎదుర్కొందని, దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. వారి త్యాగాలు, దేశభక్తి, స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్యం మనకు ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగా లభించిందని, ఈ స్వేచ్ఛ విలువను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు. దేశభక్తి భావనను ప్రతి ఇంటికీ తీసుకు వెళ్ళేవిధంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. జాతీయ జెండా మన ఐక్యతకు, దేశభక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. రాబోయే స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి భావంతో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ లోని 18,19 వార్డుల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ రాష్ట్ర సంయుక్త కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, బీజేపీ పట్టణ ఉపాధ్యాక్షుడు జీ. అశోక్ముదిరాజ్, నాయకుడు కె శ్రీకాంత్, బూత్ ప్రెసిడెంట్ బీ. సంతోష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులపై కఠినచర్యలు
- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి లలితా దేవి



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 10 (నినాదం):** సంగారెడ్డి జిల్లా, పోతిరెడ్డిపల్లిలోని కే బి ఆర్ లైఫ్ కేర్ ఆసుపత్రి ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి , డా. దీప్తి మరియు డా. ఎ. ప్రవీణ్ కుమార్ లు సోమవారం తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఆసుపత్రి ల్యాబొరేటరీలో గడువు ముగిసిన లేబరటరీ కిట్స్ గుర్తించబడ్డాయి. గడువు ముగిసిన కిట్లను ఉపయోగించడం వల్ల పరీక్షా ఫలితాలపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో పాటు, రోగుల ఆరోగ్యానికి ముప్పు కలిగే అవకాశం ఉన్నందున, ల్యాబొరేటరీని తక్షణమే సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా, ఆసుపత్రిలోని స్కానింగ్/అల్ట్రాసౌండ్ విభాగానికి సంబంధించిన అనుమతి/రిజిస్ట్రేషన్ గడువు ఈ రోజుతో ముగుస్తున్నప్పటికీ, సంబంధిత అనుమతిని పునరుద్ధరించేందుకు అవసరమైన దరఖాస్తు సమర్పించలేదని తనిఖీలో గుర్తించారు. నిబంధనలకు అనుగుణంగా చెల్లుబాటు అయ్యే అనుమతి లేకుండా స్కానింగ్ సేవలు నిర్వహించకుండా ఉండేందుకు స్కానింగ్ రూమ్ను కూడా సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు, రోగుల భద్రతా నిబంధనలు మరియు చట్టపరమైన అనుమతులను పాటించాలని సూచించారు. గడువు ముగిసిన మందులు, ల్యాబొరేటరీ కిట్లు లేదా ఇతర వైద్య సామగ్రిని ఉపయోగించడం, అలాగే చెల్లుబాటు అయ్యే అనుమతులు లేకుండా వైద్య సేవలు నిర్వహించడం సహించబడదని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు తమ వద్ద ఉన్న లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు, అనుమతులు, ల్యాబొరేటరీ కిట్ల గడువు తేదీలు మరియు తప్పనిసరి రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించుకుని, అన్ని నిబంధనలను పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సూచించింది. నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జైలు భరో కార్యక్రమ ర్యాలీ అడ్డుకున్న పోలీసులు



**వికారాబాద్, ఆగస్టు 10(నినాదం ):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన జైలు భరో కార్యక్రమం వికారాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం వివిధ సంఘాలు సీఐటీయూ , ఏ ఐ కే ఎం ఎస్, ఏ ఐ కే ఎస్, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, మహిళా, విద్యార్థి, యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన రాస్తా రోకో కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన భారీ ప్రదర్శనలో తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ రాష్ట్రరైతు సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, సిఐటియు, డైఫ్ డి వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ, కే వి పి ఎస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ప ఐద్వా, మహిళా సంఘం, తదితర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, ఏఐకె ఎమ్ ఎస్ జిల్లా కార్యదర్శి మహేందర్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ లు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు అమలు చెయ్యాలన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను, విద్యుత్ సవరణ చట్టాన్నకి, ఉపాధి కూలీలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన రాంజీ బిల్లును రద్దు చేయాలని, అడవి హక్కుల చట్టాన్ని నీరుగారుస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని రైతులకు గిడ్డబాటుదారాలు కల్పించాలని వారు కోరారు. మార్కెట్ షెడ్లు ఏర్పాటు చేసి ఎం ఎస్ పి అమలు చేయాలని స్వదేశాన్ని వ్యవసాయాని వీడి విదేశీ వాణిజ్య ఒప్పందాశీ చేసుకోవడం వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని అందరిని ప్రభుత్వ ఉద్యోగా గుర్తించాలని, అందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కేంద్రస ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తున్నామన్నారు. రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయనిచో కార్మికులు రైతులు కూలీలు పోరాటాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం, ఏఐకేఎం, తెలంగాణ రైతు కూలీ సంఘం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు తేజా,గిరిజన సంఘం శ్రీనివాస్ మహిళా సంఘం, అనసూయ, లక్ష్మి, కె వి పి ఎస్ జిల్లా అధ్యకులు నవీన్, మల్లేష్ లక్ష్మమ్మ, జ్యోతి ఆశ రాములు రాజు, వినోద్, సురేష్, బాబా, ప్రవీణ్, జాఫర్, రాజు, వేణు గోపాల్, బుచ్చయ్య, రాజు. నాయకులు మున్సిపల్ తదితర రంగాల కార్మికులు నర్సింలు సతీష్, నర్సమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు. ర్యాలీ నిర్వహిస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని ర్యాలీని నిలిపి వేశారు.

## బీరంగూడ గుట్టపై ఘనంగా శత రుద్రాభిషేకం

ఆరుద్ర నక్షత్ర పూజల్లో పాల్గొన్న వందమంది వీరశైవ జంగమ అర్చకులు

భక్తిశ్రద్ధలతో కొనసాగిన ప్రత్యేక పూజలు



**అమీన్ పూర్, ఆగస్ట్ 10,(నినాదం ):** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబా సహిత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆరుద్ర నక్షత్ర పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 15వ ఆరుద్ర నక్షత్ర పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు వంద మంది వీరశైవ జంగమ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేదమూర్తులు శివ శ్రీ సాంబశివ శర్మ, మహంతయ్య స్వామి, అర్చక సంఘం అధ్యక్షుడు పురంతు వీరయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక సంఘం సభ్యులతో పాటు దేవాలయ ప్రధాన అర్చకుడు ప్రహ్లాద స్వామి, ఆలయ కార్యనిర్వహణ అధికారి దేవనాదం, ఆలయ కమిటీ సభ్యుడు సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఆరుద్ర నక్షత్ర పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

## వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరసన



**వికారాబాద్, ఆగస్టు 10(నినాదం ):** వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని తాండూర్, వికారాబాద్ రోడ్డుపై బైఠాయించి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నిరసన తెలిపారు. హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై దండయాత్ర చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం శ్రేణులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఆ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం తీవ్రంగా బాధాకరమని అన్నారు. ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్లను రూ. 6,000కు పెంచుతామని, వికలాంగులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, తెలంగాణలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని, రాష్ట్రంలో అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఇచ్చిన మాటలుగానే మిగిలిపోకూడదని, వికలాంగులు కూడా ఈ రాష్ట్రానికి సమాన హక్కులు కలిగిన పౌరులేనని అన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి పోతురా సుధీర్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నరసింహ ఈ నిరసన కార్యక్రమంలో సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పసుల చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. చుక్కయ్య, పరిగి డివిజన్ నాయకులు లక్ష్మయ్య, సంఘం నూతన నాయకులు బొంపల్లి ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, నారాయణ, జంగయ్య, యాదయ్య, జే. రాములు, మహిళా నాయకురాళ్లు లక్ష్మి, భాగ్యమ్మ, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మురడి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సర్ ప్రక్రియ

17న ఓటర్ల ముసాయిదా జాబితావిడుదల



**అల్వాల్, ఆగస్టు 10 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది ఇందులో భాగంగా చేపట్టిన ఇమ్యునరేషన్ పత్రాల సమర్పణ,వాటి డిటిలైజేషన్ ప్రక్రియ 10 ఆగస్టు గడువుతో ముగియనుంది. ఫారాలు సమర్పించని ఓటర్లకు ఇదే ఆఖరి అవకాశం అనిఅధికారులు స్పష్టం చేశారు. పత్రాలు సమర్పించని చోఓటరు జాబితా నుండి తొలగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈనెల 17న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల శివ, కృష్ణ గౌడ, లక్ష్మణ్ రావు, టీవీ భాస్కర్ రాజేందర్,సుదర్శన్ రెడ్డి, భబిత, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి



**పటాన్చెరు, ఆగస్ట్ 10,(నినాదం ):** పటాన్‌చెరులోని శ్రీరామ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో నిర్వహించిన బోనాల పండుగ వేడుకలు జరిగాయి. వేడుకల్లో భాగమైన తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాలనీవాసులకు, పటాన్చెరు ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తొట్టెల ఊరేగింపును నిర్వహించారు.

### ఓటర్ నమోదు ప్రతిఒక్కరి బాధ్యత

కౌన్సిలర్ దుర్గం మల్లికార్జున గౌడ్




**వికారాబాద్, ఆగస్టు 10(నినాదం ):** ఓటర్ నమోదు ప్రక్రియ ముగింపు సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ 31వ వార్డు కౌన్సిలర్ దుర్గం మల్లికార్జున గౌడ్ కోరారు. సోమవారం శివరాం నగర్‌లోని పార్క్ వద్ద బూత్ స్థాయి అధికారులు (బీ ఎల్ వో ) యాదమ్మ, సల్మా మరియు బిఎల్ఏలు శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ గుప్తాలతో కలిసి ఆయన ఓటర్ నమోదు ప్రతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరునూ నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఎవరూ రెండు ఓట్లు కలిగి ఉండకూడదని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఓలు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**అల్వాల్, ఆగస్టు 10( నినాదం):** ఆషాడ బోనాల ఉత్సవాలు భాగంగా ఆదివారం నవీన్ యాదవ ఆధ్వర్యంలో ఉప్పలమ్మ, నలపోచమ్మ దేవాలయంలో భక్తి శ్రద్ధలతో పూజల నిర్వహించారు,అమ్మవార్లకుతొట్టెల సమర్పించారు. నవీన్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆషాడ బోనాలు ఘనంగా నిర్వహించారు. పోతరాజుల డప్పు వాయిద్యాల మధ్య యువకుల కేరింతలు డాన్సులు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున గౌడ్, మాచర్ల శ్రీనివాస్, రాంసింగ్, రవికుమార్, వజ్రం నాగరాజ్, చంద్రమోహన్, నర్సింగ్ యాదవ్, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పలు దేవాలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**అల్వాల్, ఆగస్టు 10( నినాదం):** బోనాల పండుగను పురస్కరించుకుని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలోని పలు దేవాలయాలను సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భక్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేమూరి శ్రీధర్ గౌడ్, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

**వరి సాగుకు బదులుగా పప్పు దినుసులు, నూనెగింజలు, తృణధాన్యాలు సాగు చేయాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం):** ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసిన నేపథ్యంలో రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. ఈ మేరకు వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ పంట మార్పిడిని ప్రోత్సహించాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 3.44 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా, ఇప్పటివరకు 2.86 లక్షల ఎకరాల్లో పంటల సాగు ప్రారంభమైందని, ఇందులో 2.21 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాలు ఆశాజనకంగా లేకపోవడం, చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు పరిమితంగా ఉండటంతో మిగిలిన భూముల్లో వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పప్పు దినుసులు, నూనెగింజలు, తృణధాన్యాలతో పాటు మొక్కజొన్న సాగును ప్రోత్సహించాలని తెలిపారు. వీటికి మార్కెట్లో డిమాండ్, మంచి ధర లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. గత ఏడాది ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా మొక్కజొన్నను విజయవంతంగా కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రత్యామ్నాయ పంటలకు అనుకూలమైన వాతావరణం, విత్తనాల లభ్యత, నేల రకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామసభలు, రైతు వేదికల ద్వారా పంట మార్పిడి ఆవశ్యకతను వివరించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# నగర అభివృద్ధికి ఆధునిక సాంకేతికత తోడు

**35వ డివిజన్‌లో అత్యాధునిక కాంక్రీట్ మిశ్రమ యంత్రంతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్, ఆగస్టు10(నినాదం):** నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతను పెంచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా 35వ డివిజన్‌లో అత్యాధునిక స్వయం లోడింగ్ కాంక్రీట్ మిశ్రమ యంత్రంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ యంత్రం ద్వారా నిర్మాణ ప్రాంతంలోనే కాంక్రీట్‌ను సిద్ధం చేయడంతో పాటు మిశ్రమ నిష్పత్తులను ఖచ్చితంగా నియంత్రించవచ్చని, తద్వారా పనుల్లో వేగం పెరగడంతో పాటు నిర్మాణ నాణ్యత మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. రోడ్డు పనులను తక్కువ సమయంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యమని మేయర్ పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో వేగంతో పాటు నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, కాంక్రీట్ నాణ్యత, మిశ్రమ నిష్పత్తులు, రోడ్డు మందం, నీటి తడపడం వంటి అంశాలను ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. 35వ డివిజన్‌లో చేపట్టిన విధానాన్ని పరిశీలించి, అవసరాన్ని బట్టి ఇతర డివిజన్లలోని సీసీ రోడ్లు, కాలువలు, ఇతర కాంక్రీట్ నిర్మాణ పనుల్లోనూ ఆధునిక యంత్రాలను వినియోగిస్తామని తెలిపారు. కరీంనగర్‌ను ఆధునిక మౌలిక వసతులతో కూడిన నగరంగా తీర్చిదిద్దేందుకు సాంకేతికతను అందిపుచ్చు కుంటామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా శాశ్వత అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని మేయర్ అన్నారు. కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ సాధవిని సుజాత శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన

## డిప్యూటీ మేయర్ సునీల్‌రావు

**హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**



**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం ):** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌లో భాగంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు సోమవారం తన నివాసంపై జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్ర మం ప్రజల్లో జాతీయ భావాన్ని, దేశభక్తిని మరింత పెంపొందిస్తుం దని అన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు కార్యక్ర మంలో భాగస్వాములై తమ ఇళ్లపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కొనసాగుతుందని సునీల్‌రావు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం)** జమ్మికుంట మండలం లోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన పుల్లూరి మధునమ్మ మృతి చెందగా ఆమె కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న గ్రామపంచాయతీ పాలకవర్గం. వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పుల్లూరి మధునమ్మ మృతి చెందిన సందర్భంగా, వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచారు. గ్రామ సర్పంచ్ పోల్సాని వినోద నారాయణరావు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు గ్రామపంచాయతీ తరఫున అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిని అనిల్, బండారి ప్రశాంత్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

## జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎలుక కమలాకర్



**మల్లాపూర్, ఆగస్టు 10 (నినాదం) :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎలుక కమలాకర్‌ను నియమిస్తూ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మగ్గిడి వెంకట నరసయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమ వారం మెట్ పల్లి పట్టణంలో ఎలుక కమలాకర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మగ్గిడి వెంకట నరసయ్య మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూనే, యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కమలాకర్ కృషి చేయాలని సూచించారు. నూతనంగా నియమి తులైన ఎలుక కమలాకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మగ్గిడి వెంకట నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్క మోహన్, రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల శ్రీధర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంటపర్తి అశోక్, మెట్ పల్లి డివిజన్ కమిటీ నాయకులు తుక్కరామ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు శోభన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అంబేద్కర్ ఆశయాల సాధనకు, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఎలుక కమలాకర్ తెలిపారు.

## కరీంనగర్ జిల్లాలో 'హర్ ఘర్ తిరంగా' అభియాన్

**స్వగృహంపై జాతీయ జెండా ఎగురవేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**



**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం):** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సోమవారం 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగృహంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, జాతీయ పతాకం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, దేశభక్తికి స్ఫూర్తినిచ్చే ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. 2022 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేసి, 'వికసిత భారత్' నిర్మాణానికి మద్దతు తెలుపుతూ జాతీయ ఐక్యతను చాటాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దుబ్బ మల్లన్న ఆలయాన్ని సందర్శించిన ఎండోమెంట్ అధికారులు

**ఆలయ అభివృద్ధి పనులకు పరిశీలన**



**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో గల అతి పురాతనమైన శ్రీ దుబ్బ మల్లన్న దేవస్థానాన్ని ఎండోమెంట్ అధికారులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముద్దమల్ల రవి ఆలయ అధికారులకు ఘన స్వాగతం పలికారు. అతి పురాతన దైవ క్షేత్రంగా పేరు పొందిన శ్రీ దుబ్బ మల్లన్న ఆలయ ప్రాంగణం లో గల పోచమ్మ గుడి ఎల్లమ్మ గుడి ల అభివృద్ధి కొరకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఆలయ అభివృద్ధి పనుల లో భాగంగా కామన్ గుడ్ నిధులనుండి అభివృద్ధి పనులు చేయుటకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న వివిధ పనులకు ఎండోమెంట్ అధికారులు కొలతలు వేసి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఈవో సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముద్దమల్ల రవి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో ఆలయాలకు మహర్దశ పడుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పలు ఆలయాల పై ప్రత్యేక చొరవ చూపెడుతూ అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో దుబ్బ మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక వసతులు కల్పించడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముద్దమల్ల రవి ఒకటో వార్డు కౌన్సిలర్ పోలు దివ్య బిక్షపతి రెండవ వార్డ్ కౌన్సిలర్ పోల్సాని శిల్ప వేణు రావు మాజీ కౌన్సిలర్ రావికంటి రాజకుమార్ ఎండోమెంట్ ఏఈ సంతోష్ రెడ్డి టెక్నికల్ ఇంజనీర్ ప్రమోద్ పటేల్ అసిస్టెంట్ స్టాఫ్ వెంకటేశ్వర్లు ఆలయ ఈవో సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ



**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం)** దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని భారత్ మాతాకీ జై, వందే మాతరం అంటూ దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గుత్తికొండ రాంబాబు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావనను చాటాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, అఖండత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోగుత్తికొండ రాంబాబు ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్,మట్ట పవన్ రెడ్డి, ఏనుగు సురేందర్ రెడ్డి, తుపాకుల సతీష్, ఉప్పు దుర్గయ్య, సోమిడి సురేందర్, చింతల ఐలయ్య, సామల కర్ణాకర్ రెడ్డి, జిల్లెల శ్రీపాల్ రెడ్డి, మద్దూరి మల్లేష్, అసాలా సుధాకర్,చదువు సాయి రెడ్డి, చిట్ల శ్రీనివాస్, మురహరి గోపాల్, రావుల అశోక్,ఎలేవెని శ్రీధర్,పిట్టల రాజు బోయిని శివకృష్ణ, చిలుక రాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారులను గుర్తించి గౌరవించాలి

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పెన్షన్ ప్రకటించాలి, ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్**



**కరీంనగర్, ఆగస్టు 10(నినాదం):** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వారికి సైనిక్ సమ్మాన్ తరహాలో పెన్షన్ ప్రకటించి గౌరవించాలని ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్‌లోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉద్యమ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1969 నుంచి 2013 వరకు 45 ఏళ్ల సుదీర్ఘ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తుచేశారు. లాఠీ దెబ్బలు తిని, జైలు జీవితం గడిపిన ఉద్యమకారుల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని పేర్కొన్నారు. ఉద్యమకారులకు నెలకు రూ. 12 వేల పెన్షన్‌తో పాటు రైలు, బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. వారి కుటుంబాలకు ఉచిత కార్పొరేట్ వైద్యం, కుటుంబంలో ఒకరికి వయోపరిమితి లేకుండా ప్రభుత్వ ఉద్యోగం, 200 గజాల ఇంటి స్థలంలో ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రియాశీలకంగా ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రభుత్వ రంగ సంస్థల నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 15న కరీంనగర్‌లో రాష్ట్ర, జిల్లా స్థాయి ఉద్యమ కారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు పోలాడి రామారావు తెలిపారు. సమావేశంలో ఉద్యమకారులు కొత్తకొండ రవీందర్ రావు, శ్రీపాద సత్యనారాయణ, దేవుళ్లపల్లి రామమూర్తి, బోయినపల్లి శ్రీనివాస్ రావు, పెంచాల రంగయ్య, జన్ను జయరాజ్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోతారం (ఎస్)లో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నేతన్నల మగ్గం..**





**హుస్నాబాద్ ఆగస్టు 10 ( నినాదం):** హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామంలో పోచమ్మ బోనాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, పోతరాజుల ఆటలు, శివసత్తుల పూనకాల మధ్య మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పోచమ్మ తల్లి కరుణాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నేతన్నల చేనేత ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ....**

బోనాల కార్యక్రమంలో ట్రాక్టర్‌పై ప్రత్యేకంగా మగ్గాన్ని ఏర్పాటు చేసి, అందులోనే నేతన్నలు చీరలు నేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమ సంప్రదాయ చేనేత వృత్తిని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ నేతన్నలు మగ్గంపై చీరను నేసి, ఆ చీరను పోచమ్మ అమ్మవారికి సమర్పించారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. నేతన్నల కళను, చేనేత వృత్తి గొప్పతనాన్ని చాటిచెప్పేలా నిర్వహించిన ఈ కార్యక్రమం బోనాల వేడుకల్లో ప్రత్యేకంగా నిలిచింది.

# ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు...

**మెట్‌పల్లిలో అరుదైన ఘటన.. ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగబిడ్డ జననం**



**మెట్ పల్లి ఆగస్ట్ :10 (నినాదం):** జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావు పేట గ్రామానికి చెందిన జంగిటి రాజలక్ష్మి–నరేందర్ దంపతులకు ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించారు. సోమవారం ప్రసవం కోసం మెట్‌పల్లి పట్టణంలోని బేషబా మిషన్ ఆసుపత్రికి రాజలక్ష్మి చేరుకున్నారు. వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు ప్రసవం నిర్వహించగా.. ఒకేసారి ముగ్గురు శిశువులకు జన్మనిచ్చారు. జన్మించిన వారిలో ఒకరు మగబిడ్డ కాగా, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మగబిడ్డ 1.800 కిలోల బరువు ఉండగా.. ఇద్దరు ఆడపిల్లలు ఒక్కొక్కరు 1.500 కిలోల బరువుతో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ముగ్గురు శిశువులతోపాటు తల్లి ఆరోగ్యంగా ఉన్నారని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

మొదటి సంతానంలోనే ఒకేసారి ముగ్గురు పిల్లలు జన్మించడంతో రాజలక్ష్మి–నరేందర్ దంపతులు, కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. బంధువులు, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని తల్లీబిడ్డలను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు స్వీట్లు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించడంతో ఈ విషయం స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

"పెద్ది" కి కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్

## ఘన నివాళులు

**సుదర్శన్ రెడ్డి ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు**



**జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం)** నర్సంపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ పోరాట యోధుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మిక మృతి బిఆర్ఎస్ పార్టీకి, ఆ కుటుంబానికి తీరని లోటు అని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. సోమవారం నల్లబెల్లిలోని దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన సుదర్శన్ రెడ్డి నిస్వార్థ ప్రజా సేవకుడిగా ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని తెలిపారు. ఉద్యమ కెరటం ఆకస్మికంగా మృతి చెందడం తమను కల్చివేసిందని ఎంతో భవిష్యత్తు ఉన్న నేత ఆకస్మికంగా మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భవిష్యత్తులో టిఆర్ఎస్ పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని పార్టీ అధినేత కెసిఆర్ ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటారని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఒక మంచి నాయకుడిని కోల్పోయామని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జెకె అఖిల్ గౌడ్ జోడు కుమారస్వామి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలి..

**మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన**




**మెట్ పల్లి ఆగస్ట్: 10 (నినాదం):** మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయడంతోపాటు, గతంలో నిర్ణయించిన వేతనాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ ఉస్మాన్ మాట్లాడుతూ.. జీవో ఎంఎస్ నం. 14 ప్రకారం మున్సిపల్ కార్మికులకు వేతనాలు అమలు చేయాలని కోరారు. 2021 జూన్ 11న జారీ చేసిన జీవో ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ. 16,600, స్కిల్డ్ కార్మికులకు రూ. 20,500, హైస్కిల్డ్ కార్మికులకు రూ. 22,750 వేతనాలు నిర్ణయించారని తెలిపారు. అయితే తాజాగా జూలై 12న జారీ చేసిన జీవో ఆర్‌టీ నం. 1181 ద్వారా వేతనాల్లో కోత విధించారని ఆరోపించారు. కార్మికుల వేతనాలను తగ్గించడం సరికాదని, వెంటనే జీవో నం. 1181ను ఉపసంహరించుకుని గతంలో అమలైన వేతనాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, యమ నరసయ్య, మధురమ్మ, లక్ష్మి, బర్ల నరసయ్య, వాజిద్, గంగాధర్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## ఈ20 విధానం రద్దు చేయాలి..

**కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా మెట్‌పల్లిలో కాంగ్రెస్ భారీ ధర్నా**



**మెట్ పల్లి,ఆగస్ట్ 10 ( నినాదం ):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మెట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రైసోద్దీన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని పెంచే ఈ--20 విధానాన్ని వెంటనే పునఃపరిశీలించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానం వల్ల వాహనాల మైలేజీ తగ్గడంతోపాటు ఇంజిన్ల పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉందని, ఫలితంగా దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. పెట్రోల్ వినియోగ పరిమాణం తగ్గుతున్న నేపథ్యంలో ధరల భారాన్ని ఎందుకు తగ్గించడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా స్వచ్ఛంద సంస్థలకు సంబంధించిన విదేశీ విరాళాల నియంత్రణ చట్టంలో కేంద్రం తీసుకొస్తున్న మార్పులపై కూడా నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పేదలు, బలహీనవర్గాలకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు ఇబ్బందులు కలిగించేలా నిబంధనలు ఉండకూడదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే సంస్థల కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజలపై ప్రభావం చూపే విధానాలను పునఃపరిశీలించి సామాన్యుల ప్రయోజనాలను కాపాడాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు
- ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ముఖాల్లో సంతోషం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**కమలాపూర్, ఆగస్టు 10 (నినాదం) :** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించి, వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పేదల సంక్షేమానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం వెనకడుగు వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. సోమవారం కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లలో లబ్ధిదారులతో మంత్రులు గృహప్రవేశం చేయించారు. అనంతరం ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మండలంలోని మూడు గ్రామాల్లో సుమారు 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పట్టాలు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమని, పేదల కష్టాలు, బాధలు తీర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోంద న్నారు. పేదల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను చేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని పేర్కొన్నారు. సొంతిల్లు అనేది ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవానికి ప్రతీక అని మంత్రి అన్నారు. గతంలో వివిధ దశల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్లను కూడా పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 వేల అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ఇల్లు ఎవరు నిర్మించారన్నది కాకుండా, అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందాలన్నదే ప్రభుత్వ విధానమ న్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లను, రెండో దశలో 2.5 లక్షల ఇళ్లను, ఇప్పటివరకు హైదరాబాద్ తో కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను మంజూరు చేసేనట్లు మంత్రి తెలిపారు. అనంతరం మూడో, నాలుగో దశల్లోనూ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించే వరకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ పక్షపాతం చూపడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం, మంత్రుల నియోజక వర్గాలతో పాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కూడా అర్హత ఆధారంగా ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదోడు ఏ కులం, ఏ మతం, ఏ పార్టీకి చెందినవాడన్నది కాకుండా, అర్హతే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని దశలవారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో



జమ చేసే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. నిర్మాణం ఏ దశలో ఉందో పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి విడత నిధులను విడుదల చేస్తామని తెలిపారు. కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఇళ్ల నిర్మాణంతో పాటు లబ్ధిదారుల కాలనీల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్లతో పాటు అసంపూర్తిగా ఉన్న ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పేదలకు పరిమిత సంఖ్యలో ఇళ్లు అందించిన పరిస్థితికి భిన్నంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు దశలవారీగా సుమారు 8 లక్షల ఇళ్లను మంజూరు చేసి పేదలకు అందించే దిశగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాబోయే దశల్లోనూ అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లు. పేదల ముఖాల్లో సంతోషం చూడటమే ప్రభుత్వ లక్ష్యంఅని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందుకుంటున్న లబ్ధిదారులందరికీ మంత్రి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రజలు, ప్రజాప్రతినిధులు చేస్తున్న సూచనలు, విజ్ఞప్తులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రాంత సమగ్ర అభివృద్ధికి అందరి సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ ద్వారా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. కమలాపూర్ మండలం, గూడూరు గ్రామంలో 50, మనేపల్లి గ్రామంలో కలిపి మొత్తం 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అర్హులైన పేద కుటుంబాల. లబ్ధిదారులు ఇళ్లను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతులను త్వరితగతిన కల్పించాలని మంత్రులను ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ.. కమలాపూర్ మండలంలో మొత్తం 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోల ద్వారా ధ్రువీకరించి ఎంపిక చేశామని తెలిపారు. తప్పుడు సమాచారం ద్వారా అనర్హులు ఎంపికైనట్లు తేలితే కేటాయింపును రద్దు చేస్తామని స్పష్టం చేశారు. లబ్ధిదారులు వారం రోజుల్లోగా ఇళ్లను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఇళ్లకు తాగునీరు, రహదారులు తదితర మౌలిక వసతులను త్వరితగతిన కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీరవిందర్, సర్పంచ్ లు పబ్బు సతీష్, బండి వనజ కళాధర్, కదురు కవిత తిరుపతి,ఎంపీడీఓ బాబు తహసీల్దార్ సురేష్ ,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ ,ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, , లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**భూపాలపల్లి , ఆగస్ట్ 10( నినాదం) :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో 'బషీర్ కరాటే డూ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన 'షావులీన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ' విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్ కరాటే శ్రీనివాస్ తెలిపారు.

**కాటాస్ విభాగం:**
గోల్డ్ మెడల్స్: విధిష దేవి, గీతిక శ్రీ, టి. హరిణి, తానూశ్రీ, లవన్, ఈ. రిషిత్, హర్షిత్.
**సిల్వర్ మెడల్:** నవ్య శ్రీ.
బ్రాంజ్ మెడల్స్: స్నితిక, ప్రజ్వల్, కృతిక.

**స్పారింగ్ విభాగం:**
గోల్డ్ మెడల్స్: విధ్విన్, రిషిత్, విధిష దేవి, టి. హరిణి, మహిత శ్రీ, తనూశ్రీ.
**సిల్వర్ మెడల్స్:** నవ్యశ్రీ, ప్రజ్వల్.
**బ్రాంజ్ మెడల్స్:** గీతిక శ్రీ, స్నేహజ, కృతిక. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి జిల్లా పేరు నిలబెట్టిన విద్యార్థులతో పాటు, వారికి శిక్షణ అందించిన మాస్టర్ శ్రీనివాస్, సీనియర్ అశోక్, కరాటే మాస్టర్ మొండయ్యతో పాటు మాస్టర్లు రవి, ప్రసాద్, బషీర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**భూపాలపల్లి, ఆగస్ట్ 10 ( నినాదం) :** 12వ జాతీయ బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయం ముందు సింగరేణి జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**లేబర్ కోడ్ రద్దు**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా 4 లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాసే ఈ లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**సింగరేణికే బొగ్గు బ్లాకులు**
బొగ్గు బ్లాకులను వేలం వేయడం వల్ల సింగరేణి సంస్థతో పాటు లక్షలాది మంది కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలోని అన్ని బొగ్గు బ్లాకులను వేలం వేయకుండా నేరుగా సింగరేణికే కేటాయించాలని, అలాగే కోయగూడెం ఓసీ–3 బొగ్గు గనిని కూడా సింగరేణికి అప్పగించాలని కోరారు.

**కార్పొరేట్ అనుకూల విధానాలు**
కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలకు ప్రాధాన్యం ఇస్తూ దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెడుతోందని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వ రంగ సంస్థలు బలహీనపడటమే కాకుండా ఉపాధి భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం శ్రమ చట్టాలు, ట్రేడ్ యూనియన్ ఉద్యమాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వెంటనే 12వ వేతన ఒప్పందాన్ని అమలు చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో ఐఎన్టీయూసీ, ఏఐటియుసి, హెచ్‌ఎంఎస్, తో పాటు వివిధ కార్మిక సంఘాల ముఖ్య నాయకులు, సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 12న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ జిల్లా పర్యటన

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 10 (నినాదం ):** ఈనెల 12 న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుష్రుమ్ నీలాదేవి ,రాంబాబు నాయక్, కొంకతి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ ,రేణిగుంట్ల ప్రవీణ్ లు ఈనెల 12న ఉదయం 10 గంటలకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుంటారని, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, ఎస్సీ ఎస్టీ ల పై దాడులు , ఉద్యోగాల లో రోస్టర్ పాయింట్ అమలు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అమలు, తదిత అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## మరకత లింగ సోమేశ్వర స్వామిని దర్శించుకున్న విప్ బీర్ల అయిలయ్య



**ఆలేరు, ఆగస్టు 10(నినాదం):** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి ప్రాంతంలోని చందిప్ప గ్రామంలో ఉన్న ప్రాచీన శైవ క్షేత్రం శ్రీ మరకత లింగ సోమేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో ఆయనకు స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యత, భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై కుమారస్వామి యాదవ్‌కు ఘన సన్మానం



**మోటకొండూరు: ఆగస్టు 10(నినాదం):** మోటకొండూరు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి.కుమారస్వామి యాదవ్‌ను నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పీసరి మల్లారెడ్డి, పైళ్ల దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కుమారస్వామి యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ ఆగస్టు 10( నినాదం ):** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు, చెరువులు నిండి, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్‌లో నిర్వహించిన వరుణ యాగంలో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. సోమవారం నాగార్జునసాగర్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి , ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, జలాశయాలు, చెరువులు పూర్తిస్థాయిలో నిండి సాగు మరియు తాగునీటి అవసరాలు తీరాలని, రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా ఉండాలని, ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## తొలగించిన శిలాఫలకం పునరుద్ధరించాలి




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 10 (నినాదం):** గత వారంరింగ్ రోడ్డు కోసమని మర్రిగూడ బైపాస్ రోడ్ లో.. బుద్ధవనాన్ని తొలగించే ప్రయత్నం చేయగా స్థానిక బిఆర్ఎస్ దళిత నాయకులు.. ప్రజా సంఘాలు వారు అడ్డుకున్న సంగతి తెలిసిందే.. వారి ఆందోళన ఫలితంగా తొలగించిన బేస్మెంట్ ను యధావిధిగా కాంక్రీట్ తో నిర్మాణం చేశారు కానీ... నాటి మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారు స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు ప్రారంభించిన,బుద్ధవనం ప్రారంభ శిలాఫలకాన్ని తొలగించారు.. అప్పుడే శిలాఫలకాన్ని కూడా యధావిధిగా పునరుద్ధరిస్తామని చెప్పినప్పటికీ... అలానే వదిలేశారు. తిరిగి ఈరోజు వారు అధికారులను... ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే శిరాఫలకాన్ని పునరుద్ధరించాలని లేకుంటే తిరిగి ఆందోళన చేపడతామని తెలియజేయడంతో అధికారులు దిగివచ్చి వెంటనే శిలాఫలకాన్ని యధావిధిగా ఏర్పాటు చేశారు. దీనితో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో పెరిక కరణ్ జయరాజ్, జమాల్ ఖాద్రి కందుల లక్ష్మయ్య, కొండేటి మహేష్, కొప్పోలు అశోక్ తదితరులు వెంటఉన్నారు.

## తలసేమియా చిన్నారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచింది

- మంత్రి పొంగులేటి
- తలసేమియా బాధిత కుటుంబాలకు భరోసా



**హన్మకొండ, ఆగస్టు 10, (నినాదం):** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు, వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. తలసేమియా బాధిత చిన్నారులకు రక్తం అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. హనుమకొండలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొంగులేటి గారు. ఈ సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ప్రస్తావించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్నది చిన్నారులు మాత్రమే కాదని, వారి కుటుంబ సభ్యులు కూడా ఎన్నో ఇబ్బందులుఎదుర్కొంటున్నారని మంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తలసేమియా బాధితుల కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా ఇప్పటికే సుమారు 235 మంది దరఖాస్తు చేసుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేల మందికి పైగా ఈ సహాయం అందే అవకాశం ఉందని మంత్రి వెల్లడించారు. వికలాంగుల కోటాకు సంబంధించి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని తెలిపారు. తలసేమియా చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని మంత్రి మనస్ఫూర్తిగా స్వాగతించారు. గతంలో అనేకసార్లు దరఖాస్తులు చేసినప్పటికీ పరిష్కారం కాని సమస్యలకు ప్రస్తుత ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని పేర్కొన్నారు. రక్తం ఎక్కడ పడితే అక్కడ డబ్బులు చెల్లించి కొనుగోలు చేయలేమని మంత్రి అన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి దాతను రాష్ట్ర ప్రభుత్వం తరఫున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. రక్తదాతలు ముందుకు వచ్చి తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అవసరమైన కుటుంబాలకు ఇళ్ల సౌకర్యం కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ప్రభుత్వ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాల ద్వారా ఇళ్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, తలసేమియా బాధిత చిన్నారుల తల్లిదండ్రులు, రక్తదాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో బాధిత కుటుంబాలకు బీర్ల అనిత పరామర్శ

- కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటాం
- బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్



**ఆలేరు, ఆగస్టు 10(నినాదం):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో పలు బాధిత కుటుంబాలను బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన ఎండీ చిన్నబాబు గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన కళ్లెం హరిబాబు కుటుంబాన్ని కూడా బీర్ల అనిత పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, కష్టాల్లో ఉన్న ప్రజలకు భరోసా కల్పించడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములుగా ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.

## కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి..

- కార్మికులందరికీ రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి...
- సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు
- సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్



**మోటకొండూరు: ఆగస్టు 10(నినాదం):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు, రైతులు,వ్యవసాయ కూలీలు,ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. కార్మికులందరికీ నెలకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం మోట కొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు గంటపాటు రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమానికి సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొల్లూరి ఆంజనేయులు మాట్లాడుతూ, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేయడం దారుణమని, వాటిని వెంటనే పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి,కార్మికుల హక్కులను పరిరక్షించాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం విధానాలను వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. ఎందరో పోరాటయోధుల త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలను విదేశీ, కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టే విధానాలను వ్యతిరేకించాలని ఆయన అన్నారు. నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు,ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. వీవీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎంఎన్ఆర్ఈజీఏ) వెంటనే అమలు చేయాలని,విద్యుత్ సవరణ బిల్లు, ఆహార భద్రత చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ రూ. 26 వేల కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి,బైరపాక సర్వయ్య, కేసగాళ్ల రవి,నల్ల కిష్టయ్య,మారబోయిన అశోక్,గిరిబోయిన పెద్దులు, బొట్ల అరుణ,పానుగంటి లక్ష్మీ,నరసయ్య, బొట్ల మైసయ్య,పల్లె మనమ్మ, మంగళపల్లి చంద్రకళ,గడ్డం అంజయ్య, ఎల్లమ్మ,చంద్రమ్మ, సంజీవ,ఆనందు, నరసింహ,యాదమ్మ,లలిత తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్ లింగాల నర్సవ్వ అకాల మరణం చాలా బాధాకరం

### సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి



**తొగుట ఆగస్టు 10( నినాదం ):** తుక్కాపూర్ గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ లింగాల నర్సవ్వ అకాల మరణం చాలా బాధాకరమని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి అన్నారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన సహకార సంఘం ఎన్నికలలో తుక్కాపూర్ గ్రామం నుండి ఏకగ్రీవంగా లింగాల నరసవ్వ డైరెక్టర్గా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. లింగాల నరసవ్వ అకాల మరణం తీవ్రంగా కలిసి వేసిందని ఆమె గత రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగిందన్నారు. తుక్కాపూర్ స్వగృహంలో లింగాల నర్సవ్వ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినట్లు పేర్కొన్నారు. లింగాల నర్సవ్వ కుటుంబానికి పాలకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సొసైటీ డైరెక్టర్గా తమ పాలకవర్గంలో అందరితో కలుపుగోలుగా ఉండేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, సీఈఓ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 10 (నినాదం):** పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ 'దీక్ష జూనియర్ కళాశాల'లో నూతనంగా చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'నవ ప్రస్థానం' పేరుతో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. నూతన విద్యార్థుల్లోని భయాన్ని పోగొట్టి, వారిని ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో ఆత్మీయంగా ముడిపెట్టేందుకు ఏర్పాటు చేసిన ఈ వేడుక కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రమోద్ చంద్రరెడ్డి, జిల్లా లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ ప్రమోద్ చంద్రరెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య అనేది ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మైలురాయి అని పేర్కొన్నారు. కాలేజీ దశలోనే భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని, ఈ రెండేళ్ల కాలాన్ని విద్యార్థులు పూర్తి శ్రద్ధతో ఉపయోగించుకోవాలని సూచించారు. సరైన ప్రణాళిక, పట్టుదలతో చదివితే ఎలాంటి కష్టమైన లక్ష్యాన్నైనా సులువుగా సాధించవచ్చని ఆయన ఆకాంక్షించారు. మరొక ముఖ్య అతిథి లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, సమయపాలన మరియు వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరమని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలరని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

**నాణ్యమైన విద్య అందించడమే మా ధ్యేయం: కళాశాల యాజమాన్యం**

కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటరెడ్డి, డైరెక్టర్ ప్రమోద్ రావు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. తమ కళాశాలలో కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఉత్తమమైన అధ్యాపక బృందం, మౌలిక వసతులతో ప్రతి విద్యార్థిని రేపటి ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. విద్యార్థులు భయం వీడి సందేహాలను నివృత్తి చేసుకుంటూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

**ఆకట్టుకున్న సంస్కృతిక ప్రదర్శనలు..**

ఈ వేడుకల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ జూనియర్లకు ఘనంగా స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన జానపద, సినీ రికార్డింగ్ నృత్యాలు, నటన, శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాశాల ప్రాంగణం విద్యార్థుల ఈలలు, చప్పట్లు,కేరింతలతో హోరెత్తింది. వివిధ రకాల వినోదాత్మక ఆటలు పోటీలుగా నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం ముగింపులో ప్రథమ సంవత్సరం విద్యార్థుల నుండి ప్రతిభ ఆధారంగా 'మిస్టర్ ఫ్రెషర్', 'మిస్ ఫ్రెషర్'లను ఎంపిక చేసి అతిథుల చేతుల మీదుగా సత్కరించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## ఇంటింటా త్రివర్ణ పతాకం

- ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'
- మండల బిజెపి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్



**సుల్తానాబాద్, ఆగస్టు 10 (నినాదం):** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ జాతీయ, రాష్ట్ర శాఖల పిలుపు మేరకు సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజే పీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భార తీయుడిలో దేశభక్తి, జాతీయతా భావాన్ని మరింత బలోపేతం చేయ డమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం లక్ష్యమ న్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని చా టాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండాకు గౌరవం ఇవ్వడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మ హేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, హర్ ఘర్ తిరంగా జిల్లా కో-కన్వీనర్ ఉషణ అన్వేష్తో పాటు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, లంక శంకర్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మెండే శం కరయ్య, బండారి లత, మల్కా భాగ్యలక్ష్మి, దాసరి వెంకటేష్, పెరక రమేష్, దొంగల శ్రీనివాస్ రెడ్డి, మ నోహర్, వలస సాయి కిరణ్, కొత్తూరి సంపత్, గు ర్రం రమేష్, మెంగాని కుమార్, మనుపటి బాల కృష్ణ, ప్రశాంత్, ఈశ్వర్, సుబ్బని సురేష్ తదితరు లు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లోనే ప్రీ-ప్రైమరీ విద్య నిర్వహించాలి

-ఎమ్మెల్యే విజయరమణారావుకు అంగన్వాడీ టీచర్ల వినతి



**సుల్తానాబాద్, ఆగస్టు 10 (నినాదం):** ప్రీ-ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొన సాగిస్తూ ఐసీడీఎస్ వ్యవస్థను కాపాడాలని తెలం గాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసిం ది. ఈ మేరకు సోమవారం ఎలిగేడు మండలం శి వపల్లిలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి జి. జ్యోతి మాట్లాడుతూ.. 40 ఏళ్లుగా అంగ న్వాడీ కేంద్రాల్లో 3--6 ఏళ్ల చిన్నారులకు ప్రీ-స్కూల్ విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రీ-ప్రైమరీని పాఠశాలలకు అనుబం ధం చేయడం వల్ల చిన్నారులు ఐసీడీఎస్ సేవలకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన పిల్లలను పాఠశాలలకు పంపా లని టీచర్లపై ఒత్తిడి చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఐదేళ్లు పైబడిన పిల్లలనే ప్రీ-ప్రైమరీలో చేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లని, జిల్లాకు రెగ్యులర్ డీడబ్ల్యూవోను నియమిం చాలని, ప్రైవేట్ పాఠశాలల్లోని పిల్లలను ప్రభుత్వ ప్రీ-ప్రైమరీలో చేర్పించేలా అవగాహన కల్పించా లని కోరారు. అంగన్వాడీ కేంద్రాల సమస్యలను కలెక్టర్‌తో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరి ష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమ ణారావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం.ఎం. హేమలత, సుజాత, జి.భార్గవి, రాజేశ్వరి, రాజమ ణి స్వరూప, శోభ, దేవేంద్ర తదితర అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి టీబీ వ్యాధి క్యాంపులు

**ధర్మారం ఆగస్టు 10 (నినాదం):** మండలంలోని నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నేటి నుండి హైరిస్కు ఉన్న ఎంపిక చేసిన గ్రామాలలో కలెక్టర్ మరియు జిల్లా వైద్యాధికారి ఆదేశాలతో డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో క్యాంపులు నిర్వహిస్తామని, నిశ్చయ్ సివిల్ ఫేస్ 2 లో భాగంగా 12 గ్రామాలలో ఈ శిబిరం నేటినుండి 24వ వరకు కొనసాగుతుందని, 11న నంది మేడారం, 12వ తేదీన రచ్చ పల్లి, 13న శాయం పేట, 14న కొత్తూరు, 15 న చామనపల్లి , 17న ఖానం పల్లి, 18న ఖిల వన పర్తి, 19న కమ్మరి ఖాన్ పేట, 20న బోట్ల వనపర్తి , 21న పత్తిపాక, 22న నరసింగాపూర్ , 24న దొంగ తుర్తి, లో మొబైల్ ఎక్రే మిషన్ ద్వారా టీవీ స్క్రీనింగ్ కోసం 14 సంవత్సరాల పై బడిన వారి అందరికీ కూడా చెస్ట్ ఎక్రేలు తీస్తామని డాక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫిర్యాదులపై నిర్లక్ష్యం సహించ

-డీసీపీ భుక్య రాంరెడ్డి ఆకస్మిక తనిఖీ



**సుల్తానాబాద్, ఆగస్టు 10 (నినాదం):** పెద్దపల్లి డీసీపీ బూక్య రామ్‌రెడ్డి, ఐపీఎస్ ఎలిగే డు పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని క్రైమ్ రికార్డుల ను క్షుణ్ణంగా పరిశీలిం చిన ఆయన.. కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహ ణపై అధికారులను ఆరా తీశారు. ఈ సంద ర్భంగా సీసీటీఎన్ఎస్, ఈ-సాక్ష్య, స్టేషన్ హౌస్ మేనేజ్ మెంట్, పిటిషన్ మేనేజ్ మెంట్ సిస్టమ్ తదితర సాంకేతిక విభాగాల పనితీరును డీసీపీ సమీక్షిం చారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణ మే స్పందించి, వేగవంతంగా పరిష్కారం చూపా లని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ప్రత్యేకం గా మాట్లాడిన డీసీపీ.. వారి విధినిర్వహణ, ఎదుర్కొం టున్న సమస్యలు, సం క్షేమం తదితర అంశాలను తెలుసుకున్నారు. బా ధ్యతాయుతంగా విధులు నిర్వర్తి స్తూ పోలీస్ శా ఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించా రు.

## 12వ వేతన ఒప్పందం కోసం కార్మిక గర్జన

-శ్రీరాంపూర్‌లో జీఎం కార్యాలయం ముట్టడి..



**మంచిర్యాల, ఆగస్టు 10 (నినాదం):** 12వ వేతన ఒప్పందం కోసం సింగరేణి కార్మి క సంఘాలు మరో సారి గళమెత్తాయి. ఏఐటీయూసీ, ఐ ఎన్ టియుసి, సిఐటియు, హెచ్ ఎంఎస్ ఆధ్వ ర్యంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా, ముట్టడి నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని నినాదాలతో నిరసన తెలిపా రు. జీఎం శ్రీనివాస్ కి ఏంటి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జూలై 1, 2026 నుంచి 12వ వేతన కాలపరిమితి ప్రారంభమైన ప్పటికీ వేతన కమిటీ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం కార్మి కుల పట్ల నిర్లక్ష్యమేనని విమర్శించారు. బొగ్గు పరిశ్రమను తమ శ్రమతో నడిపి స్తున్న కార్మికుల వేతనాలు, అలవెన్సులు, ఆర్థిక ప్రయోజనాలపై జాప్యం తగద న్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏ సంఘానికీ 51 శాతం ఓట్లు రాలేదన్న కారణంతో వేతనాల పెంపు ప్రక్రియను వాయిదా వేయడం సరికాదని పేర్కొన్నారు. కార్మిక సంఘాలను పక్కనపెట్టి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## 1990 బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్ లకు 'ఏఎస్ఐ'లుగా పదోన్నతి



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 10 ( నినాదం):** జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న 1990 బ్యాచ్‌కు చెందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ లుగా పదోన్నతి లభించింది. పదోన్నతి పొందిన వారిలో ఎజ 1285 ఎస్.ఎస్. చంద్రప్రకాష్ మామడ పోలీస్ స్టేషన్, ఎజ 547 ఎస్. చంద్రశేఖర్ నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్, ఎజ 448 ఏ. సాయన్న -- సోన్ పోలీస్ స్టేషన్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందించిన సేవలను ఎస్పీ గారు అభినందించారు. పదోన్నతి అనేది సిబ్బంది కృషి, అంకితభావానికి గుర్తింపుగా భావించాలని, నూతన హోదాలో మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, భైంసా సాయి కిరణ్, పాల్గొని పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించారు.

ఉద్యోగార్థులకు ఆశాకిరణం..

## కొలువు సాధించే వరకు అండగా ఉంటాం

- ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, మధ్యాహ్న భోజనం ఉచితం
- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, ఆగస్టు 10 (నినాదం):** చదువు పూర్తయింది.. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు.. ప్రతిభ ఉన్నా ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారుతున్నాయి. అలాంటి యువతకు అండగా నిలవడం మన బాధ్యత. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కలకు పేదరికం అడ్డుకాకూడదు. ఒక ఉద్యోగం ఒక యువకుడి జీవితాన్నే కాదు.. ఆ కుటుంబ భవిష్యత్తును కూడా మార్చుతుంది అని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న మంచిర్యాల జిల్లా యువతకు కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 60 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఈ శిక్షణ అందించనున్నట్లు చెప్పారు.

**పేదరికం.. ప్రతిభకు అడ్డుకాకూడదు**

చాలామంది యువతకు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదల ఉంటుంది. కానీ ఖరీదైన కోచింగ్ ఫీజులు చెల్లించే పరిస్థితి ఉండదు. పుస్తకాలు, ప్రయాణం, భోజనం వంటి ఖర్చులు కూడా కుటుంబాలపై భారంగా మారుతున్నాయి. అందుకే ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం అని పేర్కొన్నారు. ఉద్యోగార్థులకు కోచింగ్ ఫీజు లేకుండా శిక్షణ, ఉచిత స్టడీ మెటీరియల్, మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా వారి ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. 60 రోజుల శిక్షణలో పోటీ పరీక్షలకు అవసరమైన అంశాలపై సమగ్రంగా హైదరాబాద్‌కు చెందిన అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ బృందం ద్వారా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో ప్రత్యేకతగా ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ టెస్ట్‌కు అవసరమైన శిక్షణ కూడా అందించనున్నట్లు తెలిపారు. "పోలీస్, ఫారెస్ట్ ఉద్యోగాల్లో రాత పరీక్షతో పాటు శారీరక సామర్థ్య పరీక్ష కూడా కీలకం. అందుకే రాత పరీక్షలో విజయం సాధించిన తర్వాత అభ్యర్థులు మరో దశలో వెనుకబడకూడదనీ లక్ష్యం నెరవేరే వరకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలన్నదే మా ఉద్దేశం అని చెప్పారు. భోజనం,పుస్తకాలు,శిక్షణ అన్నీ ఉచితమే 60 రోజుల పాటు శిక్షణ పొందే అభ్యర్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించడంతో పాటు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

-జోనల్ కన్వీనర్ బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 10 ( నినాదం):** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని ఈ నెల 10 వ తేదీ నుండి 15 తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ నాయకులు హర్ ఘర్ తిరంగా జోనల్ కన్వీనర్ రావుల రాంనాథ్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ప్రతి పౌరుడిలో దేశభక్తిని పెంపొందించడం, త్రివర్ణ పతాకం పట్ల గౌరవాన్ని చాటడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ప్రతి ఇల్లు, ప్రభుత్వ కార్యాలయం, పాఠశాల, దుకాణ సముదాయాలపై జాతీయ జెండాను ఆవిష్కరించాలి. తమ తమ మొబైల్ ఫోన్ల లో సామాజిక మాధ్యమాల్లో ప్రొఫైల్ లో జాతీయ జెండాను పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 13 న జిల్లా కేంద్రంలో తీరంగా ర్యాలీ సైతం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి బీజేపీ శాసన సభాపక్ష నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, పట్టణ కౌన్సిలర్లు గంజి రాజు, జింక సూరి , శ్రీరామోజీ నరేష్, సూరజ్, అర్జున్, సాత్విక్, జిల్లా దీజీవీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, నాయకులు భరత్, విజయ్, దీక్షిత్, చరణ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా .. నీ ఒడే నా లోకం అనుకున్నా!

- ముళ్ళ పొదల్లో పసి ప్రాణం... మానవత్వానికి పరీక్ష
- నస్పూర్‌లో కలచివేసిన ఘటన



**మంచిర్యాల, ఆగస్టు 10 (నినాదం):** అమ్మ ఒడిలో వెచ్చగా ఉండాల్సిన ఆ పసికందు.. ముళ్ల పొదల్లో ఒంటరిగా కనిపించింది. ప్రపంచాన్ని చూడటం మొదలుపెట్టిన కొద్దిసేపటికే అనాథగా మిగిలిపోయిన ఆ నవజాత శిశువు పరిస్థితి చూపరుల హృదయాలను కలచి వేసింది. కన్నీళ్లు పెట్టుకోవాల్సిన వయసులోనే కఠినమైన వాస్తవాన్ని ఎదుర్కొన్న ఆ పసిబిడ్డ ఘటన నస్పూర్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. నస్పూర్ పరిధిలోని ఓ ప్రాంతంలో ముళ్ల పొదల్లో నవజాత శిశువు ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. పొదల్లోంచి పసికందు ఏడుపు వినిపించడంతో అక్కడికి వెళ్లిన వారు చూసి ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. అప్పటికే శిశువు ముళ్ల మధ్య ఉండటంతో స్థానికులు జాగ్రత్తగా బయటకు తీసి అధికారులకు సమాచారం అందించినట్లు తెలిసింది.

**ఒంటరిగా మిగిలిన పసి ప్రాణం....**

పుట్టిన బిడ్డకు తల్లి ఒడే తొలి ప్రపంచం. తల్లి స్పర్శ, పాలిచ్చే మమకారం, తండ్రి చేయూత.. ఇవన్నీ బిడ్డకు భద్రతనిచ్చే తొలి బంధాలు. కానీ ఈ పసికందుకు మాత్రం ఆ బంధాలేవీ అందకముందే ముళ్ల పొదలే ఆశ్రయంగా మారాయి. తన చుట్టూ ఏం జరుగుతుందో తెలియని ఆ శిశువు ఆకలితో, భయంతో ఏడుస్తుండటం చూసిన స్థానికులు చలించిపోయారు.


**ముళ్ల మధ్య నుంచి మమకారానికి..**

శిశువును గుర్తించిన వెంటనే స్థానికులు స్పందించడం ఈ ఘటనలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ముళ్ల పొదల్లో చిక్కుకున్న పసిబిడ్డను జాగ్రత్తగా బయటకు తీసి సంరక్షణకు చర్యలు చేపట్టారు. అనంతరం శిశువు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించేందుకు వైద్యుల వద్దకు తరలించారు. శిశువును ఎవరు వదిలివెళ్లారన్నదానిపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

**ఆ పసిబిడ్డకు భవిష్యత్తు ఎవరు?**

ఘటన జరిగిన ప్రదేశం నుంచి శిశువును సురక్షితంగా తరలించడం ఒక దశ మాత్రమే. ఇక ఆ చిన్నారి భవిష్యత్తు ఏమిట న్నదే అసలు ప్రశ్న. తల్లి ఒడికి దూరమైన ఆ పసికందుకు ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలవాలి. శిశువు ఆరోగ్యం, భద్రత, భవిష్యత్తుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.

## చేయూత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ



**చింతలమానేపల్లి ఆగస్టు 10(నినాదం):** చేయూత పింఛన్ల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని గౌరవ కమిషనర్, తెలంగాణ, హైదరాబా ద్‌తో పాటు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు చింతలమానేపల్లి ఎంపీడీవో సత్యనారా యణ తెలిపారు. ఈ మేరకు మండలం లోని అన్ని గ్రామ పంచాయ తీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామ పంచాయతీలకు పింఛన్ల కోసం వచ్చే అర్హులైన వారి దరఖాస్తులను స్వీకరిం చాలని సూచించారు. చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని, అనంతరం దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్‌లో నమోదు చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు



**నిర్మల్ ప్రతినిధి, భైంసా ఆగస్టు 10 ( నినాదం):** తానూర్ మండలంలోని హం గిర్గా గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి ప్రభుత్వం 32 లక్షల రూపా యల నిధులు మంజూరు చేయడం తో గ్రామస్తులు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చారని అన్నారు. అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యేకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. సర్పంచ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మద్యం రహిత మంచిరామి...

- మండలంలో మార్పుకు తొలి అడుగు...
- మద్యం వద్దు.. కుటుంబ సంక్షేమమే ముద్దు
- సర్పంచ్ ఉప్పు లక్ష్మి సంచలన నిర్ణయం..



**సుల్తానాబాద్, ఆగస్టు 10 (నినాదం):** మద్యం మహమ్మారికి అడ్డుకట్ట వేసి గ్రామాన్ని ఆ రోగ్యకరమైన స మాజంగా తీర్చిదిద్దాలనే సంక ల్పం తో సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రా మ సర్పంచ్ ఉప్పు లక్ష్మి సంచలన నిర్ణయం తీసు కున్నారు. గ్రామంలో బెల్ట్‌షాపులను పూర్తిగా ని షే ధించే దిశగా అడుగులు వే స్తూ.. 'మద్యం రహిత మంచిరామి' లక్ష్యంగా ముందుకు సాగుతున్నా రు. మండలంలోనే తొలిసారిగా బెల్ట్‌షాపుల ని యంత్రణకు గ్రామ స్థాయిలో చొరవ చూపిన స ర్పంచ్ నిర్ణయంపై సర్వత్రా చర్చ జరుగు తోంది.

**మద్యం విక్రయాలకు కళ్లెం....**

గ్రామాల్లో బెల్ట్‌షాపుల ద్వారా సుల భంగా మద్యం అందుబాటులోకి రావడంతో కుటుంబాల్లో ఆర్థిక ఇ బ్బందులు, గొడవలు, అనారోగ్య సమస్యలు పె రుగుతున్నాయనే ఆందోళన వ్యక్తమవు తోంది. ముఖ్యంగా యువత మద్యానికి బాని సై తమ భ విష్యత్తును దెబ్బతీసు కుంటున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్న సర్పంచ్ ఉప్పు లక్ష్మి.. గ్రామం లో బెల్ట్‌షాపులకు చోటు లేకుండా చేయాలనే నిర్ణ యానికి వచ్చారు. మద్యం అందుబాటులో ఉంటే సమస్యలు పెరుగుతాయి. అందుబా టులో లేకుం డా చేస్తే కుటుంబాలు బాగుప డతా యనే ఆలోచన తో ఈ నిర్ణయం తీసుకన్న ట్లు గ్రామస్థులు పేర్కొం టున్నా రు. ప్రజల సహకారంతో మద్యం విక్రయా లను అరికట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ప్రయ త్నం మొదలైంది.

**విద్యావంతురాలైన సర్పంచ్ వినూత్న బాట**

సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఉ ప్పు లక్ష్మి గ్రామాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానికులు చెబుతు న్నారు. కేవలం రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధి మాత్రమే కాకుండా.. గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే నిర్ణయాలకూ ప్రాధా న్యం ఇస్తుండటం ప్రత్యేకతగా నిలుస్తోంది. అందులో భాగంగానే బెల్ట్‌షాపుల నిషేధ నిర్ణయం తీసు కోవడం గ్రామంలో కొత్త చర్చకు దారితీసింది. మ హిళలు, పిల్లలు, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం సామాజికంగా కీలకమైన అడుగు గా పలువురు అభివర్ణిస్తున్నారు. మద్యం కారణంగా కుటుంబాల్లో తలెత్తే గొడవలు, ఆర్థిక ఇబ్బందు లు, మహిళలు ఎదుర్కొనే సమ స్యలు తగ్గాలంటే మద్యం వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అం టున్నారు. ఈ నేపథ్యంలో బెల్ట్‌షాపుల నిషేధ ని ర్ణయం మహిళలకు ఊరటనిచ్చే చర్యగా మారు తుంద నే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి .గ్రామంలో మద్యం విక్రయాలకు అడ్డుకట్ట పడితే కుటుం బాల ఆదాయం అనవసర ఖర్చులకు వె ళ్లకుండా.. పిల్లల చదువులు, కుటుంబ అవస రాలకు వినియోగించే అవకాశం ఉంటుందని ప లువురు పేర్కొంటున్నారు. మంచిరామి గ్రామ యువత మ ద్యానికి దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వై పు అడుగులు వేయాలన్నదే సర్పంచ్ లక్ష్యంగా కనిపిస్తోంది. మద్యం రహి త గ్రామం.. ఆరోగ్య కరమైన కుటుంబం.. అనే ఆలోచనతో ముందుకు సాగుతుంది.




## గ్రీన్ ఫీల్డ్ హైవేపై ట్రాలీని ఢీ కొట్టిన కారు

**వైరా ఆగస్టు 10( నినాదం):** వైరా మండల పరిధిలోని సోమవారం గ్రీన్ ఫీల్డ్ హైవేపై సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ సమీపంలో మినీ ట్రాలీ వాహనాన్ని ఫార్చునర్ కారు వెనక నుండి ఢీ కొట్టింది. దీంతో అశోక్ లేలాండ్ మినీ ట్రాలీ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకరికి, ట్రాలీ డ్రైవర్ కు గాయాలు కావడంతో 108 ద్వారా ఖమ్మంలోనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైరా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.










# ఆర్టీసీ కార్మికులకు కష్టకాలంలో కొండంత అండ!

### ఆర్టీసీ-యూబీఐ భాగస్వామ్యం భరోసా... ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత

**రోడ్డు ప్రమాదంలో అంగవైకల్యం పొందిన డ్రైవర్ కుటుంబానికి 50 లక్షల ఆర్థిక సహాయం: ఎండీ వై. నాగిరెడ్డి**





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (నినాదం)** యూనియన్ బ్యాంక్ ఆర్టీసీ కార్మికులకు కల్పించిన ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ద్వారా బాధిత ఉద్యోగి కుటుంబానికి 50లక్షల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలంగాణ ఆర్టీసీ విసి, మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి తెలిపారు. ఆర్టీసీ సంస్థలో పని చేస్తున్న సిబ్బందికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద సమయాలలో ఎంతగానో దోహద పడుతుందన్నారు.

విధి నిర్వహణలో తీవ్రంగా గాయపడి శాశ్వత అంగవైకల్యంతో మంచానికే పరిమితమైన ఉద్యోగి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) సహకారంతో కొండంత అండగా నిలిచింది. ఉచిత ప్రమాద బీమా పథకంలో భాగంగా బాధిత డ్రైవర్ కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది.

కరీంనగర్ జిల్లా కోరుట్ల డిపో లో డ్రైవర్ గా పనిచేసే ఎండీ.మదార్ (ఈ323013) గత ఏడాది అక్టోబర్ 9వ తేదీ విధి నిర్వహణలో ప్రమాద బారిన పడి కాలు కోల్పోయారు. ఇంటికి పెద్ద దిక్కు శాశ్వత అంగవైకల్యం బారిన పడడంతో బాధిత డ్రైవర్ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఈ క్లిష్ట సమయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే 'సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్' బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచింది. సంస్థ మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగులందరూ యూబీఐ బ్రాంచీలలో ఖాతాలు తెరిచి రూపే కార్డులు పొంది ఉండటంతో, ఈ ఖాతా ద్వారా లభించే ఉచిత ప్రమాద బీమా వర్తించింది.సోమవారం హైదరాబాద్ బస్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి, యూబీఐ సిజిఎం ఎం. రవీంద్రబాబు, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్. సత్యనారాయణ బాబ్జిలతో కలిసి రూ. 50 లక్షల విలువైన చెక్కును బాధిత డ్రైవర్ మదార్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ తమ తప్పు లేకపోయినా రోడ్డు ప్రమాదాల బారిన పడి ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం, శాశ్వత అంగవైకల్యానికి గురికావడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. టీజీఎస్ ఆర్టీసీ నిరంతరం ఉద్యోగుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తుందని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు సంస్థ ఎల్లప్పుడూ ధైర్యంగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇటువంటి బీమా పథకాలు అత్యవసర సమయాల్లో కుటుంబాలకు ఆత్మస్థైర్యాన్ని, ఆర్థిక భద్రతను ఇస్తాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ ప్రమాద బీమా పథకం ద్వారా 27 మంది ఆర్టీసీ సిబ్బంది కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని తెలుపుతూ, సంస్థ ఉద్యోగులకు విశేష సేవలందిస్తున్న యూనియన్ బ్యాంక్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సీహెచ్. వెంకన్న, ఎం. రాజశేఖర్, సాలమన్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, సీపీఎం. ఉషాదేవిలతో పాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## టాక్సిక్ ను సక్సెస్‌ఫుల్‌గా తీసా

టాక్సిక్ ప్రారంభించినప్పుడు చాలా మంది 'నీ వల్ల కాదు' అన్నారని అలాంటివాళ్లకు చిత్రం పూర్తి చేసి తన సత్తా చూపించానని దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఎమోషనల్ అయ్యారు. ఆమె దర్శకత్వంలో యశ్ హీరోగా తెరకెక్కిన టాక్సిక్ ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆ ఈవెంట్‌లో దర్శకురాలు మాట్లాడుతూ.. ఈ సినిమా మొదలు పెట్టినప్పుడు చాలా మంది తనను ఎన్నో మాటలు అన్నారని గుర్తుచేసుకున్నారు. తనపై నమ్మకం ఉంచి.. ఈ సినిమాను అంగీకరించినందుకు యశ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.

## మహేశ్ బాబు ఏఐ వీడియో షేర్ చేసిన వంగా



ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షేర్ చేసిన మహేశ్ బాబు ఏఐ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. సూపర్ స్టార్ పుట్టినరోజు సందర్భంగా అందరూ విషెస్ చెప్పగా.. సందీప్ ఓ ఏఐ వీడియోతో శుభాకాంక్షలు తెలిపారు. దీనికి మహేశ్ కూడా ఫిదా అయ్యారు. దివంగత లెజెండరీ నటుడు కృష్ణ 'కిరాయి కోటిగాడు' సినిమాలో చెప్పిన ఐకానిక డైలాగ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సందీప్ రీక్రియేట్ చేశారు. ఈ వీడియోతో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమాపై గతంలో జరిగిన చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. గతంలో ప్రచారం పొందిన 'డెవిల్' ప్రాజెక్టుపై సందీప్ హింట్ ఇచ్చారా అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక తనకు బర్త్‌డే విషెస్ చెప్పిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మహేశ్ పోస్ట్ పెట్టారు. 'వారణాసి' తనకెంతో ప్రత్యేకమైన చిత్రమని పేర్కొన్నారు. ఆ సినిమా విడుదల కోసం తానెంతో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. అభిమానులంతా గర్వపడేలా 'వారణాసి' ఉంటుందన్నారు.

NINADAM CINEMA




## బాక్సాఫీస్ వద్ద నయన్ vs నయన్

సాధారణంగా ఇండస్ట్రీలో హీరోలు నటించిన సినిమాలు రోజుల వ్యవధిలో విడుదల కావడాన్ని చూస్తుంటాం. కానీ, ఓ అగ్రకథానాయిక నటించిన రెండు సినిమాలు 48 గంటల వ్యవధిలో థియేటర్‌లలో సందడి చేయడం అరుదు. ప్రస్తుతం నయనతార సరిగ్గా ఇలాంటి అరుదైన రికార్డుతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు.

'టాక్సిక్: గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామాలో కన్నడ స్టార్ హీరో యశ్‌తో కలసి నయనతార యాక్షన్ మోడ్‌లోకి దిగనున్నారు. ఇందులో ఆమె గంగ అనే గ్యాంగ్‌స్టర్‌గా ఒక శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. బిగ్ స్కేల్ యాక్షన్ ఎపిసోడ్‌లతో రూపుదిద్దుకున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఆగస్టు 26న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

'హాయ్': యశ్ సినిమా విడుదలైన రెండు రోజులకే యంగ్ హీరో కవిన్‌కు జోడీగా నయనతార ప్రేక్షకులకు 'హాయ్' చెప్పేందుకు రానున్నారు. మొదట ఆగస్టు 14న విడుదల కావాల్సిన ఈ చిత్రం ఆగస్టు 28కి వాయిదా పడింది. 'టాక్సిక్' యాక్షన్ వాతావరణానికి పూర్తిగా భిన్నమైన శైలిలో ఈ సినిమాలో ఆమె అలరించనున్నారు. 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తే, ఆ వెంటనే వచ్చే 'హాయ్' చిత్రం ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందనేది సినీ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తోంది.

ఆ విషయంలో నాకు భయం.. అందుకే 'టాక్సిక్' మొదట వద్దనుకున్నా: ప్రమోషన్స్‌లోనూ లేడీ సూపర్ స్టార్.. సాధారణంగా నయనతార తన సినిమాల ప్రమోషన్‌లకు, ఈవెంట్‌లకు దూరంగా ఉంటారు. కానీ ఈసారి తన శైలిని మార్చుకొని ప్రచారంలో జోరు పెంచారు. 'టాక్సిక్' గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొనడమే కాకుండా, 'హాయ్' సినిమా ప్రమోషన్లలో కూడా యాక్టివ్‌గా పాల్గొంటూ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. తాను ప్రచారానికి దూరంగా ఉండడానికి ప్రత్యేక కారణాలు ఏవీ లేవని.. ఈ విషయంలో తాను అంత సమర్థురాలిని కాదని, అందుకే దూరంగా ఉంటానని తెలిపారు.



## వారణాసి హన్మంతుడిగా రామ్‌చరణ్

దర్శకధీరుడు రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. 'ఆర్‌ఆర్‌ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన తర్వాత రాజమౌళి రూపొందిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన మల్టీస్టారర్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మహేశ్‌బాబు కెరీర్‌లో 29వ చిత్రంగా రూపొందుతున్న 'వారణాసి'లో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ స్థాయిలో అడ్వెంచర్, యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పలు కాలాలను, విభిన్న ప్రపంచాలను కలిపి రాజమౌళి సరికొత్త అనుభూతిని అందించబోతున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. 'వారణాసి' కథలో త్రేతాయుగానికి సంబంధించిన కీలకమైన ఎపిసోడ్ ఉంటుందని, ఆ భాగంలో మహేశ్‌బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నారని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు మరో ఆసక్తికరమైన అంశం తెరపైకి వచ్చింది. శ్రీరాముడి పాత్రలో మహేశ్‌బాబు కనిపించే ఎపిసోడ్‌లో హనుమంతుడిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించనున్నారనే ప్రచారం సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది.అయితే ఈ విషయంపై ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028
Published at 6-3-439, Kisannagar, Karimnagar-505001(TS) Editor: B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787